


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 268

శనివారం | 19 జూలై 2025 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం బహుళ పక్షం నవమి మ.1.29 వరకు, భరణి రా.12.14 వరకు వర్జ్యం ఉ.10.51 నుంచి 12.20
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.32 నుంచి 7.17 వరకు

## విష కుట్ర వెనుక ఉక్రెయిన్..?



6 లో

● రష్యా సైనికులను వణికిస్తున్న నీళ్ల బాటిళ్లు

ఉక్రెయిన్‌పై సుదీర్ఘకాలంగా పోరు సాగిస్తున్న రష్యన్ సైనికులకు కొత్త గుబులు పట్టుకుంది. ఇటీవల ఫ్రంట్ లైన్‌లో ఉన్న నలుగురు సైనికులు తోటి సిబ్బంది కళ్లముందే కుప్పకూలి ప్రాణాలు కోల్పోయారు.

## పాకిస్తాన్ మీడియాకు అమెరికా షాక్



● ట్రంప్ పాకిస్థాన్ పర్యటన వార్తల్లో వాస్తవం లేదన్న వైట్ హౌస్ ● ఊహాగానాలు రాశాయని ఆగ్రహం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాకిస్థాన్‌లో పర్యటించనున్నట్లు పాకిస్థాన్ మీడియా గురువారం వార్తలు రాసుకొచ్చింది. దక్షిణాసియా పర్యటనలో భాగంగా ట్రంప్ సెప్టెంబర్ 18న ఇస్లామాబాద్‌లో పర్యటిస్తారని.. మీడియా ఛానళ్లు వార్తలు ప్రచారం చేశాయి.

## న్యూజిలాండ్‌కు మించి బీహార్‌కు
# ఇళ్లు ఇచ్చాం

**మోతిహారి బహిరంగ సభలో ప్రధాని మోడీ**

● వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు ● ప్రపంచ ఆధిపత్యంలో తూర్పు దేశాల పార్టిషిపేషన్ పెరిగింది ● ఇండియాలోనూ తూర్పు రాష్ట్రాల శకం నడుస్తోంది ● పశ్చిమ బెంగాల్‌లో మహిళకు రక్షణ కరువు ● తృణమూల్ కాంగ్రెస్ దోషులను రక్షిస్తోంది ● బెంగల్ పర్యటనలో మమతపై ప్రధాని మోడీ ఫైర్

బిహార్ సర్వతోముఖాభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మోతిహారిలో బుధవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తుండటం తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. న్యూజిలాండ్, సింగపూర్ దేశాల్లో ఉన్న జనాభాకు మించి బిహార్ ప్రజలకు ఇళ్లు ఇచ్చామని తెలిపారు.



6 లో



3 లో

## రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను
# రద్దు చేసుకోవాలి

● శాపగ్రస్త కేసీఆర్‌కు విముక్తి లేదు ● రెండున్నర ఏళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం ● జటప్రోలు సభలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ● మరో పదేళ్లు నేనే సీఎంను... గుర్తుపెట్టుకో కేసీఆర్

నిత్యం మూడు టీఎంసీల నీరు తీసుకునేలా రూపొందించిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను రద్దు చేసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రతిపక్ష నేతగా తెలంగాణ ప్రాంతంలో ప్రారంభించిన ప్రాజెక్టులను అడ్డుకోవద్దని గతంలో ముఖ్యమంత్రిగా దత్తత తీసుకున్న పాలమూరు పచ్చబడేందుకు సహకరించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



3 లో

## ఇండియా కూటమిలో విభేదాలు

● కీలక సమావేశానికి ఆప్, టీఎంసీ డుమ్మా ● తాము కూటమిలో లేమని ప్రకటించిన కేజ్రీవాల్ పార్టీ

## మా బావను 10 ఏళ్లుగా ఈ ప్రభుత్వం వెంటాడుతోంది

● రాబర్ట్ వాద్రాపై నమోదు చేసిన చార్జిషీట్‌పై స్పందించిన రాహుల్ గాంధీ ● ప్రియాంకా కుటుంబానికి అండగా ఉంటానని వెల్లడి

## హైదరాబాద్‌లో
# భారీ వర్షం

● ఉప్పల్-హబ్సిగూడ, మియాపూర్-మాదాపూర్ మార్గాల్లో నిలిచిన నీరు ● పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ● నేడు కూడా హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసే అవకాశం



3 లో



భారీ వర్షం కారణంగా హైదరాబాద్‌లోని రాయదుర్గం, షేక్ పేట్ మార్గంలో 3 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. నగరంలో భారీ వర్షాలు కొనసాగే పరిస్థితుల నేపథ్యంలో నగరవాసులకు.. నగరంలో భారీ వర్షం కురుస్తోంది. ఇలాంటి వేళ నగరవాసులకు హైడ్రా హెచ్చరికలు జారీచేసింది. అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దంటూ సూచించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరించింది.

## గురుకులాల్లో జరుగుతున్న సంఘటనలపై
# మంత్రి విచారం

● ఆర్సీఓలు విధిగా గురుకులాలు తనిఖీలు చేయాలి ● ప్రిన్సిపాల్స్, టీచర్‌లు పిల్లలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి ● ఏదైనా సంఘటన జరిగినప్పుడుపై అధికారుల దృష్టికీ తీసుకురావాలి ● అధికారులను ఆదేశించిన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

గురుకులాల్లో వరుసగా జరుగుతున్న సంఘటనలపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారలు తనిఖీలు నిర్వహించాలని, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు.



3 లో

## ఉక్కు మహిళ ఇందిరమ్మను
# ఆదర్శంగా తీసుకోవాలి

● మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట ● మహిళల ఆర్థికా భివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు ● మహిళలు సరికొత్త ఆలోచనలతో నూతన వ్యాపారాల్లో అభివృద్ధి చెందాలి ● కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం ● రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

ఉక్కు మహిళ ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకోవాలని మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మహిళల ఆర్థికా భివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందని మంత్రి సీతక్క అన్నారు.



3 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 'మహా'లో మారుతున్న రాజకీయాలు



6 లో

● ఠాక్రే.. మళ్లీ బీజేపీతో కలవనున్నట్లు ప్రచారం ● మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో భేటీ

ప్రస్తుతం మహారాష్ట్రలో రాజకీయాలు మారిపోతున్నాయి. శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే.. మళ్లీ బీజేపీతో కలవనున్నట్లు ప్రచారం నడుస్తోంది. గురువారం ఆయన మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో భేటీ అవ్వడమే ఇందుకు ఉదాహరణగా తెలుస్తోంది.

## ప్రజా పాలనలో.. బడుగు విద్యార్థుల
# భవిష్యత్ అంధకారం

● ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్ పథకాలను ఎత్తివేస్తారా? ● ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధికి అడ్డంకులు ఎందుకు ● అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి విడుదల చేయని సర్కార్ ● బీసీలకు రూ.6 వేల కోట్లు అప్పు తెస్తే అడ్డుకునేదెవరు ● స్కాలర్‌షిప్‌ల ఫీజు బకాయిలు చెల్లించాలని బీసీ విద్యార్థులు తెలుగు సంక్షేమ భవన్ ముట్టడి ● మద్దతు తెలిపిన బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపాటు

కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ పథకాల అమలుపై నిర్లక్ష్యం వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏటా ప్రభుత్వం బడ్జెట్లో రూ.5 వేల కోట్లు ఎక్కడికి పోతున్నాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయిలు రూ.6వేల కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వేలాది మంది విద్యార్థులు మాసబ్ ట్యాంకులోని తెలుగు సంక్షేమ భవన్ ను ముట్టడించారు.



2 లో

## జూలోని జంతువులను దత్తత తీసుకోవాలి



2 లో

● అందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి
● మంత్రి కొండా సురేఖ

జూలోని జంతువులను దత్తత తీసుకోవడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.హన్మకొండలోని కాకతీయ జూలాజికల్ పార్క్ లో నిర్మించిన టైగర్ ఎన్ క్లోజర్ నందు, నెహ్రూ జూలాజికల్ పార్క్ హైదరాబాద్ నుండి తీసుకువచ్చిన తెల్లపులిని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రజల సందర్శనార్థం ఎంక్లోజర్‌లోకి విడుదల చేయడం జరిగింది.



# బీసీ మంత్రి పొన్నంతో బీసీ ఉద్యమ నేత జక్కని సంజయ్ భేటీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:దేశ వ్యాప్తంగా బీసీల పోరాటాన్ని బలోపేతం చేస్తామని బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ నెల 25 నుంచి డిల్లీలో నిరవధిక పోరాటాలు చేస్తున్నామని తెలిపారు, దేశ వ్యాప్తంగా కుల గణన సాధన కోసం, జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో వాటా కోసం ఒత్తిడి తెస్తామని అన్నారు, తెలంగాణ అసెంబ్లీ తీర్మానించిన విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాలలో 42% వాటా బిల్ ను అమలు కోసం, 9వ షెడ్యూల్ లో చేర్చడం కోసం ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో జక్కని సంజయ్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు, ఈ నెల 25 నుంచి చేపట్టబోయే కార్యక్రమాల్ని వివరించారు, రాష్ట్ర ప్రభుత్వం మద్దతు కావాలని కోరారు, ఈ పోరాటంలో భాగంగా జాతీయ పార్టీలను కలిసి విన్నవిస్తామని జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లతో కలుస్తామని తెలిపారు, ఈ పోరాటానికి మద్దతు కావాలని కోరారు.

# అన్నివర్గాల అభివృద్ధే సర్కార్ లక్ష్యం

● ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధితో మరింత ముందుకు ● పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు వస్తున్నాయి ● డబ్బులు ఉన్నోళ్లు మాత్రమే తినే సన్న బియ్యం నేడు అందరికీ పంపిణీ ● రైతు, భరోసా, రుణమాఫీ, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ అందిస్తున్నాం ● కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎంఆర్ఎఫ్,ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ ,స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నాం ● రాష్ట్రంలో ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మారుస్తాం ● మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ములకనూరు వెంకటసాయి గార్డెన్స్ లో నూతన రేషన్ కార్డులు ,కళ్యాణ లక్ష్మి చెక్కులు , సీఎంఆర్ఎఫ్,ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ ,స్టీల్ బ్యాంక్ పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఇతర అధికారులు ,ముఖ్య నేతలు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో నిన్న కోహెడ మండలం లో గవర్నర్ ద్వారా స్టీల్ బ్యాంక్ ప్రారంభం చేసుకున్నాం అన్నారు. ఈ మండలంలో 44 మహిళా సంఘాలు ఉంటే 21 మొదటి దశలో ఇస్తున్నాం.. త్వరలో 23 సంఘాలకు ఇస్తాం. ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మారుస్తాం. పెళ్ళిళ్ళు శుభకార్యాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించి స్టీల్ సామాగ్రి వాడాలి. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వేడి అన్నం ప్లాస్టిక్ కవర్ లో వేసుకొని తినడం వల్ల అది విషం గా మారి క్యాన్సర్ సంబంధిత వ్యాధులు వస్తాయి. అందరూ స్టీల్ వస్తువులు మోదుగా ఇస్తారు వాడాలి. నియోజకవర్గంలో 340 హోటల్ ఉంటే హోటల్ కి 100 చొప్పున 34 వేలు గ్లాస్ లు అందించాం. భీమదేవరపల్లి మండలంలో 49 హోటల్ లకు 4900 స్టీల్ గ్లాసులు అందించాం. ప్లాస్టిక్ లో చాయ్ తాగడం వల్ల మనకి మనం పైసలు ఇచ్చి కాన్సర్ తెచ్చుకుంటున్నట్టు. గత 10 ఏళ్లలో ఈ మండలానికి ఒక్క డబుల్ బెడ్ రూం కూడా రాలేదు.. నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. మొదటి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం..ఇప్పుడు రెండవ దశ ఇల్లు వస్తున్నాయి. ప్రతి ఇంటి నిర్మాణానికి 8 ట్రాక్టర్ ల ఇసుక ఉచితంగా ఇస్తున్నాం. మీకు ఇల్లు కట్టుకోవడానికి పెట్టుబడికి మహిళా సంఘాల నుండు లక్ష రూపాయల రుణం ఇస్తారు. 400- 600 ఎస్ఎఫ్టి లోపే ఇల్లు నిర్మించాలి అని చెప్పింది. ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి తో ముందుకు పోతున్నాం. 10 సంవత్సరాల తర్వాత రేషన్ కార్డులు వస్తున్నాయి. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేకపోయింది. 1286 రేషన్ కార్డులు భీమదేవర పల్లి మండలానికి మంజూరు అయ్యాయి. డబ్బులు ఉన్నోళ్లు మాత్రమే తినే సన్న బియ్యం అందరికీ పంపిణీ చేస్తున్నాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా విడుదల చేశాం..పంట పెట్టుబడి సహాయం కింద అందించాం. రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం . 500 కి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. ఆర్టీసీ లో ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించాం.. దాదాపు 7 వేల కోట్ల రూపాయలు మహిళలు అదా చేశారు. మహిళలు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళాలన్న ఆర్టీసీ లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది.. బస్సులకు మహిళలను యజమానులను చేసింది. మహిళా సంఘాల ద్వారా బస్సులు అందించాం. 10 సంవత్సరాల తర్వాత మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నాం.. ఇప్పుడే 40 లక్షల రూపాయలు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు అందించాం. సోలార్ పవర్ ప్రాజెక్టులు మహిళలకు ఇస్తున్నాం..మహిళలు ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం కార్యక్రమాలు తీసుకుంది. రాబోయే కాలంలో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తాం.. గత ప్రభుత్వం గల్లా ఖాళీ చేసింది... ఆర్థిక విధ్వంసం చేశారని మంత్రి పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జూలోని జంతువులను దత్తత తీసుకోవాలి

● అందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి ● మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూలోని జంతువులను దత్తత తీసుకోవడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. హన్మకొండలోని కాకతీయ జూలాజికల్ పార్క్ లో నిర్మించిన టైగర్ ఎన్ క్లోజర్ నందు, నెహ్రూ జూలాజికల్ పార్క్ హైదరాబాద్ నుండి తీసుకువచ్చిన తెల్లపులిని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రజల సందర్శనార్థం ఎంక్లోజర్ లోకి విడుదల చేయడం జరిగింది.అలాగే జూలోని జంతువుల సమాచారం తెలుసుకొనుటకు ఏర్పాటుచేసిన క్యూఆర్ కోడ్స్, చాట్ బాట్ మరియు వన మహోత్సవం కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... జూలోని జంతువులను దత్తత తీసుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, జూ పార్కును మరింత అభివృద్ధి చేయడానికి సహకరించాలని కోరారు.

# కేసీఆర్ ది ఫాం హౌజ్ పరిపాలన, రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన

కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ ముఖ్యంత్రి కేసీఆర్ది ఫాం హౌజ్ పరిపాలన, సీఎం రేవంత్ రెడ్డిది ప్రజా పరిపాలన అని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నారా చంద్రబాబు నాయుడు, ఎ.రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులని.. తెలంగాణ హక్కుల కోసమే సీఎం, మంత్రులు ఢిల్లీకి వెళ్తున్నారని జగ్గారెడ్డితెలిపారు. ముమ్మాటికి కేసీఆర్ది ఫాం హౌజ్ పరిపాలన, రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన అని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల అంశాలపై ముఖ్యమంత్రులు కూర్చుని చర్చించడంలో తప్పేముందని అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు కళ్ళు దొబ్బినయా అంటూ మండిపడ్డారు. బావ బామ్మర్దులది పనికిమాలిన ఏడువు అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ ప్రజల పట్ల బాధ్యత లేదని విమర్శించారు. మీరు ఫాం హౌజ్లో పడుకున్నారని, మమ్మల్ని కూడా ఫాం హౌజ్లోనే పడుకోమంటారా? అంటూ జగ్గారెడ్డి దుయ్యబట్టారు. సెక్రటేరియట్ కట్టడానికే ఒక టర్మ్ అంత వాడుకున్నారంటూ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పాలన సరిగా లేకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు. కేసీఆర్ పర్మినెంట్గా ఫాం హౌజ్కే పరిమితమయ్యారంటూ వ్యాఖ్యలు చేశారు. పదేండ్లు రాజభోగాలు అనుభవించి పదవి పోయే సరికి షాక్లో ఉన్నారంటూ సెటైర్ విసిరారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం కేసీఆర్ ఎప్పుడైనా ఢిల్లీకి వెళ్ళారా అని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

# తెలంగాణ పల్లెల్లో జోరుగా పచ్చదనం పండుగ

● గ్రామాల్లో జన మహోత్సవాన్ని తలపిస్తున్న వన మహోత్సవం ● ఇప్పటి వరకు కోటి 70 లక్షల మొక్కలు నాటిన పంచాయతీ గ్రామీణాభివృద్ధి శాఖ ● మంత్రి సీతక్క నేతృత్వంలో గ్రామాల్లో ఊపందుకున్న వన మహోత్సవం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమం పల్లెల్లో జోరుగా సాగుతోంది. ప్రతి రోజు లక్షల సంఖ్యలో మొక్కలు నాటుతున్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో బాగంగా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏటా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం జరుగుతోంది. గత సంవత్సరం ఏకంగా 6 కోట్ల 90 లక్షల మొక్కలు నాటిన ఘనతను సాధించిన పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఈ సంవత్సరం 7 కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకుని అదే దిశగా చురుకుగా పని చేస్తోంది.. ఈ ఏడాది నిర్దేశించుకున్న లక్ష్యంలో పీఆర్ ఆర్ డీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాటికి 1.7 కోట్ల మొక్కలను నాటారు. ఇది నిర్దేశించుకున్న మొత్తం లక్ష్యంలో 39 శాతమని అధికారులు తెలిపారు. ఇక మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని పీఆర్ఆర్డీ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. అనుగుణంగా అధికారులు పనులను వేగవంతం చేశారు. మొక్కులు నాటేందుకు గుంతలు తవ్వే కార్యక్రమం చివరి దశకు చేరుకుంది. ఇప్పటి వరకు 85 శాతం మేర గుంతలు తవ్వి మొక్కులు నాటేందుకు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. అయితే నల్గొండ జిల్లాల్లో వన మహోత్సవం కాస్త మందకోడిగా సాగుతోంది. ఇప్పటి వరకు ఆ జిల్లాలో 42 వేల మొక్కలను మాత్రమే ఇప్పటి వరకు నాటారు. దీంతో ఆ జిల్లాల్లో వన మహోత్సవంలో వేగం పెంచాలని పీ ఆర్ ఆర్డీ శాఖ అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ములుగు, ఇల్లందు, కామారెడ్డి, పెద్దపల్లి, భూపాలపల్లి వంటి నియోజకవర్గాల్లో పర్యటించిన మంత్రి సీతక్క స్వయంగా మొక్కలు నాటి ప్రజల్లో పచ్చదనం పట్ల చైతన్యం కలిగించారు. పచ్చదనం లేకపోతే భవిష్యత్తు ఉండదని, పిల్లల భవిష్యత్తు కోసమని భావించి మొక్కలను అందరూ సంరక్షించాలని పిలుపునిచ్చారు. పల్లెల్లో వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, మహిళా సంఘాలు, యువత, రైతులు, స్వచ్ఛంద సంస్థలు, బడి పిల్లలు పెద్దఎత్తున పాల్గొంటున్నారు. పచ్చదనం విస్తరణతో పాటు నీటి సంరక్షణ, పర్యవరణ పరిరక్షణ తద్వారా గ్రామాల్లో మౌలిక మార్పులకు వనమహోత్సవం దోహదపడనుందని అవగాహన కల్పిస్తున్నారు. దీంతో పెద్ద ఎత్తున ప్రజలు వనమహోత్సవంలో పాల్గొంటున్నారు. దీంతో వనమహోత్సవ కార్యక్రమాలు జనమహోత్సవాన్ని తలపిస్తున్నాయి.

ఈ దఫా వనమహోత్సవంలో బాగంగా పీఆర్ ఆర్ డీ శాఖ పండ్ల తోటలకు, ఉద్యానవన పంటలకు అధిక ప్రధాన్యతనిస్తోంది. ఈ సారి 22 వేల ఏకరాల్లో పండ్ల తోటలు పెంచాలని లక్షం పెట్టుకోగ..ఇప్పటి వరకు 4521 ఎకరాల్లో పండ్ల మొక్కలను నాటారు. ఇది మొత్తం లక్ష్యంలో 21 శాతంగా ఉంది. మంత్రి సీతక్క, శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ ఎన్. శ్రీధర్, డైరెక్టర్ జీ. సృజన ప్రతి రోజు సమీక్షలు నిర్వహిస్తూ పనులను వేగవంతం చేస్తున్నారు. దీంతో త్వరలోనే మొక్కలు నాటే కార్యక్రమంలో నిర్దేశిత లక్ష్యాన్ని త్వరలోనే పూర్తి చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**భూపాలపల్లిలో ఇందిరా మహిళా శక్తి సంబురాలు**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి సంబురాలు జరిగాయి. ముఖ్య అతిధిగా హజరైన పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ. ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా మహిళా సమాఖ్యకు రూ.1.85 కోట్ల వడ్డీ లేని రుణాల చెల్లింపు

రూ.49.03 కోట్ల బ్యాంకు లింకేజ్ రుణాల చెక్ అందచేత. రూ. 38.90 లక్షల లోన్ బీమా, ప్రమాద బీమా చెక్కుల పంపిణి

ఇందిరా మహిళా శక్తి సంబురాలకు పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు. ఈ సందర్భంగా ప్రసంగించిన మంత్రి సీతక్క

ఇందిరా గాంధీ స్పూర్తితో ఇందిరా మహిళా శక్తి ని సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టారు. ఒంటిరి మహిళ ఇందిరా గాంధీ పాకిస్తాన్ ను మట్టి కరిపించారు. అట్టడుగు వర్గాలకు భూములు పంచారు, బ్యాంకులను జాతీయం చేశారు

ఇందిరా ఆదర్శంగా ఎస్హెచ్జి సభ్యులు అన్ని రంగాల్లో రాణించాలి. ప్రజా ప్రభుత్వం మహిళలకు అండగా నిలుస్తోంది

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. మహిళలు ఆర్థికంగా ఎదగాలి..

కోటీశ్వరులుగా అభివృద్ధి చెందాలి. అన్ని రంగాల్లో మహిళలను మా ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. మహిళలను పారిశ్రామిక వెత్తలుగా చేయడమే మా ధ్యేయం అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ప్రధాన సలహాదారులు దృష్టికి జేయన్టీయుహెచ్ సమస్యలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని జేయన్టీయుహెచ్ జేఏసీ వివిధ విద్యార్థి సంఘాల నాయకులు తన నివాసంలో మర్యాద పూర్వకంగా యూనివర్సిటీ సమస్యలపైన వినతి పత్రం సమర్పించారు. జేఎన్టీయూహెచ్ జేఏసీ చైర్మన్ డాక్టర్ బోట్ల బిక్షపతి మాట్లాడుతూ జేయన్టీయుహెచ్ యూనివర్సిటీపై న్యూస్ చానెల్స్ ద్వారా వస్తున్న కథనాలు విద్యా వ్యవస్థపై యూనివర్సిటీకి మరియు ప్రభుత్వానికి మచ్చ తెచ్చే లాగా ఉన్నాయని తెలిపారు. యూనివర్సిటీలో కొందరు అనామకులు తమ వ్యక్తిగత స్వార్థంతో యూనివర్సిటీ వ్యవస్థపై దుష్ప్రచారం చేస్తూ యూనివర్సిటీ పేరు ప్రఖ్యాతలకు భంగం కలిగిస్తున్నారని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం తరవున యూనివర్సిటీపై ప్రత్యేక దృష్టి సారించి గ్రౌండ్ స్థాయి రిపోర్ట్ తెప్పించుకుని యూనివర్సిటీలో ప్రశాంత వాతావరణం కల్పించి బాధ్యులైనవారిపై యూనివర్సిటీ ఉన్నతాధికారుల ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా ఆదేశించాలని జేయన్టీయుహెచ్ జేఏసీ తరవున విజ్ఞప్తి చేశారు. శ్రీ వేం నరేందర్ రెడ్డి తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపై సానుకూలంగా స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తరవున యూనివర్సిటీ అధికారులను తక్షణమే ఆదేశిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేయన్టీయుహెచ్ జేఏసీ చైర్మన్ డాక్టర్ బొట్ల బిక్షపతి రాష్ట్ర అధ్యక్షులు బల్గర్ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ దాస్యం విక్రాంత్ యూనివర్సిటీ అధ్యక్షులు ఆదిమల్ల పవన్ కుమార్ ఇతర విద్యార్థి సంఘాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో సత్తా చాటుతాం

● కాంగ్రెస్ నేతలవి మోసపూరిత హామీలు ● బోగస్ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ● కొన్ని దేశాల్లో రీ కాల్ వ్యవస్థ ఉంది ● ఇప్పుడు ఎన్నికలు పెట్టినా..బీఆర్ఎస్‌కు 100 సీట్లు ఖాయం ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు దిశానిర్దేశం చేశారు. ఒక్కొక్కరూ ఒక్కో కేసీఆర్లా గ్రామాల్లో పని చేయాలని మార్గ నిర్దేశం చేశారు. ఖమ్మం జిల్లాలో శుక్రవారం కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులకి లోకల్ ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కొత్త రాష్ట్రం తెలంగాణను నిర్మాణాత్మకంగా, ప్రణాళిక బద్ధంగా కేసీఆర్ పదేళ్ల పాలనలో అభివృద్ధి చేశారని ఉద్ఘాటించారు మాజీ మంత్రి కేటీఆర్. కొత్త ఒక వింత, పాత ఒక రోత అనే చందంగా ప్రజలకు మనపై బోర్ కొట్టిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నేతలు మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను వంచించారని మండిపడ్డారు. రైతు డిక్లరేషన్ , రెండు లక్షల ఉద్యోగాలు, స్కూటీలు, నిరుద్యోగ భృతి, తులం బంగారం వంటి బోగస్ హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. చివరకు వృద్ధులు, బలహీన వర్గాలను కూడా కాంగ్రెస్ నేతలు మోసం చేశారని ధ్వజమెత్తారు. ఇప్పటికిప్పుడు తెలంగాణలో ఎన్నికలు జరిగితే కేసీఆర్ 100 సీట్లలో ఏకపక్షంగా గెలుస్తారని జోస్యం చెప్పారు. కొన్ని దేశాల్లో రీకాల్ వ్యవస్థ ఉందని గుర్తుచేశారు మాజీ మంత్రి కేటీఆర్. పాపం అంబేద్కర్.. ఇంత దగుల్బాజీ నాయకులు రాష్ట్రాన్ని పరిపాలిస్తారని ఊహించలేదని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని.. ఒకాయన బాంబుల మంత్రి ఆయన బాంబులు పేలటం లేదని ఎద్దేవా చేశారు. ఆ మంత్రి బాంబులు.. బాంబులంటూ పేలని బాంబులు పట్టుకుని తిరుగుతున్నారని దెప్పిపొడిచారు. మరొక మంత్రి కమీషన్ల చుట్టూ తిరుగుతున్నారని.. ఇంకొక వ్యవసాయ మంత్రి ఏం చేస్తున్నారో ఎవరికీ అర్థం కావటం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎరువుల కొరత వచ్చిందని.. కాంగ్రెస్ వుణ్యాన మళ్లీ పాత రోజులు వచ్చాయని రైతులు పాటలు పాడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ సెటైర్లు గుప్పించారు.

# రచయిత కొలకలూరి ఇనాక్‌కు ఆహ్వానం

తెలుగు సార్వత్రిక కార్యక్రమానికి ఆహ్వానించిన డాక్టర్ రాంపస్రాద్, విశ్వనాథ రాజు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:తెలుగు సారస్వత పరిషత్ తరవున ప్రముఖ కవి కొలకలూరి ఇనాక్ ని సంస్థ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాంపప్రాద్ తెలంగాణ తెలుగు సారస్వత పరిషత్ కార్యనిర్వాహక సభ్యులు కలిదిండి విశ్వనాథరాజు, కాలనాధ భట్ల సుధీర్ వారిని పూర్వకంగా కలిశారు. కొలకలూరి ఇనాక్ ప్రముఖ తెలుగు రచయిత, సాహితీకారుడు, కవి. తెలుగు లోని అన్ని సాహితీ ప్రక్రియలకు వెలుగులద్దిన కవి. అన్ని సాహిత్య ప్రక్రియలో లలోను 108 వుస్తకాలు రచించారు. ఉపాధ్యాయుడిగా వేల మందికి విద్యాదానం చేసిన ఉపకులపతి. ఈయన చేసిన కృషికి తగ్గ ఫలితంగా 2014 లో భారత ప్రభుత్వం, 'పద్మశ్రీ' పురస్కారం ఇచ్చింది. 2015లో భారతీయ జ్ఞానపీఠ్ సంస్థ వారు ఇచ్చే మూర్తిదేవి పురస్కారం ఇతని అనంత జీవనం అనే రచనకు లభించింది.ఈ సందర్భంగా తనను కలిసిన సభ్యులకు తాను రాసిన రంధి అనే వుస్తకాన్ని కాకి మాధవరావు ఇంగ్లీష్ అనువాదాన్ని అందజేశారు.తెలుగు సారస్వత పరిషత్ వారు జూలై 27 న హైదరాబాద్ లో జరిగే కార్యక్రమానికి ఆహ్వానించారు.

# సంతలో సరుకుగా మారిన ఉన్నత విద్య

● ఫీజుల బకాయిలు విడుదలలో ప్రభుత్వ నిర్లక్ష్యం ● బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 16లక్షల75 వేల మంది విద్యార్థుల భవిష్యత్ ఆందోళనగా మారిందన్నారు. 8 వేల కోట్ల ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో ఉన్నత విద్యకు దూరమవుతున్న విద్యార్థులు.ఫీజులు చెల్లించాలని కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారు. ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని తేల్చి చెబుతున్నారు. సర్టిఫికెట్లు సకాలంలో ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు, ఉద్యోగాలు వచ్చిన కోల్పోతున్నారు, విద్యాశాఖ మంత్రి లేక, విద్యపై పర్యవేక్షణ లేక, నిర్వీరమవుతున్న విద్యావ్యవస్థ. గాలిలో దీపంగా మారిన విద్యార్థుల చదువులు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే ఫీజుల బకాయిలు చెల్లించకపోతే ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామని వేముల రామకృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ గౌడ్, అక్షయ్, మనీష్,శివకుమార్,ప్రియాంక,వాణి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో.. బడుగు విద్యార్థుల భవిష్యత్ అంధకారం

● ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ పథకాలను ఎత్తివేస్తారా? ● ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధికి అడ్డంకులు ఎందుకు ● అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి విడుదల చేయని సర్కార్ ● బీసీలకు రూ.6వేల కోట్లు అప్పు తెస్తే అడ్డుకునేదెవరు ● ఈ పథకం అమలుకు ఏటా నాలుగు శాఖల ద్వారా రూ.5000 కోట్ల బడ్జెట్ కేటాయింపు ● బీసీల అభివృద్ధికి కేటాయించిన నిధులు ఎక్కడ ● కేంద్ర ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీలకు ఈ పథకం కింద వేల కోట్లు కేటాయిస్తుంది ● రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం ● స్కాలర్షిప్లు ఫీజు బకాయిలు చెల్లించాలని బీసీ. విద్యార్థులు తెలుగు సంక్షేమ భవన్ ముట్టడి ● మద్దతు తెలిపిన బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపాటు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ పథకాల అమలుపై నిర్లక్ష్యం వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏటా ప్రభుత్వం బడ్జెట్లో రూ.5 వేల కోట్లు ఎక్కడికి పోతున్నాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయిలు రూ.6వేల కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వేలాది మంది విద్యార్థులు మాసబ్ ట్యాంకులోని తెలుగు సంక్షేమ భవన్ ను ముట్టడించారు. గుంపులు గుంపులుగా విద్యార్థులు వేలాదిగా తరలివచ్చారు, పెద్ద ఎత్తున విద్యార్థులు తరలిరావడంతో పోలీసు బందోబస్తు భారీగా ఏర్పాటు చేశారు. ఈ ముట్టడికి తెలంగాణ నిరుద్యోగ జేసీసీ చైర్మన్ నీలం వెంకటేష్, జిల్లపెల్లి అంజి, మోదీ రాందేవ్, సతీష్ నాయకత్వం వహించారు. ఈ ముట్టడికి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ- ఏంటో ముఖ్యమైన స్కాలర్షిప్లు,ఫీజు బకాయిలు, స్కీమును ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు విద్య రాజ్యాంగబద్ధమైన హక్కు ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు అభివృద్ధికి ఉపయోగపడే ఈ స్కీమును ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీరుగారుస్తుందని విమర్శించారు, అనేక స్కీములకు లక్షల కోట్ల అప్పు తెస్తున్న ప్రభుత్వం లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ పథకంకు ఒక రూ.6000 కోట్లు అప్పు తెస్తే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్నించారు, పైగా ఈ పథకం కు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ 20 నెలల కాలంలో 20 రూపాయలు కూడా విడుదల చేయలేదని అన్నారు ఈ పథకం అమలుకు ఏటా నాలుగు శాఖల ద్వారా బడ్జెట్లో 5000 కోట్ల బడ్జెట్ కేటాయించి కూడా ఒక్క రూపాయి విడుదల చేయకుండా ల్యాప్స్ చేశారు, కేంద్ర ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీలకు ఈ పథకం కింద వేల కోట్లు కేటాయిస్తుంది వీటిని ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ స్కీమును సక్రమంగా అమలు చేయకపోవడం వలన లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ఆంధకారంలోకి నెట్టి వేయబడుతుంది. ఈ స్కీము పెట్టిన తర్వాత గ్రామాల్లో వ్యవసాయ కూలీల పిల్లలు, మెడిసన్, ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీలు చదువుతున్నారు, సమాజంలో గుణాత్మకమైన మార్పు ప్రారంభమైంది చైల్డ్ లేబర్, అరికట్టబడింది, ప్రతి ఒక్కరు ఉన్నత విద్యా చదువుకుంటున్నారు ఈ గుణాత్మకమైన మార్పును ఆహ్వానించేది పోయి అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ ఫీజ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాల పాలవుతున్నారు. ఈ ఫీజులు కట్టాలని ఖాళీ యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. ఇక కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదు అద్దె భవనాల అద్దె కట్టడం లేదు, కాలేజీ లెక్చరర్ల జీతాలు నెలల తరబడి ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారు లెక్చరర్లు, జీతాలు రాక కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారు.

ప్రభుత్వం ఈ పథకం స్వరూపాన్ని మార్చి ట్రస్ట్ బ్యాంకు ప్రతిపాదన తెచ్చింది. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తామని హెచ్చరించారు,ట్రస్ట్ బ్యాంకు పేరు మీద ఈ స్కీమును ఎత్తివేసే కుట్ర జరుగుతుందని హెచ్చరించారు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ ముట్టడి లో విద్యార్థి నాయకులు స్వామి గౌడ్, రాజేందర్ అనంతయ్య, భాస్కర్, కౌశిక్, నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



# హైడల్ ప్రాజెక్టులను పర్యవేక్షిస్తున్నాం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులన్నింటినీ పర్యవేక్షిస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునీకరణ జరగాల్సి ఉందని చెప్పారు. నాగార్జునసాగర్ హైడ్రో పవర్ప్లాంట్ను భట్టి విక్రమార్క సందర్శించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఏడాదిలో 2వేల మెగావాట్ల అధిక విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతోంది. అంచనాలకు మించి విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. హరిత విప్లవం కోసం కాంగ్రెస్ అనేక ప్రాజెక్టులు నిర్మించింది. ప్రపంచదేశాలకు పంట ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ ఎదిగింది అని భట్టి విక్రమార్క అన్నారు.

## బాసర సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్‌బాబు

బాసర: నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారిని మంత్రి శ్రీధర్ బాబు దర్శించుకున్నారు. అంతకు ముందు మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాసర అమ్మవారిని దర్శించుకోవడం తన అదృష్టమన్నారు. మాస్టర్ ప్లాన్, ఆలయ పెద్దల సూచనలతో ఆలయాన్ని తీర్చిదిద్దే కార్యాచరణ తీసుకుంటామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జ్ఞాన సరస్వతి కొలువుదీరిన ప్రదేశంలో ట్రిపుల్‌ఐటీని నెలకొల్పారని గుర్తుచేశారు. ఈ ప్రాంతాన్ని చదువులకు నిలయంగా నిలపాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు.

# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ రద్దు చేసుకోవాలి

● ఏపీ సీఎం చంద్రబాబుకు రేవంత్ విజ్ఞప్తి ● శాపగ్రస్త కేసీఆర్‌కు విముక్తి లేదు
● రెండున్నర ఏళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం ● జటప్రోలు సభలో సీఎం రేవంత్ రెడ్డి హామీ






నాగర్ కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్: నిత్యం మూడు టీఎంసీల నీరు తీసుకునేలా రూపొందించిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ను రద్దు చేసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రతిపక్ష నేతగా తెలంగాణ ప్రాంతంలో ప్రారంభించిన ప్రాజెక్టులను అడ్డుకోవద్దని గతంలో ముఖ్యమంత్రిగా దత్తత తీసుకున్న పాలమూరు పచ్చబడేందుకు సహకరించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం జటప్రోలు గ్రామంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దాదాపు గంటసేపు ప్రసంగించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ కేసీఆర్ ను దుయ్యబడుతూ తన ప్రసంగాన్ని కొనసాగించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నీవు శాపగ్రస్తుడివి నీకు విముక్తి లేదు నీ దుఃఖం పెరిగి పెద్దదై కృషించిపోతావు నీ గుండెల తో పాటు నీ కొడుకు గుండెల పై కూడా ఇది రాసుకో 2034 వరకు పాలమూరు బిడ్డ సీఎం గా ఉంటాడు పాలమూరు గడ్డపై నుండే పాలను నడిపిస్తాడు అంటూ సవాలు విసిరారు. కొల్లాపూర్ నియోజక వర్గం జటప్రోలు గ్రామంలో 200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ శిలాఫలకం వేశారు జరిగిన సభకు రాష్ట్ర టూరిజం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షత వహించగా నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జి మంత్రి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎంపీ మల్లు రవి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తో పాటు ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఇప్పటికే 60000 ఉద్యోగాలు ఇచ్చామని రెండున్నర సంవత్సరాలు పూర్తయ్యేలోగా మరో 40 వేల ఉద్యోగాలు ఇచ్చి లక్ష ఉద్యోగాల లక్ష్యాన్ని పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు .వివిధ దేశాల్లో తిరిగి ప్రైవేటు కంపెనీలను తీసుకువచ్చి ప్రైవేటుగా లక్ష ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. పాలమూరు జిల్లా అంటేనే కెసిఆర్ కుటుంబానికి చిన్న చూపని తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి అధికారంలో ఉన్న పదేళ్లలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఇక్కటి టిఆర్ఎస్ నేతలు అడిగిందెంత ఇచ్చింది అంతా తెచ్చింది ఎంత అంటూ సీఎం ప్రశ్నించారు జిల్లాకు చెందిన బి ఆర్ ఎస్ మాజీ మంత్రులు దొంగలకు సద్దులు మోసినట్లు కేసిఆర్ కు సదులు మోస్తున్నారని ఈ ప్రాంత ప్రజలు అన్నం పెట్టి అధికారం ఇస్తే వారికి సున్నం పెట్టేలా మాజీ మంత్రులు వ్యవహరిస్తున్నారని ముఖ్యమంత్రి దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల ప్రజాపాలనలు చూస్తే దుఃఖం వస్తుందంటూ కేసీఆర్ వ్యాఖ్యానించడాన్ని ముఖ్యమంత్రి తీవ్రంగా తప్పుపట్టారు సబ్బండ వర్గాల బ్రతుకులు బాగుపడ్డాయని, మహిళలు అనూహ్యంగా ఆర్థికంగా ఎదుగుతున్నారని, వలస కూలీలు గా ఉన్న పాలమూరు దళిత గిరిజన బిడ్డలు చదువుకొని ప్రయోజకులు అవుతుంటే చూసి ఓర్వలేక దుఃఖం వస్తుందా అంటూ ప్రశ్నించారు కేసీఆర్ కడుపునిండా విషపు ఆలోచనలు పెట్టుకొని ఆసుపత్రుల పాలవుతున్నారని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉదాశీలతో తెలంగాణలోని పాలమూరు రంగారెడ్డి డిండి కేఎల్ఐ భీమా కోయిల్ సాగర్ ప్రాజెక్టులకు అడ్డంకులు కల్పించకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తూనే ఒకవేళ తమకు సహకరించకపోతే పోరాటం చేసే పౌరుషం తెలంగాణ బిడ్డలకు ఉందని, ఆ పోరాటానికి తానే నాయకత్వం వహిస్తారని కూడా ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ విద్య వైద్యం పట్ల తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత వస్తుందని అన్నారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం బాధ్యతారహిత్య పాలనతో రాష్ట్రాన్ని భ్రష్ట పట్టించిందని ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ అభివృద్ధి దిశగా తీసుకుపోతున్నారని అన్నారు . మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలను వంచించి అధికారం ఎలా పొందాలో గత పాలకులు ఆలోచిస్తే సామాన్య ప్రజలకు ఏ విధంగా మేలు చేయగలం అన్న ఆలోచనతో ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఉందని అన్నారు.ఎంపీ మొలురవి మాట్లాడుతూ కారు మోక్ష విధానాల వల్ల ప్రపంచం మారిపోయిందని అదేవిధంగా రేవంత్ రెడ్డి నిర్ణయాల వల్ల తెలంగాణలో అభివృద్ధి దిశగా పెను మార్పులు సంభవిస్తున్నాయని అన్నారు.

# గురుకులాల్లో జరుగుతున్న సంఘటనలపై మంత్రి విచారం

● ఆర్సీఓలు విధిగా గురుకులాలు తనిఖీలు చేయాలి
● ప్రిన్సిపాల్స్, టీచర్‌లు పిల్లలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి
● ఏదైనా సంఘటన జరిగినప్పుడు పై అధికారుల దృష్టికి తీసుకురావాలి ● అధికారులను ఆదేశించిన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః గురుకులాల్లో వరుసగా జరుగుతున్న సంఘటనలపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారలు తనిఖీలు నిర్వహించాలని, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు.

శుక్రవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లి గ్రామంలోరూ.15 లక్షలతో నూతనంగా నిర్మించబోవు అంగన్వాడి భవనానికి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్ వెంకట రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్, తాహసిల్దార్ ప్రసాద్, ఇతర సంబంధిత అధికారులు పాల్గోన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 327 బీసీ గురుకులాల ప్రిన్సిపాల్ లు, ఆర్సీఓ లు , గురుకుల సెక్రటరీ సైదులు , బీసీ సంక్షేమ శాఖ సెక్రెటరీ శ్రీధర్ లతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ గురుకులాల్లో ఏదైనా సంఘటన జరిగినప్పుడుపై అధికారుల దృష్టికీ తీసుకురావాలి అన్నారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించడంలో రాజీపడద్దు..ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కటిన చర్యలు తప్పవు. పిల్లలకు పోషకాలతో పౌష్టికాహారం అందించడంలో ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచింది..మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి. పాఠశాలలో శుభ్రత పాటించాలి. విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలి. గురుకులాల్లో ఏ సంఘటన జరిగిన అధికారులదే బాధ్యత అని మంత్రి పొన్నం హెచ్చరించారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

కుత్బుల్లాపూర్ సర్కిల్-25, 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.09/DB/EE/Quthbullapur Circle/GHMC/2025-26, తేదీ: 18-07-2025

**పని పేరు:** సిసి రోడ్లు వేయడం మరియు చైన్ లింక్ మెష్ అందించడం **అంచనా వ్యయం రూ. లక్షలలో: 128.10 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 19-07-2025 మ॥ 1.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 25-07-2025 మ॥ 1.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెల్: 9701365503, హెడ్ డ్రాఫ్ట్‌మన్ సెల్ నెం: 7337557259. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కుత్బుల్లాపూర్ సర్కిల్-25, GHMC

DIPR.RO.No.5215-PP/CL/Advt/1/2025-26 , Dt: 18-07-2025

**తెలంగాణ ప్రభుత్వం**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, యంబి ఇంట్రా, డివిజన్, పెద్దపల్లి

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన

**టెండరు నోటీసు నెం. DB1/19/2025-26,** తేది: 18-07-2025

పని పేరు: శ్రీరాంపూర్ (మండలం) లోని పందిల్ల (గ్రామం) లో పందిల్ల జీపీ రోడ్డు విస్తరణ వరకు పైప్‌లైన్ పనులు. అంచనా వ్యయం: రూ. 10.00 లక్షలు. ఇ-ప్రొక్యూర్ మెంట్ ప్లాట్‌ఫారంపై టెండర్ డాక్యుమెంట్లు లభించు తేది: 24-07-2025 నుండి 31-07-2025 మ॥ 3.00 గం॥లు. బిడ్ సమర్పించుటకు ఆఖరి తేది: 31-08-2025 సా॥ 5.00 గం॥ల వరకు. ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేది: 01-08-2025 ఉ॥ 11.00 గం॥లకు. పైన పేర్కొన్న పనులకు సంబంధించిన అధికారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, MB ఇంట్రా, డివిజన్ పెద్దపల్లి. కాంట్రాక్టర్లు తమ వివరాలను జిప్ ఫార్మాట్‌లో అందించాలని అభ్యర్థించారు, మరిన్ని వివరాలను "www.eprocurment.gov.in"లోని ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నుండి పొందవచ్చు.

సం/- జి. శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, MB ఇంట్రా, డివిజన్ పెద్దపల్లి

DIPR.RO.No.5201-PP/CL/Advt/1/2025-26 , Dt: 18-07-2025

# ఉక్కు మహిళ ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకోవాలి

● మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట ● మహిళల ఆర్థికా భివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు
● మహిళలు సరికొత్త ఆలోచనలతో నూతన వ్యాపారాల్లో అభివృద్ధి చెందాలి ● కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం ● వ్యాపార రంగాల్లో మహిళలకు ప్రథమ స్థానం దక్కాలి
● రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి/చిట్యాల మేజర్ న్యూస్: ఉక్కు మహిళ ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకోవాలని మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మహిళల ఆర్థికా భివృఎద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృఎద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గ్రామీణ అభివృఎద్ధి శాఖ, సెర్ఫ్ అధ్వర్యంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబురాల కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళల ఆర్థికా భివృఎద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. మహిళలు సరికొత్త ఆలోచనలతో నూతన వ్యాపారాలు చేపట్టి అభివృఎద్ధి చెందాలని సూచించారు. మహిళలు తమ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవాలని ఆ ఆలోచనలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలకు పొదుపు సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామని, ప్రతి ఒక్కరు మహిళా సంఘాలలో సభ్యులుగా ఉండాలని తెలిపారు. మహిళలు లేకుంటే సమాజం లేదని, ఆనాటి తరం ఉక్కు మహిళా ఇందిరమ్మ పాకిస్థాన్ ను గజ గజ వణికించిందని స్పష్టం చేసారు. ఇందిరమ్మ మహిళా సంఘంలో సభ్యులుగా వుండడం వల్ల వడ్డీ లేకుండానే బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పేదరికం వుండొద్దంటే మహిళాల చేతిలో ఎప్పుడూ డబ్బులు ఉండాలని భావించిన ప్రభుత్వం రాష్ట్ర రాజధాని శిల్పా రామంలో 300 కోట్ల తో నిర్మించిన స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు దుకాణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు ఇచ్చి ఆ ఇంటికి ఓనర్ ను మహిళలను చేస్తున్నామని అన్నారు. సంఘంలో సభ్యులుగా ఉన్న మహిళ మహిళ మరణిస్తే 2 లక్షల రుణ.మాఫీ చేస్తున్నామని తెలిపారు. 60 ఏళ్లు దాటిన మహిళలను కూడా సంఘం లో సభ్యులుగా చేర్పిస్తున్నామని, అలాగే తల్లిదండ్రులు లేని 16 సంవత్సరాలు నిండిన యువతులను సంఘంలో చేర్చుతున్నామని తెలిపారు. అమ్మ చేతి వంటకు కేరాఫ్ అడ్రస్ ఇందిర మహిళా శక్తి అని, అందుకే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించామని తెలిపారు. గోదాంలు, మిల్లులు, పెట్రోల్ బంకులు, కోళ్ల ఫామ్ లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సోలార్ విద్యుత్తు, ఆర్టీసీ బస్సులు ఇలా అనేక రకాల వ్యాపార సదుపాయాలు మహిళా సంఘాలకు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల కోట్ల రుణాలు ఇచ్చామని, క్రమశిక్షణతో తిరిగి చెల్లింపు చేశారని అలాంటి సంఘాల కు వడ్డీ మాఫీ చేసి తిరిగి చెల్లిస్తున్నామని తెలిపారు. పేదరిక నిర్మూలన జరగాలని, మహిళలు సంతోషంగా ఉండాలని, మహిళ సంతోషంగా ఉంటేనే ఆ కుటుంబం క్షేమంగా ఉంటుందని, పిలల్లను బాగా చదివిస్తారని వివరించారు. నియోజకవర్గంలో 6 బస్సులు ఆర్టీసీకి మహిళా సంఘాల ద్వారా ఇచ్చామని ప్రతి నెలా ఒక్కో బస్సుకు 70 వేల రూపాయలు ఆర్టీసీ చెల్లిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సంఘంలో సభ్యురాలు ప్రమాద వశాత్తు మరణిస్తే 10 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. మహిళలు మార్కెట్లో డిమాండ్ ఉన్న వస్తువుల వ్యాపారాలు చేసేందుకు శిక్షణ ఇస్తామని అన్నారు. మహిళా సంఘాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది మహిళలు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరుమహిళా సంఘలాలో సభ్యులుగా చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సెర్ఫ్ డైరెక్టర్ రజని, అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృఎష్ణ, మండల ప్రత్యేక అధికారి వాలియా నాయక్, ఆర్డిఓ రవి,మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీదేవి, కళ్యాణి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, సింగిలో విండో చైర్మన్లు, ఎంపిడిఓ జయశ్రీ, తహసీల్దార్ ఇమామ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ ప్రభుత్వం**
గుమ్మడిదల మునిసిపాలిటీ వారి కార్యాలయం, సంగారెడ్డి జిల్లా

కొటేషన్ నోటీసు

**కొటేషన్ నోటీసు నెం. MCG/E1/Q/02/2025-26,** తేదీ: 17-07-2025

గుమ్మడిదల మునిసిపాలిటీలో "కళాత్మక పెయింటింగ్/ కుడ్యచిత్రం/ పెయింటింగ్" కోసం అనుభవజ్ఞులైన వ్యక్తులు/ప్రఖ్యాత సంస్థల నుండి గుమ్మడిదల మునిసిపల్ కౌన్సిల్ వాల్ పెయింటింగ్‌ల కోసం కోట్‌లను ఆహ్వానిస్తుంది. వ్యక్తులు/ఏజెన్సీలు/ప్రఖ్యాత సంస్థలు 23.07.2025న లేదా అంతకు ముందు మధ్యాహ్నం 03:00 గంటలకు అన్ని పత్రాలతో పాటు తమ పత్రాలను అడుగుకు కోట్‌తో పాటు సమర్పించాలి. షరతులు: I. ఇలాంటి అనుభవం అవసరం, పెయింటింగ్ ఫోటోలు/వర్క్ ఆర్డర్‌లను పాస్ చేయాలి. 2. GST రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను సమర్పించాలి. మరిన్ని వివరాల కోసం కార్యాలయ వేళల్లో మున్సిపల్ కమిషనర్ (o919908753665)/ మున్సిపల్ A.E ఇంజనీరింగ్ విభాగం (+917331189478)ను సంప్రదించండి.

సం/- కమీషనర్, గుమ్మడిదల మునిసిపాలిటీ

DIPR.RO.No.5199-PP/CL/Advt/1/2025-26 , Dt: 18-07-2025

# హైదరాబాద్‌లో భారీ వర్షం..

## మూడు కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారీ వర్షం కారణంగా హైదరాబాద్ లోని రాయదుర్గం, షేక్ పేట్ మార్గంలో 3 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. నగరంలో భారీ వర్షాలు కొనసాగే పరిస్థితుల నేపథ్యంలో నగరవాసులకు..

నగరంలో భారీ వర్షం కురుస్తోంది. ఇలాంటి వేళ నగరవాసులకు హైడ్రా హెచ్చరికలు జారీచేసింది. అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దంటూ సూచించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరించింది. ఇక, హైదరాబాద్లో మరో గంటపాటు భారీ వర్షం పడే అవకాశం ఉంది. షేక్ పేట్, ఖాజాగూడ, రాయదుర్గం, గచ్చిబౌలిలో భారీ వర్షం కారణంగా జనం అవస్థలు పడుతున్నారు. కొండాపూర్, హఫీజ్ పేట్, మాదాపూర్, మియాపూర్ లో భారీ వర్షం పడింది. రోడ్లపై ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోయింది. ఐటీ కారిడార్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే టైమ్ కావడంతో ఫుల్ ట్రాఫిక్ కనిపిస్తోంది. రాయదుర్గం, షేక్ పేట్ మార్గంలో 3 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.



ట్రాఫిక్ పద్మవ్యూహంలో ఐటీ కారిడార్ ఉంది. కొన్ని రోడ్లు నాలాలను తలపిస్తున్నాయి. రాయదుర్గం, బయోడైవర్సిటీ, ఐకియా జంక్షన్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. గచ్చిబౌలి పిజేఆర్ ఫ్లైఓవర్ పై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఏఎంబీ మాల్ ముందు వర్షపు నీరు భారీగా నిలిచిపోయింది. హఫీజ్ పేట్, ఆల్విన్ కాలనీ, చందానగర్ మార్గంలో ఫుల్ ట్రాఫిక్ ఉంది. హైటెక్ సిటీ, కెపీహెచ్బీ మార్గంలో భారీగా ట్రాఫిక్ ఉంది. ఐటీ కారిడార్ రోడ్లు స్విమ్మింగ్ పూల్స్ ను తలపిస్తున్నాయి. టోలిచౌకి, మెహదీపట్నం మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. కిలోమీటరు ప్రయాణానికి గంటకు పైగా సమయం పడుతోంది. టోలిచౌకి నానల్ నగర్ జంక్షన్ వద్ద నాలా పొంగిపొర్లుతోంది. వరద ప్రవాహానికి వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. గ్రేటర్ లో 7.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.మరో రెండు గంటలపాటు నగరవ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని సమాచారం అందుతోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ జీహెచ్ఎంసీ హెచ్చరికలు జారీ చేసింది. అటు, సంగారెడ్డి జిల్లాలోనూ పలు చోట్ల భారీ వర్షం కురుస్తోంది. సంగారెడ్డి, పఠాన్ చెరు, ఆర్సీ పురం, జిన్నారం, సదాశివపేట మండలంలో భారీగా వర్షం కురుస్తోంది.







**CHLOROPHYLL ORGANICS**

In Pursuance to the Order No 2900(E) Dated 24th October 2015 Issued by Department of Agriculture, Co-operation and Farmers Welfare Ministry of Agriculture, Govt of India. **CHLOROPHYLL ORGANICS** hereby notifies that it intends to introduce and sell commercially its new 100 percent Water Soluble Mixture of Fertilizers as per the specifications given below:

**LIST OF THE PRODUCTS**

| S.No | NAME OF THE FERTILIZERS | BRAND NAME |
|---|---|---|
| 1 | N:P:K 6:40:10 | IKON NILGIRI |
| 2 | N:P:K 13:40:13 | IKON GANGA |
| 3 | N:P:K 19:19:19 | IKON EQUAL |
| 4 | N:P:K 0:40:39 | IKON VASANTH |
| 5 | N:P:K 10:15:30:0.03B | IKON KSHETRA |
| 6 | N:P:K 17:30:30:5Mgo | IKON PRAANA |
| 7 | N:P:K 0:52:34 | IKON GUMTI |
| 8 | N:P:K 10:54:10 +1Mg | IKON SHAKA |
| 9 | N:P:K 12:06:22+12CaO | IKON HORTI III |
| 10 | N:P:K 14:35:14 | IKON SATTHA |
| 11 | N:P:K 15:25:10+0.1B+8S | IKON CANE II |
| 12 | N:P:K 28:28:0 | IKON MAYA |
| 13 | N:P:K 07:11:37 +3MgO | IKON SADHAKA |
| 14 | N:P:K 00:40:20+TE | IKON KOSI |
| 15 | N:P:K 12:12:36+TE | IKON GODAVARI |
| 16 | N:P:K 15:05:10+TE | IKON RANGOLI |
| 17 | N:P:K 20:20:20 +0.1Zn | IKON VIKAS |
| 18 | N:P:K 14:00:35 | IKON UNNATI |
| 19 | N:P:K 12:50:12+0.2B | IKON ANKURA |
| 20 | N:P:K 00:37:37 +0.2B | IKON PRATIPHAL |
| 21 | N:P:K 18:46:00+1MgO+1S | IKON ADHAR DAP |

In all the Grades mentioned above (a) Moisture is Maximum 0.5 per cent (by weight); (b) Total Chloride is less than 0.5 per cent (by weight); (c) Matter insoluable in water is less than 0.5 per cent (by weight); (d) Lead is less than 0.003 per cent (by weight); (e) Cadmium is less than 0.0025 per cent (by weight); (f) Arsenic is less than 0.01 per cent (by weight).

**CHLOROPHYLL ORGANICS**
Plot No:5/A/1, Sy No:148, Automotive Park, Kallakal(Vi), Manoharabad(Mdl), Medak(Dist), Telangana-502336. e-Mail: chlorophyll.organics@gmail.com Customer Care: 9100164474 Visit us at: **www.chlorophyllorganics.com**

సూర్య
హైదరాబాద్
శనివారం
19 జూలై 2025



సంపాదకీయం
editpage@suryaa.com

# వైద్య పరిశోధనల్లో కొత్త అధ్యాయం!

ప్రపంచ వైద్య రంగంలో ఇటీవల బ్రిటన్లో చోటుచేసుకున్న ఒక అద్భుత విజయం గురించి ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చ జరుగుతోంది. యుకె లో ఎనిమిది మంది ఆరోగ్యవంతమైన శిశువులు జన్మించారు, వీరి జననం పూర్తిగా సాధారణ మార్గంలో కాకుండా ముగ్గురి డిఎన్ఏల వల్ల జరిగింది. దీని వెనుక ఉన్న ప్రధాన కారణం పిల్లల్లో జన్యుపరమైన మైటోకాండ్రియా సంబంధిత తీవ్రమైన వ్యాధులను ఎదుర్కోవడం. ఈ విజయంతో ప్రపంచం మరోసారి జీవ శాస్త్ర సాంకేతికత శక్తిని అర్థం చేసుకుంది. శాస్త్ర విజ్ఞానంలో ఇది ఒక చారిత్రిక ఘట్టం.

మైటోకాండ్రియా అనేది మన శరీర కణాల్లో శక్తిని తయారుచేసే భాగం. కానీ కొందరు తల్లుల మైటోకాండ్రియాలో లోపం ఉంటే, అది వారసత్వంగా బిడ్డలకు కూడా వచ్చేస్తుంది. దీని వల్ల బిడ్డలు పుట్టుకతోనే తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారు. ఉదాహరణకు మెదడు సమస్యలు, గుండె సమస్యలు, కండరాల బలహీనత, కళ్లలో చూపు తగ్గడం మొదలైనవి. కొన్ని సార్లు ఈ వ్యాధులు ప్రాణాంతకంగా మారుతాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా శాస్త్రవేత్తలు "మైటోకాండ్రియల్ రీప్లేస్మెంట్ థెరపీ (ఎంఆర్టి )" అనే సాంకేతికతను అభివృద్ధి చేశారు. దీని ప్రకారం, తల్లుల మైటోకాండ్రియా లోపాన్ని తొలగించి, ఆరోగ్యంగా ఉన్న మూడవ మహిళ మైటోకాండ్రియాను శిశువులో కలిపి ఆరోగ్యవంతమైన శిశువును తయారుచేస్తారు. అంటే, ఆ శిశువు తల్లి, తండ్రి డీఎన్ఏలతో పాటు మూడవ మహిళ మైటోకాండ్రియా డీఎన్ఏను కూడా కలిగి ఉంటుంది. అందువల్ల ఈ ప్రక్రియను కొందరు 'డిజైనర్ బేబీస్',అని కూడా పిలుస్తున్నారు.

మైటోకాండ్రియల్ రీప్లేస్మెంట్ థెరపీ అనే ప్రక్రియను పూర్తిగా అర్థం చేసుకోవా లంటే, ముందుగా శిశువు జననం ఎలా జరుగుతుందో తెలుసుకోవాలి. సాధారణంగా శిశువు తల్లి మరియు తండ్రి డిఎన్ఏల మిశ్రమంతో పుడతాడు. తల్లివద్ద ఉండే డిఎన్ఏలో భాగమైన మైటోకాండ్రియా కూడా శిశువుకు వారసత్వంగా వస్తుంది. కానీ కొందరు తల్లుల మైటోకాండ్రియాలో లోపం ఉండటం వలన పిల్లలు తీవ్రమైన వ్యాధులతో పుడతారు.

ఈ పరిస్థితిని నివారించేందుకు ఎంఆర్టి ప్రక్రియలో ముగ్గురు పాల్గొంటారు: తల్లి, తండ్రి, ఒక ఆరోగ్యవంతమైన మూడవ మహిళ. మొదట తల్లి మరియు తండ్రి కణాల నుండి జన్యు సమాచారాన్ని (డి ఎన్ ఏ) తీసుకుంటారు. తరువాత ఆరోగ్యవంతమైన మహిళ నుండి ఆరోగ్యంగా ఉన్న మైటోకాండ్రియాను తీసుకొని, తల్లి మైటోకాండ్రియా కణంలోని దెబ్బతిన్న మైటోకాండ్రియాతో మారుస్తారు. చివరగా, ఈ కొత్త కణాన్ని తండ్రి శుక్ర కణంతో ఫలదీకరణ చేసి శిశువు రూపొందించబడుతుంది. ఇది రెండు ప్రధాన విధానాల్లో చేయబడుతుంది. ప్రోన్యూక్లియర్ ట్రాన్స్ఫర్ లో ముందు, తల్లిదండ్రుల గర్భసంచిని ఫెర్టిలైజ్ చేస్తారు. అలాగే, మూడవ మహిళ యొక్క గర్భసంచిని కూడా ఫెర్టిలైజ్ చేస్తారు. తల్లిదండ్రుల గర్భసంచిలోని జన్యు కేంద్రాన్ని తీసి, మూడవ మహిళ గర్భసంచిలోని ఆరోగ్యకరమైన మైటో కాండ్రియాలోకి మార్చుతారు. ఈ పద్ధతిలో శిశువు తల్లిదండ్రుల మూల డీఎన్ఏతో పాటు, మూడవ మహిళ మైటోకాండ్రియల్ డీఎన్ఏను కూడా కలిగి ఉంటాడు. స్పిండిల్ న్యూక్లియర్ ట్రాన్స్ఫర్ పద్ధతిలో తల్లి గర్భసంచిలోని జన్యు కేంద్రాన్ని తొలగించి, మూడవ మహిళ యొక్క ఆరోగ్యవంతమైన గర్భసంచిలోకి మార్చుతారు. ఆ తర్వాత అబ్బాయి తండ్రి శుక్రాణుతో ఫెర్టిలైజ్ చేసి శిశువు జననం కోసం ప్రయోగిస్తారు. ఈ రెండు పద్ధతులలో ఏదైనా ఉపయోగించి, శిశువులో తల్లి మరియు తండ్రి నుంచి వచ్చిన మూల జన్యు సమాచారం, మూడవ మహిళ నుంచి వచ్చిన మైటోకాండ్రియల్ డీఎన్ఏ ఉంటాయి. దీని వలన శిశువు ఆరోగ్యవంతంగా జన్మించేందుకు అవకాశాలు మెరుగవుతాయి.

ఈ సాంకేతికత వల్ల మైటోకాండ్రియల్ వ్యాధులను అరికట్టవచ్చు. వీటిలో లాక్టిక్ ఆసిడోసిస్, లీ సిండ్రోమ్, మైటోపథీలు వంటి చాలా ప్రమాదకరమైన వ్యాధులు ఉంటాయి. ఇవి చిన్నపిల్లల్లో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కలిగించవచ్చు. ఎంఆర్టి వల్ల ఈ సమస్యలు తరం నుంచి తరం మారకుండా అడ్డుకోవచ్చు. బ్రిటన్ ఈ సాంకేతికతను చట్టబద్ధం చేసిన తొలి దేశంగా గుర్తింపు పొందింది. 2015లో బ్రిటిష్ పార్లమెంటు ఎం ఆర్ టి ను అనుమతిస్తూ ఓ చట్టాన్ని రూపొందించింది. ఆరోగ్య నిపుణుల పర్యవేక్షణలో కచ్చితమైన నియమాలతో ఎం ఆర్ టి ను అమలు చేసేలా ఏర్పాట్లు చేశారు. తాజాగా బ్రిటన్లో ఈ సాంకేతికతతో 8 మంది ఆరోగ్యవంతమైన శిశువులు జన్మించారన్న వార్త ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది.

ఈ సాంకేతికతపై కొన్ని దేశాలు, శాస్త్రవేత్తలు, నైతికవాదులు వ్యతిరేకంగా స్పందించారు. "ఇది ప్రకృతికి వ్యతిరేకం ," అంటూ విమర్శలు గుప్పించారు. మూడవ వ్యక్తి డీఎన్ఏ చేర్పడం వల్ల బిడ్డకి తల్లిదండ్రులుగా ముగ్గురు ఉండటం సమాజపరంగా ప్రశ్నలు కలిగిస్తుందని అంటున్నారు. మరికొందరు దీన్ని జన్యుపరమైన తడబాటు, డిజైనర్ బేబీ ధోరణికి ఆరంభం అని కూడా అభిప్రాయపడుతున్నారు. మైటోకాండ్రియా వ్యాధులతో జన్మించే పిల్లల బాధను తగ్గించేందుకు శాస్త్రవేత్తలు తీసుకున్న ఈ అడుగు మానవతా దృక్పథానికి నిదర్శనం. మూడవ వ్యక్తి డీఎనేఅను ఉపయోగించడంపై ఉండే నైతిక సందేహాలను పక్కనపెడితే, ఇది జీవితాలను మెరుగుపరిచే ఆవిష్కరణ. ఈ విధానం వల్ల తల్లిదండ్రులకు ఆరోగ్యవంతమైన బిడ్డలను పొందే ఆశను కలిగించింది. ఇది శాస్త్రవిజ్ఞానాన్ని వినియోగించి కొత్త భవిష్యత్తును నిర్మించేందుకు ఒక మార్గదర్శకంగా నిలుస్తోంది.

ఈ సాంకేతికతను జాగ్రత్తగా, నియంత్రితంగా వినియోగిస్తే, అనేక కుటుంబాలు దీర్ఘకాలం దుఃఖించాల్సిన పరిస్థితి నుంచి బయటపడతాయి. మానవ జీవితం విలువైనదన్న తత్వాన్ని నిలబెట్టే ఎం ఆర్ టి సాంకేతికత,నేటి తరానికి రేపటి తరాల ఆరోగ్య భద్రతకు బలమైన సాధనం అవుతుంది. మానవతా విలువలతో మిళితమైన శాస్త్ర విజ్ఞానం, భవిష్యత్ ప్రపంచాన్ని ఆరోగ్యంగా మార్చే మార్గం ఇదే.

ఈ సాంకేతికత ధైర్యంగా ముందడుగు వేయడానికి ఒక కొత్త మలుపు. ఇది తల్లిదండ్రుల కలల బిడ్డకు జీవం ఇచ్చే మార్గం. ఎం ఆర్ టి వల్ల లక్షలాది కుటుంబాలకు కొత్త ఆశ కలుగుతుంది. సాంకేతికత సరైన నియంత్రణతో, నైతికతను దాటకుండా ఉపయోగపడితే, ఇది శిశు ఆరోగ్య భవిష్యత్తును వెలుగులోకి తీసుకురాగలదు. బ్రిటన్ తీసుకున్న ఈ అడుగు, ప్రపంచానికి ఒక ఉదాహరణ కావాలి. భవిష్యత్ తరం కోసం, ఈ సాంకేతికత ఒక కొత్త వైద్య విప్లవానికి మార్గదర్శకమవుతుంది. దీన్ని చట్టపరమైన, నైతికమైన ప్రమాణాలతో సమర్థవంతంగా అమలు చేయడమే మన బాధ్యత.

# మొగుళ్ళు మటాష్!



- దేశవ్యాప్తంగా విచిత్రమైన, ఆందోళన కలిగించే సంఘటనలు
- సమాజంలోని సంస్కృతులు, సంప్రదాయాలు, సంబంధాల పై ప్రశ్నలు
- కుటుంబ బంధాలను, సామాజిక విలువలను ప్రభావితం చేస్తున్న పలు అంశాలు
- గత కొంత కాలంగా భార్యల ఆలోచనలలో వస్తున్నఅనేక మార్పులు
- స్వతంత్ర ఆలోచనలు పెరిగి సంబంధాల్లో అవిశ్వాసం అసంతృప్తి ప్రధాన కారణం

తేజస్వి
హైదరాబాద్

ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా కొన్ని విచిత్రమైన, ఆందోళన కలిగించే సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. భార్యలు తమ ప్రియులతో కలిసి భర్తలను హత్య చేస్తున్న ఘటనలు పెద్ద సంఖ్యలో వెలుగు చూస్తున్నాయి. ఇవి కేవలం వ్యక్తిగత కుట్రలుగా కాకుండా, భారతీయ కుటుంబ వ్యవస్థపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తున్నవి. మన సమాజంలోని సంస్కృతులు, సంప్రదాయాలు, సంబంధాల ప్రాముఖ్యత వంటి అంశాలపై ఈ సంఘటనలు ప్రశ్నలు వేస్తున్నాయి.

ఈ తరహా ఘటనలు ఎందుకు జరుగుతున్నాయి? ఇలాంటి పరిణామాలకు మూలకారణాలు ఏమిటి? ఇవి మన కుటుంబ బంధాలను, సామాజిక విలువలను ఎలా ప్రభావితం చేస్తున్నాయి? భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఏ విధమైన చర్యలు తీసుకోవాలి? అన్న ప్రశ్నలు ఇప్పుడు భారత దేశాన్నే కలవరపరుస్తున్నాయి.

దేశంలోని అనేక ప్రాంతాల్లో ఇటీవల వెలుగులోకి వచ్చిన కొన్ని సంఘటనలు గమనార్హంగా ఉన్నాయి.

ఒక గ్రామంలో తల్లి, ఆమె ప్రియుడు కలిసి ఆమె భర్తను హత్య చేసిన ఘటన పెద్ద దుమారం రేపింది. పోలీసులు విచారించగా ఆమె ప్రియుడు ఆ ఇంటికి తరచూ వచ్చేవాడని, భర్త కు అనుమానం వచ్చి మాట్లాడిన వేళ దాడి జరిగిందని తెలిసింది. ఇంకొకచోట భార్య తన భర్తను నిద్రలో చంపి, తన ప్రియుడితో కలిసి శవాన్ని దహనం చేయాలని ప్రయత్నించిన ఘటనను పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టు చేశారు. ఇటువంటి ఘటనలు చిన్న చిన్న తగాదాలతో కాకుండా, పూర్వాయిత్యం ఉన్న అన్యోన్యతా లోపం, సంబంధాలపై అవి శ్వాసం, ఇతరుల ప్రేరణలు వంటివి ప్రేరేపించినట్టు కనిపిస్తున్నాయి. గతంలో భార్యలు భర్తలపై ఆధారపడే పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు చదువుకూడిన, స్వతంత్ర ఆలోచనలు కలిగిన మహిళలు కూడా, సంబంధాల్లో అవిశ్వాసం లేదా అసంతృప్తి ఏర్పడినప్పుడు, కొంతమంది అధికంగా దారుణ నిర్ణయాలకు దిగుతున్నారు. ఇవన్నీ వ్యక్తిగత బాధ్యతల క్షీణతకు సంకేతాలుగా నిలుస్తున్నాయి.

ఇటీవలి కాలంలో తెలంగాణ సహా దేశవ్యాప్తంగా భార్యలు, వారి ప్రియుల చేత భర్తలను హత్య చేసే ఘటనలు పెరిగిపోతున్నాయి. ఈ సంఘటనలు కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఇక్కడ కొన్ని ముఖ్యమైన ఘటనలను పరిశీలిద్దాం:

1. గద్వాల్ – గంత తేజేశ్వర్ హత్య (జూన్ 17, 2025): గద్వాల్లో 32 ఏళ్ల భూసర్వేయరు గంత తేజేశ్వర్ను అతని భార్య ఐశ్వర్య, ఆమె ప్రియుడు తిరుమలరావు, మరియు ఇతరులు కలిసి హత్య చేశారు. భార్య ప్రియుడితో వివాహేతర సంబంధం కలిగి ఉండటంతో ఈ హత్యకు కారణమైంది. పోలీసులు 8 మందిని అరెస్టు చేశారు.

2. హైదరాబాద్ – సైదాబాద్ ఘటన (జూన్ 15, 2025): హైదరాబాద్లో సైదాబాద్ ప్రాంతంలో భార్య తన భర్తకు నిద్రమాత్రలు ఇచ్చి హత్య చేసింది. భార్య ప్రియుడితో వివాహేతర సంబంధం కలిగి ఉండటంతో ఈ హత్యకు కారణమైంది.

3. హైదరాబాద్ – ముషీర్బాద్ ఘటన (జూలై 6, 2025): హైదరాబాద్లో ముషీర్బాద్ ప్రాంతంలో భర్తను భార్య, ఆమె కుమార్తె, మరియు కుమార్తె ప్రియుడు కలిసి హత్య చేశారు. తర్వాత శవాన్ని సరస్సులో పడేశారు. సీసీటీవీ ఆధారంగా నిందితులను పట్టుకున్నారు.

4. షాద్నగర్ % – యాదయ్య హత్య (ఫిబ్రవరి 18, 2025): షాద్నగర్లో భార్య మౌనిక, ఆమె ప్రియుడు అశోక్ కలిసి భర్త యాదయ్యను హత్య చేశారు. భార్య ప్రియుడితో వివాహేతర సంబంధం కలిగి ఉండటం ఈ హత్యకు కారణమైంది.

5. విశాఖపట్నం – పోలీస్ కానిస్టేబుల్ హత్య (ఆగస్టు 2023): విశాఖపట్నంలో పోలీస్ కానిస్టేబుల్ రమేష్ను భార్య, ఆమె ప్రియుడు కలిసి హత్య చేశారు. భార్య ప్రియుడితో వివాహేతర సంబంధం కలిగి ఉండటంతో ఈ హత్యకు కారణమైంది.

6. వరంగల్ – డాక్టర్ గాదే సుమంత్ రెడ్డి హత్య (ఫిబ్రవరి 20, 2025): వారంగల్లో డాక్టర్ గాదే సుమంత్ రెడ్డిని భార్య, ఆమె ప్రియుడు కలిసి హత్య చేశారు. భార్య ప్రియుడితో వివాహేతర సంబంధం కలిగి ఉండటంతో ఈ హత్యకు కారణమైంది.

7. రాజన్న సిరిసిల్ల – మల్లేష్ హత్య (సెప్టెంబర్ 15, 2023): రాజన్న సిరిసిల్ల జిల్లాలో భర్త మల్లేష్ భార్య ప్రియుడితో కలిసి హత్య చేశారు. భార్య ప్రియుడితో వివాహేతర సంబంధం కలిగి ఉండటంతో ఈ హత్యకు కారణమైంది.

ఈ సంఘటనలు భారతీయ కుటుంబ వ్యవస్థలో నమ్మకం, గౌరవం, బాధ్యత వంటి మూల్యాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయి. వివాహేతర సంబంధాలు, కుటుంబ విభేదాలు, మానసిక ఒత్తిడి వంటి అంశాలు ఈ హత్యలకు కారణమవుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి సమాజంలో నైతిక విలువల పెంపు, చట్టపరమైన చర్యలు, మానసిక ఆరోగ్య సేవల అందుబాటు వంటి చర్యలు అవసరం.

భారతీయ సంస్కృతి, కుటుంబ నిర్మాణం పరస్పర విశ్వాసం, గౌరవం, కలిసికట్టుగా ఉండే బంధాలకు ప్రాధాన్యతనిస్తాయి. అయితే, ఆధునిక కాలంలో ఆ బంధాల విలువ తగ్గిపోతుండటం, కుటుంబ వ్యవస్థల బలహీనతలకు దారితీస్తోంది. ఇది కేవలం ఒకే ఒక్క పక్షాన తప్పును చూపించే విషయం కాదు. భర్తలు కూడా తరచూ బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించడం, అనుమానాస్పదంగా ఉండటం, లేదా మానసిక, శారీరక వేధింపులకు పాల్పడటం వంటివి సంబంధాల్లో విభేదాలకు నాంది పలుకుతున్నాయి. అయితే, వాటికి పరిష్కార మార్గాలపై దృష్టి పెట్టకుండా హత్యలు లాంటి హింసాత్మక చర్యలకు పాల్పడటం సర్వతా తప్పు.

ఈ పరిణామాలు న్యాయవ్యవస్థపై కూడా విస్వాసాన్ని తగ్గిస్తున్నాయి. దాదాపు ప్రతిఘటనలోనూ బాధితుల కుటుంబాలు న్యాయం కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది.

నేరానికి దారి తీసిన వారికి తక్షణ శిక్ష లేకపోవడం, న్యాయ విధానాల్లో జాప్యం, పోలీసులు కూడా కొన్నిసార్లు పాక్షికంగా వ్యవహరించడం వంటివి ఈ నేరాలను మరింత ప్రోత్సహిస్తున్న పరిస్థితిని ఏర్పరుస్తున్నాయి. ప్రభుత్వాలు మహిళల హక్కులను కాపాడే పేరుతో తీసుకువచ్చిన కొన్ని చట్టాల దుర్వినియోగం కూడా గమనించదగిన విషయం. కొన్ని సందర్భాల్లో భార్య లు అనవసరంగా భర్తలపై కేసులు పెట్టి, వారిని మానసికంగా వేధించడంతో, సంబంధాలు విభేదాల దిశగా వెళ్తున్నాయి. అలాగే, సోషియల్ మీడియా, మొబైల్ వాడకం, వ్యభిచారాన్ని ప్రోత్సహించే చిత్రాలు, సీరియల్స్ ద్వారా వచ్చిన ప్రేరణలు కూడా వ్యక్తిగత ఆచరణలో ప్రతిబింబిస్తున్నాయి.

ఇలాంటి పరిస్థితుల్లో సమాజం ముందడుగు వేయాలి. బంధాల విలువను గుర్తించే విధంగా కుటుంబాల్లో సంస్కార బోధన అవసరం. సంబంధాలు బలపడేలా చర్చలు, పునఃసమావేశాలు, సమానత, గౌరవం వంటి అంశాలపై మోదులు రూపొందించాలి. పిల్లలలో నైతికత, సంబంధాల విలువలను చిన్ననాటి నుంచే నేర్పించేలా విద్యా విధానంలో మార్పులు అవసరం. ఇటువంటి పరిణామాలకు కారణాలు బహుళాంశాలుగా ఉన్నప్పటికీ, పరిష్కారానికి దారి చూపే మార్గాలు కూడా మనం అందరికీ సమిష్టిగా సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది.

మహిళల హక్కులను కాపాడే దిశగా చట్టాలు ఉండాలి, కానీ అదే సమయంలో పురుషుల రక్షణ విషయంలో కూడా సమన్యాయం జరగాలి. ఇటువంటి ఘటనలపై ప్రభుత్వాలు మరింత పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి. సమాజం, కుటుంబ వ్యవస్థ, న్యాయవ్యవస్థ, విద్యా విధానం అన్నీ కలిసే ఇటువంటి సామాజిక సమస్యల పరిష్కారానికి ముందుకొచ్చితే మాత్రమే భారతీయ సంస్కృతి తన గొప్పతనాన్ని రక్షించుకోగలదు. అప్పుడు మాత్రమే సంబంధాల్లో నిజమైన నమ్మకం, ప్రేమ, బాధ్యత అనే విలువలు తిరిగి పునరుద్ధరించబడతాయి.

# బీసీల 42% రిజర్వేషన్లో ఎంబీసీలకు రాజకీయ వాటా.. ఎంత...?

-సుంకవల్లి సత్తిరాజు
9704903463

- సమ సమానత్వం, సామాజిక న్యాయం, ప్రాతినిధ్యం రాజ్యాంగహామీ నెరవేరేనా?
- పార్టీలన్నీ కొన్ని కులాలకే టిక్కెట్లు కేటాయిస్తున్న వైనం
- రాజకీయాల్లో రోజురోజుకీ మృగ్యమమతున్న ఎంబీసీలకు అవకాశాల కల్పన
- అగ్రవర్ణాలు ఆధిపత్యం చలాయిస్తున్న పార్టీలన్నింటిలోనూ ఇదే సమస్య
- రాజకీయ ప్రాతినిధ్యమే కాదు కనీస సామాజిక గౌరవం దక్కని కులాలు బోలెడు




భారత రాజ్యాంగం అందరికీ సమానత్వం, సామాజిక న్యాయం, ప్రాతినిధ్యం అనే గొప్ప విలువలను హామీ ఇస్తుంది. కానీ ఈ హామీలు భౌతికంగా, రాజకీయంగా ప్రతిఫలించేది ఎక్కడ..? ఒకటి కాదు, రెండు కాదు –కొన్ని వర్గాలకు మాత్రమే ఈ రాజ్యాంగ హక్కులు పూర్తిగా వర్తిస్తున్నాయి. వారు రాజకీయ నిర్ణయాలలో భాగస్వాములు అవుతున్నారు, పాలనా వ్యవస్థలో శక్తివంతమైన స్థానాలను అధిష్టిస్తున్నారు. కుహనా మేధావులు, అగ్రవర్ణ ప్రయోజనాలకే సాగదీతగా వ్యవహరిస్తూ, బీసీల రాజకీయ హక్కులపై వ్యతిరేకంగా మాట్లాడుతున్న తీరును గమనించాల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రతి వర్గానికీ న్యాయమైన ప్రాతినిధ్యం లభించాలి. కానీ ఇప్పటికీ కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ వంటి పెద్ద పార్టీలు, కొన్నిచోట్ల కమ్యూనిస్టు పార్టీలు కూడా బీసీలలోని కొన్ని వర్గాలకే టికెట్లు ఇచ్చి మిగతా సామాజికంగా పిండి పెడుతున్న ఎంబీసీలను నిర్లక్ష్యం చేస్తున్న తీరును స్పష్టంగా చూడవచ్చు.

పార్టీలు గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థులకే టికెట్లు ఇస్తామంటూ, నిజానికి తమ కులానికి చెందిన వారికే అవకాశాలు కేటాయిస్తున్నారు. కొంతమంది మేధావులు 'నిజాయితీ' పేరుతో, బీసీల వర్గీకరణను అవమానంగా అభివర్ణిస్తూ, ఎంబీసీల సమర్థతను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇది వాస్తవానికి సామాజిక న్యాయాన్ని వెనక్కి నెట్టే చర్య. ముఖ్యంగా మోటాదిగా చూస్తే, రాజకీయాల్లో ఎంబీసీలకు అవకాశాల కల్పన చాలా తక్కువ స్థాయిలో ఉంది. ఇది కేవలం ఒక పార్టీ సమస్య మాత్రమే కాదు. అగ్రవర్ణాలు ఆధిపత్యం చలాయిస్తున్న పార్టీలన్నింటిలోనూ ఇది ఒక రాజకీయ వ్యూహంగా మారింది. బీసీ ఓటర్లను మూటగట్టుకునే ప్రయత్నం చేస్తూ, బీసీ నాయకత్వాన్ని ముందుకు తేవడంలో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. దీని వల్ల రాజకీయాల్లో బీసీల నైజ స్థానం మరింత వెనుకపడుతోంది. ముఖ్యంగా ఎంబీసీలు ఇంకా నిధులు, తగిన మార్గదర్శనం లేక రాజకీయాల్లోకి రావడానికి అవకాశాలు లేక బాధపడుతున్నారు.

ఈ పరిస్థితిని మార్చేందుకు బీసీ సామాజిక సమాఖ్యలు, యువత స్పష్టమైన వాక్చాతుర్యంతో, సమాచారం ఆధారంగా పార్టీలను నిలదీయాల్సిన అవసరం ఉంది. ప్రతినిధిత్వం అనేది బలహీన వర్గాల్లోనూ వాస్తవ సామర్థ్యం ఉన్నవారికి రావాలి. గెలిచే అవకాశం పేరుతో కేవలం ఒకే వర్గాన్ని ప్రోత్సహించడం వాస్తవానికి ప్రజాస్వామ్య విలువలకు తూటా పెట్టే చర్య. పార్టీలు 'బీసీ' అన్న ఒకటే పదాన్ని వినిపిస్తున్నప్పటికీ, బీసీ వర్గాల్లోని అంతర్లీన అసమానతలు గుర్తించి, ప్రతి వర్గానికి న్యాయం చేసే విధంగా ప్రాతినిధ్యాన్ని విస్తరించాలి. అప్పుడే నిజమైన సమానత్వం నెలకొంటుంది.

, ముఖ్యంగా మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాస్ (ఎంబీసీలు) మాత్రం %–% తమ ఓట్లతో అధికారాన్ని అందిస్తూనే %–% ఆ అధికారంలో భాగస్వామ్యం లేకుండా, అంచున నిలబడి చూడాల్సిన పరిస్థితిలో ఉన్నారు. వారు గళం వినిపించే స్థలాల్లో లేకపోవడం, విధానాల రూపకల్పనలో వారికి చోటు లేకపోవడం రాజ్యాంగ నైతికతను ప్రశ్నించే పరిస్థితిని కలిగిస్తుంది. ఓటు వేయడంలో సమానత్వం ఉండొచ్చు, కానీ పాలనలో భాగస్వామ్యంలో అసమానత పెరిగితే అది రాజ్యాంగం మూల్యాల పట్ల నిందే కాక, సమాజం పట్ల కూడా అన్యాయం. ఈ అసమానతలు ఎప్పటివైనా సరే, ఇప్పుడు వాటిని గుర్తించి సరిచేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే కాదు – ప్రజాస్వామ్యాన్ని నమ్మే ప్రతీ పౌరుడిది కూడా.

**ఎంబీసీ పరిధిలోని కులాలు – ఎవరు వీరు?**

తెలంగాణ రాష్ట్రంలో ఎంబీసీల్లో అనేక కులాలు ఉన్నాయి. ముఖ్యంగా: అగ్నికుల క్షత్రియ, పల్లి, వాడబలిజ, బేస్త, జాలరి, గంగవర్, గంగపుత్ర, గూండ్ల, వన్నెకాపు, వన్నెరెడ్డి, పల్లికాపు, పల్లిరెడ్డి, గంగిరెద్దులవారు, బహురుపి, జంగం, గురవ, కురబ, భట్రాజు, వత్తమి, నాయీబ్రాహ్మణ, నెయ్యాల, పట్టపు, బాల సంతు, బుడబుక్కల, రజక (చాకలి, వన్నార్), దాసరి, దూదేకుల, అనేక కులాలు ఉన్నాయి. ఇవన్నీ వృత్తి ఆధారిత సామాజిక వర్గాలు. వీరు సాధారణంగా సామాజిక గౌరవం లేని, రాజకీయ ప్రాతినిధ్యం లేని జీవితంగడుపుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు42%రిజర్వేషన్ప్రకటించినప్పటికీ, ఆ మొత్తం ఎలా విభజించబడుతోంది అన్న అంశంలో మాత్రం ఇప్పటికీ స్పష్టత లేదు. ముఖ్యంగా సామాజికంగా, రాజకీయంగా ముందు నిలిచిన కులాలకుమున్నూరు కాపు, గౌడ, యాదవ, ముదిరాజు,కొన్ని కులాలు ఆర్థికంగా ఎదిగిన వారు అధికారాన్ని అందిపుచ్చుకుంటున్నారు. వారికి రాజకీయ ప్రాతినిధ్యం మరింతగా లభిస్తోంది. వీరు ప్రభుత్వ పదవుల్లో, పార్టీ టికెట్లలో, నామినేషన్ పదవుల్లో ఎక్కువగా కనిపిస్తున్నారన్నది గోచరమవుతోంది. అయితే అదే సమయంలో, అత్యంత వెనుకబడిన వర్గాలు (ఎంబీసీలు – %వీశీర్ దీఖఎఎఖుతీస జశ్రీఖంంవం%) పూర్తిగా పక్కన పెట్టబడిన దృశ్యం కనిపిస్తోంది. వారిలోని అనేక కులాల పేరు ప్రజలకు కూడా తెలియని స్థాయిలో ప్రచారాభావం ఉంది. అసెంబ్లీకి ఒక్కరు గానీ, స్థానిక సంస్థలకైనా వార్డు మెంబర్ స్థాయిలో గానీ ఎన్నుకోబడిన వారు చాలా అరుదు. ఇది యథార్థంగా చూస్తే ఘోరమైన అసమానత. ఎందుకంటే చాలా నియోజకవర్గాల్లో ఎంబీసీ వర్గాలకు చెందిన ఓటు శాతం 30% ను దాటుతోంది. అంటే ప్రజాస్వామ్యంలో వారు కీలక ఓటు బ్యాంక్. అయినప్పటికీ, అసెంబ్లీ ప్రాతినిధ్యం వారి వాటా కేవలం 5% లోపే ఉంది. ఇది రాజకీయ అసమానత మాత్రమే కాదుసామాజిక అన్యాయాన్ని, ప్రాతినిధ్య లోపాన్ని ప్రతిబింబిస్తుంది.

ఈ పరిస్థితి నిరంతరం కొనసాగితే, అసలైన వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా ఎదగే అవకాశం లేకుండాపోతుంది. కేవలం క్రమంగా బలమైన కులాల ఆధిపత్యమే బలపడుతుంది. అందువల్ల బీసీ రిజర్వేషన్లను పునఃపరిశీలించి, ఎంబీసీలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. వీరి జనాభా ఆధారంగా రాజకీయ పార్టీల్లోనూ, ప్రభుత్వ స్థాయిలోనూ న్యాయం చేయాలంటే, ఎంబీసీ వర్గీకరణ తప్పనిసరి. రాజకీయ దోపిడీ %–% ఓటు కావాలి, నాయకత్వం వద్దుప్రతి ఎన్నికలప్పుడు అన్ని రాజకీయ పార్టీలూ ఓటర్లను ఆకర్షించేందుకు విస్తృతంగా ప్రచారం చేస్తాయి. ముఖ్యంగా ఎంబీసీ ( మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్) వర్గానికి చెందిన ఓటర్లను ఆకర్షించేందుకు మానసిక గౌరవానికి పదులు కట్టిన మాటలతో ముందుకొస్తారు. ఎంబీసీల త్యాగాలు, వారి సామాజిక పాత్ర గురించి సభల్లో పొగడ్తలు కురిపిస్తారు. కానీ ఆ మాటలు ఎన్నికల అనంతరం అసలు విలువలేని వాగ్దానాలుగా మిగులుతాయి.

ఎంబీసీల ఓట్లు ఎంతో కీలకమైనవిగా చూస్తూ వారిని వేదికలపై "పథకాలకు లబ్దిదారులు", "పార్టీకి నమ్మకస్థులు", "మద్దతుదారులు" అని ప్రస్తావించినా, నాయకత్వ స్థాయికి వస్తే మాత్రం వారికి తలుపులు మూసేస్తారు. పార్టీ టికెట్ల పంపిణీలో ఎంబీసీ వర్గానికి 2% లోపే అవకాశాలు దక్కడం దురదృష్టకరం. ఈ వర్గానికి చెందిన వారు అసెంబ్లీలోకి ప్రవేశించే అవకాశం ఇంకా తక్కువ. ఇది ఓటుకు గౌరవం ఇస్తామన్న రాజకీయం, నాయకత్వానికి దూరంగా ఉంచే వ్యవస్థతత్వం మధ్య గల ద్వంద్వ వైఖరిని బలంగా తెలియజేస్తుంది. ఎంబీసీల శాతం రాష్ట్రాల వారీగా చూస్తే 30% పైగా ఉన్నట్టు అనేక కమిషన్లు నివేదికలు చెబుతున్నాయి. అయినప్పటికీ ఈ సామాజిక వర్గం నాయకత్వ స్థాయిలో పట్టుదలగా నిలబడే పరిస్థితి లేదు. కొందరు నాయకులు ఉన్నా, వారు స్వతంత్రంగా ఎదగలేదు. ఉన్న పార్టీలు వారిని తమ అవసరానికి తగిన విధంగా మాత్రమే ప్రొజెక్ట్ చేశాయి. ఎంబీసీల రాజకీయంగా ఎదుగుదల కోసం నలుగురు నాయకులు దృఢంగా నిలబడే సమయం వచ్చింది. ఓటుతో పాటు నాయకత్వ హక్కు కోరే పోరాటం అవసరం. పార్టీలు ఎంబీసీ వర్గానికి ఎంతమంది నేతలను టికెట్లు ఇచ్చాయో, ఎంతమంది గెలిచారో, ఎంతమంది మంత్రులుగా ఉన్నారో ప్రజలు గమనించాలి. మాటలు కాక, మానదండంగా గణాంకాల మీద ఆధారపడాలి. ఒక్కొక్కసారి రాజకీయ పార్టీలు ఎంబీసీలను ఇతర పెద్ద సామాజిక వర్గాలకు అనుబంధంగా చూపే ప్రయత్నం చేస్తుంటాయి. ఇది వారు స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదగకుండా అడ్డుపడే కుట్ర. ఈ పరిస్థితిని మార్చాలంటే ఎంబీసీలు తమ ఓటును శక్తిగా వినియోగించాలి. వాగ్దానా లకే కాక, తమ వర్గానికి నాయకత్వ అవకాశాలు కల్పించే పార్టీల వైపు మొగ్గు చూపాలి. ప్రజాస్వామ్యంలో ఓటు మాత్రమే కాక, నాయకత్వం కూడా ప్రాతినిధ్యం దక్కాలి. ఎంబీసీలు తాము ఓటు వేస్తున్న పార్టీ తమ సామా జిక వర్గానికి నాయకత్వాన్ని ఇవ్వాలనే నిబద్ధతతో ఉన్నదా అనే విషయాన్ని పరిశీలించాలి. లేకపోతే ఇది ఓటు దోపిడీ తప్ప ఇంకేమీ కాదు. ఎంబీసీలకు (మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసులు) చెందిన వ్యక్తుల ఆర్థిక స్థితి సాధారణంగా బలహీనంగా ఉండటం వల్ల వారు రాజకీయ రంగంలోకి ప్రవేశించేందుకు గానీ, ఎన్నికల్లో స్వయంగా అభ్యర్థులుగా పోటీ చేయాలనే ఆలోచనకు గానీ ధైర్యం చేయలేకపోతున్నారు. ఎన్నికల ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్న పరిస్థితుల్లో, ఒక సాధారణ మధ్య తరగతి వ్యక్తికే ఎన్నికల్లో పోటీ చేయడం కష్టంగా మారింది. అలాంటప్పుడు రోజువారీ ఉపాధిపైనే ఆధారపడి జీవిస్తున్న ఎంబీసీ వర్గాల ప్రజలు రాజకీయ ప్రచారం, ప్రచార సామగ్రి, మానవ వనరులు, మానసిక ధైర్యం %ఖశ్రీశ్రీ% కలిపి కూడబెట్టే పరిస్థితిలో లేరు. ఈ వర్గం నుండి వచ్చిన నాయకులు చాలా తక్కువ సంఖ్యలో ఉండటానికి ఇదే ప్రధాన కారణం. అలాగే, రాజకీయ పార్టీలూ సామాజికంగా, ఆర్థికంగా బలమైన వర్గాలనే ఎక్కువగా ప్రాధాన్యమిస్తాయి. ఎంబీసీలు తమ సామాజిక శక్తిని సమీకరించుకునే అవకాశాలు లేకపోవడం వల్లు ఓటర్లుగా గొప్ప శక్తిగా ఉన్నప్పటికీనాయకత్వ స్థాయి. స్వయం ప్రేరణతో అయినా లేదా సామూహికంగా అయినా ఎన్నికల్లో పోటీ చేయాలంటే ప్రాథమికంగా ఆర్థిక స్వావలంబన అవసరం. ఇది లేకపోతే సామాజిక న్యాయం అనే ఆశయం ఉన్నా కూడావారు రాజకీయంగా ముందుకు రావడం కష్టమే. అందువల్ల ఎంబీసీల రాజకీయ హక్కులు నిశ్శబ్దంగా అణిచివేయబడుతున్నాయని చెప్పవచ్చు. రాజకీయ శిక్షణ లేకపోవడం, మెంటార్షిప్ లేకపోవడం. కులవ్యవస్థలో తక్కువ స్థానం కారణంగా పార్టీల లోపల పోటీకి అవకాశాలు రావడంలేదు. ఎంబీసీలు సమష్టిగా ఒకదిగువ లేకపోవడం, విభిన్నత వల్ల రాజకీయంగా సమీకృత ఒత్తిడి తక్కువ. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను %ూ, దీ, జ, ణ% కేటగిరీలుగా విభజించి ప్రతి వర్గానికి తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే యోచనతో ఉంది. ఇది సూత్రప్రాయంగా మంచిదే అయినా, అమలులో స్పష్టత లేకపోతే అదే పాత పరిస్థితి కొనసాగుతుంది. ప్రత్యేకంగా ఎంబీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి. ఎంబీసీ అభ్యర్థులకు ఎన్నికల ఖర్చులపై ప్రోత్సాహక నిధులు ఇవ్వాలి . యువతకు నాయకత్వ శిక్షణ, ప్రజాస్వామ్య అవగాహనపైశిక్షణశిబిరాలునిర్వహించాలి. ప్రభుత్వ, రాజకీయ పార్టీలు ఎంబీసీలకు బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి.

ప్రజాస్వామ్యంలో ఓటు ఓ హక్కు. కానీ ఆ హక్కు ద్వారా మార్పు రావాలంటే ప్రాతినిధ్యం అవసరం. ఓటు వేసే హక్కు ఒకటి అయితే, నోటు తీయగలిగే, నిర్ణయాలు తీసుకోగలిగే స్థాయికి చేరుకోవడం మరో ముఖ్యమైన అంశం. నేటి సామాజిక రాజకీయ ప్రజాస్వామ్యంలో బీసీలు, ముఖ్యంగా ఎంబీసీల విషయంలో అత్యంత కీలకం. బీసీలకు 42% జనాభా ఉన్నా, ఆ మొత్తానికి సరిపోయే రాజకీయ ప్రాతినిధ్యం లేదు. ఓటు వేయడంలో ముందు వరుసలో ఉన్నా, శాసనసభల్లో, శాసన మండలిలో, పార్లమెంటులో వారికి చోటు ఉండకపోవడం అన్యాయమే. అసలు ఓటు ఇచ్చే సామర్థ్యం ఉన్నవాళ్లే, ఆ ఓటు ప్రభావాన్ని సమర్థవంతంగా వాడుకునే స్థాయికి రావాలంటే నాయకత్వ ప్రాతినిధ్యం తప్పనిసరి. 42% రిజర్వేషన్ అంటే కేవలం బీసీలకు ఓటు బ్యాంక్గా చూపించడమే కాదు. ఆలోపల ఉన్న వర్గాలైన %ూ, దీ, జ, ణ% గ్రూపులకు స్పష్టమైన పాలిటికల్ వాయిస్ రావాలి. ముఖ్యంగా ఎంబీసీ (మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్) వర్గాలకు కనీసం 20% ప్రాతినిధ్యం రాజకీయ స్థాయిలో కలిగినప్పుడే ఆ రిజర్వేషన్ సార్థకమవుతుంది. లేకపోతే ఇది మరో "గణాంకాల న్యాయం %–% వాస్తవ దోపిడీ"గానే మిగిలిపోతుంది. ప్రతినిధిత్వం లేకపోతే వారి సమస్యలు ఎవరూ వినరు. ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉండవచ్చు. కానీ పాలసీలు రూపొందించే స్థాయి–ంలో, శాసనాలు మంజూరు చేసే స్థాయిలో ఎంబీసీ వర్గాలు లేకపోతే, వారి బతుకుల్లో అసలు మార్పు ఎలా వస్తుంది? ప్రజాస్వామ్యంలో మార్పు కేవలం ఓటుతో రాదు. మార్పు ఆ ఓటు దిశను నిర్ణయించే నాయకత్వం ద్వారా వస్తుంది. ఆ నాయకత్వం లోయలకు, శ్రేణులకు పరిమితం కాకుండా, సమాజంలోని అన్ని వర్గాలకు పరస్పర న్యాయంగా ఉండాలి. ముఖ్యంగా ఎంబీసీలకు రాజకీయ శక్తి సాధించేందుకు పార్టీలు సరైన అవకాశాలు ఇవ్వాలి. ప్రజాస్వామ్యంలో "ఓటు"ను ఆశించే ప్రతీ పార్టీ, "ప్రాతినిధ్యం"నూ హామీ ఇవ్వాలి. అభ్యర్థులను ఎంపిక చేసే సమయంలో, మంత్రి పదవులు కేటాయించే సమయంలో, పాలసీ నిర్ణయాలలో భాగస్వామ్యం కల్పించే సమయంలో ఎంబీసీ వర్గాలు పక్కన పడేయడాన్ని ఆపాలి. అప్పుడే ప్రజాస్వామ్య విలువలు బలపడతాయి. నేటి తరానికి నాయకత్వాన్ని పెంపొందించే శిక్షణలూ, అవకాశాలూ ఇవ్వాలి. బీసీ విద్యార్థులు, యువత రాజకీయాలలోకి రావాలనే ఆసక్తి చూపేలా చేయాలి. ప్రాథమిక స్థాయిలో నుంచే వారిని ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దే విధంగా ప్రభుత్వం, రాజకీయ పార్టీలు పనిచేయాలి. ప్రతినిధిత్వమే న్యాయానికి బీజం. నాయకత్వమే సమానత్వానికి మార్గం. అది ఎంబీసీలలోనూ వికసించాలంటే ఇప్పుడే చర్యలు అవసరం. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యాన్ని మనం చూడగలుగుతాం.

# బిజినెస్

## “ఇండియన్ ఐకానిక్ మార్కెట్ అనలిస్ట్ 2025”గా సత్య సంతోష్

హైదరాబాద్, ౨ ప్రఖ్యాత మార్కెట్ విశ్లేషకుడు మరియు సంపద సలహాదారు, జి కేపిటల్ వ్యవస్థాపకుడు శ్రీ సత్య సంతోష్, గత 12 సంవత్సరాలుగా ఆర్థిక మార్కెట్లు మరియు పెట్టుబడిదారుల సాధికారతకు చేసిన అసాధారణ కృషికి ప్రతిష్టాత్మకమైన “ఇండియన్ ఐకానిక్ మార్కెట్ అనలిస్ట్ 2025” బిరుదును అందుకున్నారు.
ప్రముఖ తెలుగు నటి శ్రీమతి కావ్య థాపర్ ముంబైలో నిర్వహించిన ప్రముఖ ఆర్థిక వేదికలో ఈ అవార్డును ప్రదానం చేశారు, మార్కెట్ విశ్లేషణ, వ్యూహాత్మక సంపద నిర్వహణ మరియు ఆర్థిక విద్యలో తన నిరూపితమైన నైపుణ్యానికి సంతోష్ గౌరవం పొందారు.
సంవత్సరాలుగా, అల్లకల్లోల సమయాల్లో కూడా, స్థిరమైన సంపద సృష్టి వైపు వేలాది మంది పెట్టుబడిదారులను - వ్యక్తుల నుండి వ్యాపారాల వరకు - ఆయన మార్గనిర్దేశం చేశారు. 2022 ప్రపంచ మాంద్యం, మార్కెట్ డైనమిక్స్‌లో మార్పులు మరియు బంగారం ధరల ధోరణులు వంటి కీలక ఆర్థిక సంఘటనల యొక్క ఖచ్చితమైన మరియు సకాలంలో విశ్లేషణలకు ఆయన ప్రత్యేకించి ప్రసిద్ధి చెందారు.




“ఈ అవార్డు నా క్లయింట్ల నిరంతర విశ్వాసాన్ని మరియు నిజ సమయ అనుభవంతో కృషిని ప్రతిబింబిస్తుంది. ప్రజలు తెలివిగా మరియు నమ్మకంగా పెట్టుబడి పెట్టడంలో సహాయపడటానికి నేను అంకితభావంతో ఉన్నాను” అని గౌరవాన్ని అందుకుంటూ శ్రీ సంతోష్ అన్నారు.

### ఇన్‌సైట్‌తో పేటెంట్ వివాదాన్ని సన్ ఫార్మా పరిష్కరిం

సన్ ఫార్మా మరియు ఇన్సైట్ కార్పొరేషన్ మధ్య లెక్సెల్వి (డ్యూరుక్సోలిటినిబ్) సంబంధిత మేధోమరణ పేటెంట్ వివాదం పరిష్కరించబడింది. ఈ ఒప్పందం ప్రకారం, అమెరికాలో న్యూజెర్సీ జిల్లా కోర్టులో ఉన్న కేసును తొలగించేందుకు ఇరు కంపెనీలు అంగీకరించాయి. సన్‌కు అమెరికా లో నాన్-హెమటాలజీ-ఆంకాలజీ సూచనలకై డ్యూరుక్సోలిటినిబ్‌పై పరిమిత, అప్రత్యేక లైసెన్సు ఇన్సైట్ మంజూరు చేసింది. ఇందులో అలోపెసియా ఎరియేటా వంటి వ్యాధులు ఉన్నాయి. దీనికి బదులుగా, సన్ ఇన్సైట్‌కు ముందస్తు చెల్లింపుతో పాటు రాయల్టీ చెల్లింపులు చేయనుంది. ఒప్పందంలోని ఇతర నిబంధనలు రహస్యంగా ఉన్నాయి.

### భారత సిపిఐ ద్రవ్యోల్బణం 77 నెలల కనిష్ట స్థాయి

జూన్ 2025లో భారతదేశపు వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ) ద్రవ్యోల్బణం 2.10%కి తగ్గి 77 నెలల కనిష్ట స్థాయికి చేరింది. మే నెలలో ఇది 2.82%, జూన్ 2024లో 5.08% ఉండింది. ఈ తగ్గుదల ప్రధానంగా కూరగాయలు, పప్పులు, మసాలా పదార్థాలు వంటి ఆహార వస్తువుల ధరల తగ్గుదల వలన జరిగింది. అయితే, మే తో పోలిస్తే జూన్‌లో దిగుమతి ద్రవ్యోల్బణం పెరిగింది, ముఖ్యంగా బంగారం, వెండి ధరల పెరుగుదల దీనికి కారణం. దాంతో,సిపిఐలో దిగుమతి ద్రవ్యోల్బణం వాటా 71%కి చేరింది. ట్రేడ్ టారిఫ్‌లు స్థానిక ధరలపై ప్రభావం చూపుతున్నాయి. బట్టలు, ఎలక్ట్రానిక్ వస్తువులు వంటి విభాగాలపై అధిక ప్రభావం పడే అవకాశం ఉంది. రాష్ట్రాల మధ్య ధరల సమతుల్యత పెరుగుతోందని స్పష్టంగా గుర్తించబడింది. ద్రవ్యోల్బణ పరిస్థితి నియంత్రణలో ఉండటంతో, త్వరలో 25 బేసిస్ పాయింట్ల వడ్డీ రేటు తగ్గుదల సంభవించవచ్చని అంచనా.

### యాక్సిస్ బ్యాంక్ ఆవిష్కరణ-ఆధారిత క్యూ1 ఫలితాలు

2025 జూన్ 30తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి ఫలితాలను ప్రకటించిన యాక్సిస్ బ్యాంక్, డిజిటల్ బ్యాంకింగ్, భాగస్వామ్యాలు, సామాజిక ప్రభావం రంగాల్లో కీలక ప్రగతిని సాధించింది. ఫ్లిప్‌కార్ట్ గ్రూప్, రుపే తో కలిసి యుపిఐ వినియోగదారుల కోసం కొత్త కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు, బోట్ మరియు మాస్టర్ కార్డ్ తో వేరబుల్ పేమెంట్స్ పరిష్కారం అందించింది. ఫార్చ్యూన్ 500 కంపెనీ కోసం ఎన్ బిబిఎల్ భారత్ కనెక్ట్ ప్లాట్‌ఫారంలో మొదటి బి2బి కలెక్షన్ సొల్యూషన్ అమలు చేసింది. ‘ఇన్-ఆప్ మొబైల్ ఓటీపీ’ ఫీచర్‌తో ఫ్రాడ్ రిస్క్ తగ్గించడంలో ముందడుగు వేసింది. భారత సైన్యం, %జూజ%తో కలిసి ప్రాజెక్ట్ నామన్, వృద్ధులకు ఆరోగ్య సంరక్షణ సేవల కోసం అంతరా సీనియర్ కేర్ తో సిల్వర్ లైనింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. నవి ముంబైలో స్పోర్ట్స్ సెంటర్ ఏర్పాటు కోసం లక్ష్య షూటింగ్ క్లబ్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. బ్యాంక్‌కు ఈ త్రైమాసికంలో పలు జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు లభించాయి. సిఇఒ అమితాబ్ చౌదరి ప్రకారం, ఆర్థిక సంవత్సరం 26లో బ్యాంక్ పరిశ్రమ కంటే వేగంగా అభివృద్ధి చెందేందుకు యాక్సిస్ సిద్ధంగా ఉందని తెలిపారు.

### ఓరియంట్ కేబుల్స్ రూ.700కోట్ల ఐపిఓకు సెబీకి దరఖాస్తు

నెట్‌వర్కింగ్ కేబుల్స్ మరియు ప్యాసివ్ నెట్‌వర్కింగ్ పరికరాల తయారీ సంస్థ అయిన ఓరియంట్ కేబుల్స్ (ఇండియా) లిమిటెడ్ రూ. 700 కోట్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఓ) కోసం సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. ఇందులో రూ. 320 కోట్ల విలువైన తాజా షేర్ల జారీతో పాటు, రూ. 380 కోట్ల విలువైన షేర్లను సెల్లింగ్ షేర్‌హోల్డర్లు విక్రయించనున్నారు. సమీకరించిన నిధులను ఉత్పత్తి యూనిట్ విస్తరణ, రుణాల చెల్లింపు మరియు ఇతర సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనున్నారు.

### టాటా న్యూ-హెచ్‌డిఎఫ్‌సి కార్డుకు స్పాటిఫై ఆఫర్

టాటా డిజిటల్ తమ టాటా న్యూ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ హోల్డర్లకు ప్రత్యేక ఆఫర్‌ను అందించింది. స్పాటిఫైతో భాగస్వామ్యంలో, జూలై 16 నుండి న్యూకార్డ్ వినియోగదారులు నాలుగు నెలల పాటు స్పాటిఫై ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌ను ఉచితంగా పొందవచ్చు. కార్డుదారులు స్పాట్‌ఫై వెబ్‌సైట్ లేదా యాప్‌లో ప్రత్యేక కోడ్‌ను రిడీమ్ చేసి, తమ కార్డ్ వివరాలు నమోదు చేసి ఆఫర్‌ను యాక్టివేట్ చేసుకోవాలి. నాలుగు నెలల అనంతరం యూజర్లు స్వచ్ఛందంగా విరమించకపోతే సబ్‌స్క్రిప్షన్ ఆటోమేటిక్‌గా రెన్యూ అవుతుంది. యాడ్-రహిత స్ట్రీమింగ్, ఆఫ్‌లైన్ మ్యూజిక్, రేడియో, లిసనింగ్ పార్టీస్, ఆర్టిస్ట్ ఈవెంట్లు వంటి ప్రత్యేకతలతో స్పాటిఫై ప్రీమియం వినియోగదారులకు మరింత సమృద్ధ అనుభవాన్ని అందిస్తుంది. ఇది భారత్‌లో స్పాటిఫైకి తొలి క్రెడిట్ కార్డ్ భాగస్వామ్యంగా నిలిచింది.

### టీసీఎస్-ఎంఐటీ సమీక్ష: ఏఐ మానవ భాగస్వామ్యం

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మరియు ఎంఐటీ స్లోఆన్ మేనేజ్‌మెంట్ రివ్యూ సంయుక్తంగా ఆవిష్కరించిన కొత్త రీసెర్చ్ సిరీస్, ఆరు కీలక పరిశ్రమలలో జనరేటివ్ మరియు ప్రెడిక్టివ్ ఏఐ ఆధారిత పరిష్కారాల వల్ల వ్యాపారాల్లో తెచ్చే మానవ-ఏఐ భాగస్వామ్య మార్పులపై దృష్టి పెట్టింది. ఈ అధ్యయనం ద్వారా ఏఐ రోల్ సలహాదారుడిగా కాకుండా వ్యూహాత్మక ఆర్కిటెక్టుగా మారుతోందని వెల్లడించింది. వాల్‌మార్ట్, మాస్టర్‌కార్డ్, మెటా వంటి దిగ్గజ సంస్థల అనుభవాలను ప్రస్తావించిన ఈ అధ్యయనం, డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడంలో, ఉద్యోగ నైపుణ్యాలు అభివృద్ధి చేయడంలో ఐసీఏలు (ఇంటెలిజెంట్ కో-ఆర్కిటెక్చర్‌లు) ఎలా సహాయపడతాయో వివరించింది. టీసీఎస్ యొక్క విజ్డమ్ నెక్స్ట్™2.0 ద్వారా ఈ మార్పులకు తోడ్పడుతూ, వ్యాపారాలకు నిర్దిష్ట లక్ష్యాలపైనే , స్మార్ట్, జవాబుదారీతనంతో కూడిన నిర్ణయాలపై దృష్టి పెట్టే దిశగా మార్గనిర్దేశనం చేస్తోంది.

### ఎమ్క్యూర్, సనోఫీ డయాబెటిస్ ఔషధ పంపిణీలో చేరారు

ఎమ్క్యూర్ ఫార్మాస్యూటికల్స్ మరియు సనోఫీ ఇండియా భారతదేశం అంతటా సనోఫీ యొక్క నోటి యాంటీ-డయాబెటిక్ ఔషధాలను పంపిణీ చేయడానికి మరియు ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేక భాగస్వామ్యంలోకి ప్రవేశించాయి, వీటిలో ప్రముఖ బ్రాండ్లు అమరిల్ మరియు సెటాపిన్ ఉన్నాయి. సనోఫీ తయారీ హక్కులను నిలుపుకోగా, ఈ మందులకు ప్రాప్యతను విస్తరించడానికి ఎమ్క్యూర్ దాని విస్తృత పంపిణీ నెట్‌వర్క్‌ను ఉపయోగించుకుంటుంది. ఈ ఒప్పందంలో ఎటువంటి ఉద్యోగి బదిలీలు ఉండవు. దేశవ్యాప్తంగా డయాబెటిస్ సంరక్షణను మెరుగుపరచడం ఈ సహకారం లక్ష్యం, ముఖ్యంగా 100 మిలియన్లకు పైగా భారతీయులు టైప్ 2 డయాబెటిస్‌తో నివసిస్తున్నారు, చాలామంది అనియంత్రిత రక్తంలో చక్కెరతో బాధపడుతున్నారు. రెండు కంపెనీలు ఈ భాగస్వామ్యాన్ని రోగులకు చేరువ కావడానికి మరియు ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడానికి ఒక వ్యూహాత్మక అడుగుగా చూస్తున్నాయి.

## బ్యాంక్ షేర్లలో అమ్మకాలు..



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలతో ఈ వారాంతాన్ని ముగించాయి. ముఖ్యంగా ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. త్రైమాసిక ఫలితాల్లో యాక్సిస్ బ్యాంక్ నికర లాభం క్షీణించడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను కిందకు లాగాయి. దీనికితోడు బలహీన త్రైమాసిక ఫలితాలు, అంతర్జాతీయ అనిశ్చితులు కూడా సూచీలపై ప్రభావం చూపాయి. దీంతో సెన్సెక్స్ 500 పాయింట్ల మేర పతనం కాగా.. నిఫ్టీ కీలకమైన 25వేల స్థాయిని కోల్పోయింది. సెన్సెక్స్ ఉదయం 82,193.62 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,259.24) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. క్రమంగా భారీ నష్టాల్లోకి వెళ్లింది. ఇంట్రాడేలో 650 పాయింట్ల నష్టంతో ఓ దశలో 81,608.13 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 501.51 పాయింట్ల నష్టంతో 81,757.73 వద్ద ముగిసింది. నిఫ్టీ 143.05 పాయింట్ల నష్టంతో 24,968.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.16గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో యాక్సిస్ బ్యాంక్, బీఈఎల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70.16 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,355 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మే, జూన్ నెలల్లో మన మార్కెట్లకు దన్నుగా నిలిచిన విదేశీ సంస్థాగత మదుపర్లు జులైలో సెల్లర్లుగా నిలవడం సూచీలపై ప్రతికూల ప్రభావం చూపింది. మే నెలలో రూ.19,860 కోట్లు, జూన్‌లో రూ.14,590 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను కొనుగోలు చేసిన ఎఫ్ఐఐలు.. జులైలో మాత్రం ఇప్పటి వరకు నికరంగా రూ.2660 కోట్ల షేర్ల విక్రయాలు జరిపారు. ఇది ఫైనాన్షియల్ స్టాక్స్‌పై ప్రభావం చూపింది. ఇంట్రాడేలో 6 శాతం మేర నష్టపోయిన యాక్సిస్ బ్యాంక్ షేరు చివరికి బీఎస్‌ఈలో 5.24 శాతం నష్టంతో 1099 వద్ద ముగిసింది. యాక్సిస్ బ్యాంక్ ఎఫెక్ట్.. ఇతర బ్యాంకులైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లపైనా పడింది.

## జీ తెలుగు బోనాల సంబురం ‘బ్లాక్బస్టర్ బోనాలు’




హైదరాబాద్ :వినోదభరితమైన కంటెంట్తో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న ఛానల్ జీ తెలుగు. ఆసక్తికరమైన మలుపులతో సాగుతున్న సీరియల్తో పాటు సరికొత్త కాన్సెప్టతో నాన్ ఫిక్షన్ షోలతోనూ ప్రేక్షకులకు వినోదాన్ని అందిస్తోంది. ప్రత్యేక సందర్భాలను మరింత ప్రత్యేకంగా మలిచేందుకు ఎప్పుడూ ముందుండే జీ తెలుగు బోనాల సందర్భంగా మరో ప్రత్యేక కార్యక్రమంతో మీ ముందుకు రానుంది. తెలంగాణ బోనాల సందర్భంగా జీ తెలుగు ప్రత్యేక కార్యక్రమం ‘బ్లాక్బస్టర్ బోనాలు’జూలై20న ఆదివారం సాయంత్రం 6 గంటలకు,
జీ తెలుగు నటీనటుల ఆటపాటలు, అల్లరితో సందడిగా సాగిన ఈ కార్యక్రమానికి యాంకర్ రవి, వర్షిణి వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్నారు. సంప్రదాయం, సంస్కృతి మేళవింపుతో ఘనంగా జరిగే ఈ కార్యక్రమంలో కళాకారుల ప్రదర్శనలు, హాస్య సన్నివేశాలు, వినోదాత్మక స్కిట్‌లు, మధురమైన పాటలతోపాటు మరెన్నో వినోదం పంచే కార్యక్రమాలతో ఆకట్టుకోనున్నారు.
జీ తెలుగులో ప్రసారమయ్యే మధ్యాహ్నం, ప్రైమ్‌టైమ్ సీరియల్స్ నటీనటులు హీరో శ్రీకాంత్ - నటి రోజా నాయకత్వంలోరెండు టీమ్లుగా ఏర్పడి పోటీపడనున్నారు. ఈ కార్యక్రమంలో జీ తెలుగు నటీనటులతోపాటు జోగిని శ్యామల దేవత ఎల్లమ్మ కథను హృదయాలకు హత్తుకునేలా ఆవిష్కరించనున్నారు.

## లివింగ్ రూమ్‌లకు థామ్సన్ సూపర్-ఛార్జ్




హైదరాబాద్ : భారతదేశంలో స్మార్ట్ లివింగ్‌కు మరింతగా తోడ్పాటును అందిస్తూ ఫ్రాన్స్ యొక్క ఐకానిక్ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం థామ్సన్, ఇప్పుడు గతంలో కంటే పెద్దదిగా, ప్రకాశవంతంగా 65” మరియు 75” లలో తమ అద్భుతమైన కొత్త మినీ ఎల్ఈడి టీవీ సిరీస్‌ను విడుదల చేసింది. భారతదేశం చూసే, ఆడే మరియు వినే విధానాన్ని మార్చడానికి థామ్సన్ సిద్ధంగా ఉంది.
ప్రీమియం మెటాలిక్ బాడీ డిజైన్‌లో తీర్చిదిద్దబడిన ఈ టీవీ, సౌందర్యాన్ని మన్నికతో మిళితం చేసి, ఆధునిక జీవన స్థలం యొక్క శైలిని పెంచుతుంది. ఈ కొత్త మినీ ఎల్ఈడి టీవీలు జూలై 17, 2025 నుండి భారతదేశపు స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్ కార్ట్ లో ప్రత్యేకంగా అందుబాటులో ఉన్నాయి. ఇవి వరుసగా రూ. 61,999 %ు% రూ. 95,999 ధరలతో అందుబాటులో ఉన్నాయి.
“మేము కేవలం టీవీలను విడుదల చేయటం లేదు. భారతీయ లివింగ్ రూమ్‌ల భవిష్యత్తును కూడా ప్రారంభిస్తున్నాము” అని భారతదేశంలో థామ్సన్ ప్రత్యేక లైసెన్స్ పొందిన ఎస్ పిపిఎల్ సీఈఓ అవనీత్ సింగ్ మార్వా అన్నారు. “మా కొత్త మినీ ఎల్ఈడి శ్రేణి డాల్బీ విజన్, హెచ్ డి ఆర్ 10, హెచ్ ఎల్ జి , రిఫ్రెష్ రేట్ 122 హెర్ట్జ్ , 108 వాట్ల అవుట్‌పుట్‌తో డాల్బీ అట్మాస్-ఆధారిత ఆడియో, 6 స్పీకర్లతో పాటు తాజా 5.0 గూగుల్ టీవీ అనుభవం వంటి ప్రపంచవ్యాప్త డిస్‌ప్లే టెక్నాలజీని సగర్వంగా భారతదేశంలో తయారు చేసింది” అని అన్నారు.

## విలీనమైన కనెక్ట్ ఇండియా-ఫార్మ్ లాజిస్టిక్స్ విభాగం




బెంగళూరు - కనెక్ట్ ఇండియా, ఆవిష్కార్ క్యాపిటల్ మద్దతుతో నడిచే కంపెనీ, బెంగళూరుకు చెందిన అగ్రి-ప్లాట్‌ఫారమ్ ఫార్మ్ లాజిస్టిక్స్ విభాగంతో విలీనం కావడంతో ‘భారత్ సప్లై’ అనే కొత్త సంస్థ రూపుదిద్దుకుంది. ఈ సంస్థ మెట్రోయేతర మరియు గ్రామీణ మార్కెట్లపై దృష్టి సారిస్తూ, భారతదేశపు అతిపెద్ద లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌గా ఎదుగుతోంది. ఇప్పటికే 5,000 మంది స్థానిక శ్రామిక శక్తిని సమకూర్చిన భారత్ సప్లై, 230 జిల్లాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ, దేశంలోని సుమారు మూడింట ఒక వంతు గ్రామాలైన 200,000 గ్రామాలను చేరుతోంది.
మెట్రోపాలిటన్ నగరాలు మరియు పట్టణాలకు మించిన మార్కెట్లపై ప్రత్యేక దృష్టితో, భారత్ సప్లై భారతదేశపు అతిపెద్ద టెక్నాలజీ ఆధారిత డిస్ట్రిబ్యూషన్ ప్లాట్‌ఫారంగా ఆవిర్భవించింది. ప్రస్తుతం ఇది 17 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ, మెట్రోలకు మించి సేవల పరంగా వెనుకబడిన ప్రాంతాలపై అధిక ప్రాధాన్యతనిస్తుంది. “ఈ వ్యూహాత్మక విలీనం భారతదేశంలో లోతైన ఉనికిని కలిగి, విస్తరించగల మరియు ప్రభావవంతమైన వ్యాపారాలను అభివృద్ధి చేయాలన్న మా దృష్టికి అనుగుణంగా సాగుతోంది,” అని మిస్టర్ వినీత్ రాయ్, వ్యవస్థాపకుడు మరియు ఛైర్మన్, అవిష్కార్ గ్రూప్ తెలిపారు. “భారత్ సప్లై ద్వారా మేము లాజిస్టిక్స్ మౌలిక సదు-పాయాలను మాత్రమే కాదు, ఆర్థిక చేరికను కూడా విస్తరిస్తున్నాము” అని ఆయన పేర్కొన్నారు.

## దేవరపల్లి పీహెచ్‌సీకి పరమేశు బయోటెక్రూ 50 లక్షల విరాళం

గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే దిశగా దేవరపల్లికి చెందిన పరమేశు బయోటెక్ లిమిటెడ్ సంస్థ తమ కమ్యూనిటీ వెల్ఫేర్ కార్యక్రమాల కింద దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం (పీహెచ్‌సీ) కొత్త భవనాన్ని నిర్మించాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించింది. తూర్పు గోదావరి జిల్లాలోని గోపాలపురం నియోజకవర్గంలో ప్రస్తుతం క్షీణ దశలో ఉన్న పీహెచ్‌సీకి పక్కనే కొత్త కేంద్రం నిర్మించబడుతుంది.
ఎంఎల్ఏ శ్రీ మద్దిపాటి వెంకటరాజుగారి సూచన మేరకు, అలాగే కంపెనీ ఫ్యాక్టరీ ఉన్న దేవరపల్లి గ్రామస్తుల విజ్ఞప్తుల మేరకు ఈ కార్యక్రమం చేపట్టబడింది. మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవల తక్షణ ఆవశ్యకతను గుర్తించి, ఎక్స్‌టెన్షన్ భవన నిర్మాణానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద రూ. 50 లక్షల విరాళాన్ని కంపెనీ ప్రతిపాదించింది.
మొక్కజొన్నల ఆధారిత స్పెషాలిటీ ప్రోడక్టులను ఉత్పత్తి చేసే అగ్రగామి సంస్థ పరమేశు బయోటెక్ లిమిటెడ్ దేశ, విదేశాల్లో కార్యకలాపాలు సాగిస్తోంది. ప్రాంతీయంగా విద్య, ఆరోగ్య సంరక్షణ, గ్రామీణాభివృద్ధి తదితర అంశాల్లో సీఎస్ఆర్ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. 2025 మార్చిలో ఆంధ్రప్రదేశ్‌వ్యాప్తంగా విద్యా కార్యక్రమాలకు తోడ్పడేలా స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్‌కి రూ. 50 లక్షల విరాళం అందించింది. గతంలో చేసిన వాటితో పాటు ప్రస్తుతం తలపెట్టిన హెల్త్‌కేర్ కార్యక్రమం అనేది సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి సాధనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పి 4 విజన్‌కి అనుగుణంగా ఉంటుంది.

## 15 ఏళ్లు పూర్తి చేసుకున్న ఫ్రీడమ్ ట్రీ



బెంగళూరు- విసి-మద్దతుగల డి2సి దిగ్గజాలు మరియుహై-డెసిబెల్ సెలబ్రిటీ ప్రచారాల ఆధిపత్యంలో, పూర్తిగాస్వయం-నిధులతో మిగిలిపోయిన భారతీయ ఎంఎస్ఎంఈ ఫ్రీడమ్ ట్రీ - డిజైన్ ఆవిష్కరణ మరియు భావోద్వేగ రిటైల్ యొక్కశక్తివంతమైన 15 సంవత్సరాల ప్రయాణాన్ని జరుపుకుంటుంది.
వ్యవస్థాపకురాలు మరియు డిజైన్ హెడ్ లతికా ఖోస్లా మాట్లాడుతూ “మేము ఎప్పుడూ కేవలం ఉత్పత్తి బ్రాండ్‌గా ఉండాలని కోరుకోలేదు. మేము ఒక అనుభూతిగా ఉండాలని కోరుకున్నాము - ప్రజలజీవితాల్లో ఆనందం, జ్ఞాపకశక్తి లేదా నోస్టాల్జియా యొక్క క్షణం” అని అన్నారు.
అనేక బ్రాండ్లు హైపర్-గ్రోత్‌ను వెంబడిస్తున్న సమయంలో, ఫ్రీడమ్‌ట్రీ వర్గాలలో స్థిరంగా స్కేల్ చేయబడింది. రెండేళ్ల క్రితంప్రారంభించబడిన దాని దుస్తుల విభాగం, ఇప్పటికే 100% సంవత్సరానికి వృద్ధిని సాధిస్తోంది - ఇది బ్రాండ్ యొక్క బలమైనక్రాస్-కేటగిరీ విధేయతకు నిదర్శనం. వాస్తవానికి, అది గృహాలంకరణ, ఫ్యాషన్ లేదా ఫర్నిచర్ అయినా.60% మందిఫ్రీడమ్ ట్రీ కస్టమర్లు ఒకటి కంటే ఎక్కువ వర్గాలలో పదే పదే కొనుగోళ్లుచేస్తారు, అన్నారు.
“ఇతరులు ప్రకటన ఖర్చులు మరియు ఇన్‌ఫ్లుయెన్సర్ సహకారాలద్వారా విస్తరిస్తుండగా, మేము సంబంధాల ద్వారా పెరుగుతాము - మా కస్టమర్‌లు, మా డిజైన్ బృందాలు మరియు మా నగరాలతో”అని బిజినెస్ హెడ్ రిషబ్ ఖోస్లా చెప్పారు. “

### వెదాంతాపై బోఫా విశ్వాసం కొనసాగుతోంది

వెదాంతా గ్రూపుపై అమెరికన్ షార్ట్ సెలర్ ఆరోపణలు చేసినా, వెదాంతా రిసోర్సెస్ యొక్క రుణ భారం తగ్గిపోవడం, తక్కువ వడ్డీ రేట్లు, డివిడెండ్‌పై ఆధారత తగ్గడం వంటి అంశాల నేపథ్యంలో బ్యాంక్ ఆఫ్ అమెరికా (బోఫా) సంస్థ వెదాంతాపై సానుకూల అభిప్రాయాన్ని కొనసాగిస్తోంది. ఆర్థిక సంవత్సరం 25 నాటికి హోల్డింగ్ కంపెనీ రుణం డాలర్లు 5.3 బిలియన్లకు తగ్గగా, ఆర్థిక సంవత్సరం 26లో రుణ చెల్లింపు అవసరాలు కూడా డాలర్లు1.1 బిలియన్లకు పడిపోవనున్నాయి. వెదాంతా లిమిటెడ్ నుంచి వచ్చే ఫ్రీ క్యాష్‌ఫ్లో పెరగడం, అల్యుమినియం, సిల్వర్ ధరల పెరుగుదల వల్ల ఇబిఐటిడిఎ డాలర్లు 5.5 బిలియన్లకు పెరగనున్నట్లు బోఫా అంచనా వేస్తోంది. ఈ ఆధారంగా వెదాంతా రిసోర్సెస్ బాండ్ల యీల్డ్ కర్వ్ ఇతర ఉత్పత్తుల కన్నా ఆకర్షణీయంగా ఉందని బోఫా తెలిపింది.

### యూపీఐ పేనౌ లింకేజ్‌లో 13 బ్యాంకులు చేరిక

భారతదేశం-సింగపూర్ మధ్య యూపీఐ-పేనౌ రియల్ టైమ్ పేమెంట్ లింకేజీ సేవను మరింత విస్తరించేందుకు, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అంతర్జాతీయ విభాగం ఎన్ఐపిఎల్ 13 భారతీయ బ్యాంకులను ఈ సేవలో చేర్చింది. దీనితో మొత్తం 19 బ్యాంకులు ఇప్పుడు ఈ సేవలో భాగమయ్యాయి. జూలై 17, 2025 నుంచి ఇది అమల్లోకి రానుంది. తాజా అభివృద్ధితో భారతీయ డయాస్పోరాకు, ముఖ్యంగా సింగపూర్‌లోని వలస కార్మికులు, విద్యార్థులకు తక్కువ ఖర్చుతో, వేగవంతమైన, సురక్షిత డిజిటల్ రేమిటెన్స్ సౌకర్యం అందుతుంది. సేవలో భాగంగా, భారతీయులు యూపీఐ ఐడి ద్వారా డబ్బులు స్వీకరించగలరు, అలాగే సింగపూర్ వినియోగదారులకు మొబైల్ నెంబర్ లేదా వర్చువల్ పేమెంట్ అడ్రెస్ ద్వారా పంపగలుగుతారు.

### మహీంద్రా: పీఎం ధన్-ధాన్య కృషి యోజన విజయం



మహీంద్రా గ్రూప్ సీఈవో డాక్టర్ అనీష్ షా ప్రకారం, పీఎం ధన్-ధాన్య కృషి యోజన భారత వ్యవసాయాన్ని మట్టస్థాయిలో మార్చడానికి ఒక ధైర్యవంతమైన మరియు దూరదర్శి చర్య. 100 జిల్లాలపై లక్ష్యంగా పథకాల సమన్వయం ద్వారా ఇది గ్రామీణ సంక్షేమం, పంట వైవిధ్యం పెంపొందించి, సుస్థిర వ్యవసాయ పద్ధతుల అమలును వేగవంతం చేస్తుంది. మహీంద్రా వ్యవసాయ పరికరాలు, అగ్రి-టెక్, గ్రామీణ ఆర్థిక సహాయంతో రైతులకు ఉత్పాదకత పెంచడంలో, సుస్థిరత కలిగించడంలో సహకరిస్తుంది. ఇది వ్యవసాయ స్వావలంబన మరియు సమగ్ర గ్రామీణ అభివృద్ధికి ప్రధాన అడుగు.

### కల్పతరు క్యూ4 ప్రీ-సేల్స్ సర్జ్ 79%



కల్పతారు లిమిటెడ్ ఆర్థిక సంవత్సరం 25లో పూదల మరియు ఎంఎంఆర్ మార్కెట్లలో 41% యెలో యెలో పెరిగిన ₹4,531 కోట్ల ప్రీ-సేల్స్‌ను నమోదు చేసింది. క్యూ4 లో 79% పెరుగుదలతో ₹1,724 కోట్ల ప్రీ-సేల్స్ సాధించింది. కొత్తగా 7 ప్రాజెక్టులు లాంచ్ చేసిన కల్పతారు, 35 ప్రాజెక్టుల సమాహారం తో వ్యాపారాన్ని విస్తరించుకుంటోంది. ఆర్థిక సంవత్సరం 25లో ₹25 కోట్లు నికర లాభం సాధించి, గత ఏడాదిలోని నష్టాన్ని దాటింది. ఇది ఆస్తి-తక్కువ మోడల్, కస్టమర్ ఫోకస్ ద్వారా కంపెనీ వృద్ధికి దోహదపడింది.

### జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ విడుదల చేసింది సీహెచ్‌డీ వాటర్‌గార్డ్



జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ దక్షిణాదిలో తేమ, ఉప్పు, భారీ వర్షాలతో కలిగే నిర్మాణ హానుల సమస్యలకు టర్బో జెల్ టెక్నాలజీ ఆధారంగా సూపర్ ప్రీమియం ‘సీహెచ్‌డీ వాటర్‌గార్డ్’ సిమెంటును ఆవిష్కరించింది. ఇది తుప్పు నిరోధకత, తేమ నిరోధకత, మరియు అధిక మన్నికతో నిర్మాణ జీవితకాలాన్ని పెంచి, కాంక్రీటును మరింత పటిష్టంగా ఉంచుతుంది. ఈ ప్రత్యేక సిమెంట్ గృహ నిర్మాణాలు, సివిల్ ప్రాజెక్టులకు ఉత్తమ ఎంపికగా ఉంది మరియు స్థానిక హోమ్ బిల్డర్లు, కాంట్రాక్టర్లు, ఇంజినీర్లకు ఉపయోగపడుతుంది.

### వారీ రెన్యూవబుల్ నివేదికలు బలమైన క్యూ1 వృద్ధిని నమోదు

వారీ రెన్యూవబుల్ టెక్నాలజీస్ లిమిటెడ్. 2025-26 ఆర్థిక సంవత్సరంలో క్యూ1లో ₹603.19 కోట్ల ఆదాయం మరియు ₹86.39 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది, ఇది గత సంవత్సరం సగటు కంటే 155% వృద్ధి. భారతదేశంలోని సౌర శక్తి రంగంలో తమ మార్కెట్ లీడర్షిప్‌ను బలపర్చుకుంటూ, పెద్ద ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తి చేయడంతో కంపెనీ ఆర్థికస్థితి పటిష్టమైంది. 3.15 జిడబ్ల్యుపి సౌర ఈపీసీ మరియు 40 మెగావాట్లం బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్టులు వారి ఆర్డర్ బుక్‌లో ఉన్నాయి. తద్వారా వారీ భారతదేశం శుభ్రమైన, సుస్థిర శక్తి మార్గంలో కీలక పాత్ర పోషిస్తోంది.

### హంటర్ 2 ట్రైలర్ రిలీజ్ - యాక్షన్, ఎమోషన్‌ల హై ఓల్టేజ్ డోస్




జూలై 24 నుండి అమేజాన్ ఎన్ఎక్స్ ప్లేయర్‌లో స్ట్రీమింగ్ కానున్న యాక్షన్ థ్రిల్లర్ వెబ్‌సిరీస్ హంటర్ 2 - టూటేగా నహీ టోడేగా ట్రైలర్‌ను ముంబయిలో అద్భుతంగా ఆవిష్కరించారు. సునీల్ షెట్టి, జాకీ ష్రాఫ్ లైఫ్ సైజ్ పోస్టర్‌ను చీల్చుతూ స్టేజ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఈ వేడుకలో టైగర్ ష్రాఫ్ సర్ప్రైజ్ గెస్ట్‌గా హాజరై అందరినీ ఆశ్చర్యపరిచారు. ఎమోషన్, యాక్షన్‌తో నిండి ఉన్న ఈ సీజన్‌లో విక్రమ్ పాత్రలో సునీల్ షెట్టి తిరిగి కనిపించగా, కొత్త విలన్‌గా ‘సేల్స్‌మెన్’గా జాకీ ష్రాఫ్ అదరగొట్టారు. యూడ్లీ ఫిల్మ్స్ నిర్మాణంలో ప్రిన్స్ ధిమాన్, అలోక్ బత్రా దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌ను ప్రేక్షకులు ఎన్ఎక్స్ ప్లేయర్ యాప్ ద్వారా ఉచితంగా వీక్షించవచ్చు.

### లార్సన్ & టూబ్రో ఫైనాన్స్ లాభాలు పెరిగిన తొలి త్రైమాసికం

లార్సన్ & టూబ్రో ఫైనాన్స్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి త్రైమాసికంలో (జూన్ 30, 2025 ముగిసిన త్రైమాసికం) రూ. 701 కోట్ల నికర లాభాలను నమోదు చేసింది. ఇది క్వార్టర్-ఆన్-క్వార్టర్ 10%, మరియు ఇయర్-ఆన్-ఇయర్ 2% వృద్ధిని సూచిస్తోంది. ఇదే సమయంలో సంస్థ మొదటిసారి రూ. 1,02,314 కోట్ల గరిష్ట సమిష్టి బుక్‌ను సాధించింది. ఇందులో రిటైల్ బుక్ రూ. 99,816 కోట్లుగా ఉండగా, రిటైల్ డిస్‌బర్స్‌మెంట్ 18% వృద్ధితో రూ. 17,522 కోట్లుగా నమోదైంది. కంపెనీ స్వతంత్రంగా అభివృద్ధి చేసిన ‘ప్రాజెక్ట్ సైక్లోప్స్’ అనే ఏఐ ఆధారిత క్రెడిట్ అండర్‌రైటింగ్ టెక్నాలజీని ఎస్ఎంఈ ఫైనాన్స్‌లో ప్రవేశపెట్టింది. అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీలు ఎస్%ు%పి మరియు ఫిచ్ నుండి ‘బిబిబి-’ ఇన్వెస్ట్‌మెంట్ గ్రేడ్ క్రెడిట్ రేటింగ్ పొందినందున, గ్లోబల్ మార్కెట్‌లో నిధులు సమీకరించే అవకాశాలు పెరిగాయి.

### ప్రపంచంలో అత్యుత్తమ వినియోగదారుల బ్యాంకుగా ఎస్‌బీఐ

2025 సంవత్సరానికి గాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను (ఎస్‌బీఐ) గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ “ప్రపంచంలోనే అత్యుత్తమ కన్జూమర్ బ్యాంక్”గా ప్రకటించింది. వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచడమే తమ వృద్ధి వ్యూహానికి కేంద్ర బిందువుగా నిలుస్తుందని ఎస్‌బీఐ చైర్మన్ శ్రీ సీఎస్ శెట్టి తెలిపారు. 52 కోట్ల మందికిపైగా ఖాతాదారులకు దేశీయంగా మరియు అంతర్జాతీయంగా శ్రేష్ఠమైన సేవలు అందించడంలో ఎస్‌బీఐ చూపిన నిబద్ధతకు ఇది ప్రతిఫలంగా నిలిచింది. డిజిటల్ సేవల విస్తరణ, ప్రాంతీయ భాషల్లో వాయిస్ బ్యాంకింగ్, ఏఐ ఆధారిత పర్సనలైజ్డ్ సేవల మాదిరిగా ఎన్నో నవీకరణల ద్వారా ఎస్‌బీఐ వినియోగదారులకు సమ్మిళితమైన అనుభూతిని కలిగిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అక్టోబర్ 18న వాషింగ్టన్ డీసీలో అందించనున్నారు.

## విష' కుట్ర వెనుక ఉక్రెయిన్..?

**రష్యా సైనికులను వణికిస్తున్న నీళ్ల బాటిళ్లు..**

**న్యూఢిల్లీ :** ఉక్రెయిన్‌పై సుదీర్ఘకాలంగా పోరు సాగిస్తున్న రష్యన్ సైనికులకు కొత్త గుబులు పట్టుకుంది. ఇటీవల ఫ్రంట్ లైన్ లో ఉన్న నలుగురు సైనికులు తోటి సిబ్బంది కళ్లముందే కుప్పకూలి ప్రాణాలు కోల్పోయారు. విషం కలిపిన నీళ్లను తాగడం వల్లే వారు మృతి చెందినట్లు తెలిసింది. ఇదే నీళ్లు తాగిన చాలా మంది సిబ్బంది ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. రష్యా ఆక్రమిత దొనెట్స్క్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 'అవర్ వాటర్' పేరుతో ఉన్న ఈ నీళ్ల బాటిళ్లు మానవతా సాయం కింద ఈ ప్రాంతానికి వచ్చినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. క్రిమియాలోని సిమఫెరోపోల్ నుంచి వీటిని పంపించినట్లు గుర్తించారు. ఈ బాటిళ్లను ఎవరు పంపారు? ఫ్రంట్‌లైన్ జవాన్ల చేతికి ఎలా వచ్చాయి? వాటిలో ఎవరు విషం కలిపారన్న కోణంలో దర్యాప్తు జరుపుతున్నట్లు క్రెమ్లిన్ వర్గాలు వెల్లడించాయి. ఈ కుట్ర వెనుక ఉక్రెయిన్ హస్తం ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడం, సరకుల రవాణాకు అంతరాయం కలిగించాలనే ఉద్దేశంతోనే ఈ కోవర్ట్ ఆపరేషన్‌కు పాల్పడ్డారని రష్యన్ మిలిటరీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలను ఉక్రెయిన్ వర్గాలు ఖండిస్తున్నాయి. సైనికుల డ్రగ్స్ వినియోగాన్ని దాచిపెట్టేందుకే మాస్కో ఈ అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డాయి.

**ఉక్రెయిన్‌పై భారీ దాడులు**

ఇదిలా ఉండగా.. ఉక్రెయిన్‌పై రష్యా దాడుల తీవ్రతను మరింత పెంచింది. శుక్రవారం 500 కేజీల భారీ గ్లైడ్ బాంబును ప్రయోగించింది. ఈ ఘటనలో ఇద్దరు పౌరులు మృతిచెందగా.. కనీసం 25 మంది గాయపడ్డారు. 50 దుకాణాలు, 13 నివాస భవనాలు ధ్వంసమయ్యాయి. అంతకుముందు గురువారం మాస్కోను లక్ష్యంగా చేసుకుని కీవ్ 100కి పైగా డ్రోన్లను ప్రయోగించింది. వీటిని సమర్థంగా కూల్చేసినట్లు రష్యా



# అందరినీ మించి బీహార్‌కు ఇళ్లు ఇచ్చాం

**మోతిహారి బహిరంగ సభలో ప్రధాని మోడీ -వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు - ప్రపంచ ఆధిపత్యంలో తూర్పు దేశాల పార్టిషిపేషన్ పెరిగింది**

**ఇండియాలోనూ తూర్పు రాష్ట్రాల శకం నడుస్తోంది - పశ్చిమ బెంగాల్‌లో మహిళకు రక్షణ కరువు**

**తృణమూల్ కాంగ్రెస్ దోషులను రక్షిస్తోంది.. బెంగల్ పర్యటనలో మమత పై ప్రధాని మోడీ ఫైర్..**



**మోతిహారి:** బిహార్ సర్వతోముఖాభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మోతిహారిలో బుధవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడూతూ, వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తుండటం తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. న్యూజిలాండ్, సింగపూర్ దేశాల్లో ఉన్న జనాభాకు మించి బిహార్ ప్రజలకు ఇళ్లు ఇచ్చామని తెలిపారు.

'ఇది చంపారణ్ చారిత్రక గడ్డ. స్వాతంత్ర్య ఉద్యమంలో ఇక్కడి నుంచే గాంధీజీ ఒక కొత్త మార్గాన్ని నిర్దేశించారు. ఆ స్ఫూర్తితోనే ఇక్కడి నుంచి బిహార్‌కు సరికొత్త భవిష్యత్తును నిర్దేశించనున్నాం' అని మోదీ అన్నారు. ప్రపంచం వేగంగా 21వ శాతాబ్దంలోకి దూసుకు వెళ్తోందని, ఒకప్పుడు అధికారం పాశ్చాత్య దేశాల చేతుల్లోనే ఉండేదని, ప్రస్తుతం తూర్పు దేశాల ఆధిపత్యం, పార్టిషిపేషన్ పెరిగిందని చెప్పారు. తూర్పు దేశాలు వేగవంతమైన అభివృద్ధిని అందిపుచ్చుకున్నాయని తెలిపారు. గ్లోబల్ డవలప్‌మెంట్‌లో తూర్పు దేశాలు ఏవిధంగా అడ్వాన్స్ అవుతున్నాయో, ఇండియాలోనూ తూర్పు రాష్ట్రాల శకం నడుస్తోందని అన్నారు.



**3.5 కోట్ల మందికి బ్యాంక్ అకౌంట్లు**

బీహార్‌లో 3.5 కోట్ల మందికి పైగా మహిళలకు బ్యాంకు అకౌంట్లు కల్పించామని, గత 1.5 ఏళ్లలో రాష్ట్రంలోని 24,000కు పైగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు రూ.1000 కోట్లు సాయం అందించామని చెప్పారు. ప్రస్తుతం 20కి పైగా లక్‌పతి దీదీలు బిహార్‌లో ఉన్నారని అన్నారు.

**ముంబై తరహాలో పాట్నా**

రాబోయే రోజుల్లా పశ్చిమ భారతదేశంలో మోతిహారి పేరు మార-్మోగుతుందని, గురుగ్రామ్ తరహాలోనే గయలోనూ అవకాశాల కల్పన జరుగుతుందని, పుణె తరహాలో పాట్నాలోనూ పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని ప్రధాని చెప్పారు. సూరత్ లాగానే సంథాల్ పరగణ కూడా అభివృద్ధి జరుగుతుందన్నారు. జైపూర్ తరహాలో జల్‌పాయ్‌గురిలో టూరిజం అభివృద్ధి జరుగుతుందని, బెంగళూరులా బీర్‌భూమ్ ప్రగతి సాధిస్తుందని భరోసా ఇచ్చారు.

ప్రధాని తన పర్యనలో భాగంగా బిహార్‌లో రూ,7,200 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. పలు రైలు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. కాగా, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు అక్టోబర్-నవంబర్‌లో జరుగనున్నాయి. అయితే అధికారికంగా ఎన్నికల తేదీలను ఈసీ ప్రకటించాల్సి ఉంది. బీజేపీ, జేడీయూ, ఎల్‌జేపీ తిరిగి ఎన్డీయా కూటమిగా పోటీ చేస్తుండగా, ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు ఇండియా కూటమి భాగస్వాములుగా పోటీ చేస్తున్నాయి, 243 మంది సభ్యుల అసెంబ్లీలో ప్రస్తుతం ఎన్డీయేకు 131 మంది సభ్యులున్నాయి. బీజేపీకి 80, జేడీయూకు 45, హెచ్‌ఏఎం(ఎస్)కు నలుగురు సభ్యులు ఉన్నాయి. 12 మంది ఇండిపెండెంట్లు మద్దతిస్తున్నారు. విపక్ష ఇండియా కూటమికి 111 మంది సభ్యులుండగా, ఆర్జేడీకి 77 మంది, కాంగ్రెస్‌కు 19, సీపీఐ (ఎంఎల్)కు 111, సీపీఎంకు ఇద్దరు, సీపీఐకి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు.

అలాగే ప్రధానమంత్రి నరేంద్రమోడీ శుక్రవారం పశ్చిమ బెంగాల్‌లో పర్యటిస్తూ అధికార తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇటీవల కోల్‌కతా గ్యాంగ్‌రేప్‌ని ఉద్దేశిస్తూ, నిందితులను కాపాడేందుకు అధికార తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ప్రయత్నిస్తోంది, పశ్చిమ బెంగాల్ అభివృద్ధిని అడ్డుకుంటోందని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో రూ. 5,400 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడానికి ప్రధాని మోడీ ఆ రాష్ట్రంలో పర్యటించారు. మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, క్లీన్ ఎనర్జీని పెంచే లక్ష్యంతో చమురు, గ్యాస్, విద్యుత్, రైల్, రోడ్డు ప్రాజెక్టులను ప్రారంభించారు.

దుర్గాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. "ఇక యువ వైద్యురాలు దారుణానికి(ఆర్జీకల్ మెడికల్ కాలేజ్ ఘటన) గురైనప్పుడు టీఎంసీ ప్రభుత్వం దోషులను రక్షించడంలో ఎలా పాలుపంచుకుందో మీరంతా చూశారు. మరో కాలేజీలో(కోల్‌కతా లా కాలేజ్ ఘటన) మరొక యువతిపై నేరం జరిగిన సంఘటన నుంచి ఇంకా దేశం కోలుకోలేదు. ఈ కేసుల్లో నిందితులకు టీఎంసీతో సంబంధాలు ఉన్నట్లు తేలింది" అని శాంతిభద్రతలు నిర్వహించడం, న్యాయం చేయడంలో టీఎంసీ విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని ఆరోపించారు.

ముర్షిదాబాద్ లాంటి అల్లర్లు పశ్చిమ బెంగాల్‌లోనే జరుగుతాయని, పోలీసులు ఏకపక్షంగా చర్యలు తీసుకుంటారని, రాష్ట్ర ప్రజల ప్రాణాలను ప్రభుత్వం కాపాడటం లేదని ప్రధాని ఆరోపించారు. టీఎంసీ వ్యాపారాల నుంచి డబ్బు దోచుకుంటుందని, రాష్ట్రంలో ఆర్థిక వృద్ధిని అడ్డుకుంటుందని విమర్శించారు. టీఎంసీ గుండా టాక్స్ విధిస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# పాకిస్తాన్ మీడియాకు అమెరికా షాక్

**ట్రంప్ పాకిస్థాన్ పర్యటన వార్తల్లో వాస్తవం లేదన్న వైట్ హౌస్ ఊహాగానాలు రాశాయని ఆగ్రహం**



**వాషంగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాకిస్థాన్‌లో పర్యటించనున్నట్లు పాకిస్థాన్ మీడియా గురువారం వార్తలు రాసుకొచ్చింది. దక్షిణాసియా పర్యటనలో భాగంగా ట్రంప్ సెప్టెంబర్ 18న ఇస్లామాబాద్‌లో పర్యటిస్తారని.. అనంతరం భారత్‌లో పర్యటిస్తారని కొన్ని పాక్ మీడియా ఛానళ్లు వార్తలు ప్రచారం చేశాయి. అంతేకాకుండా ఇంటర్‌నేషన్ మీడియా సంస్థలు కూడా ఊహాగానాలు వ్యక్తం చేసింది. ఆ వార్తలపై అమెరికా అధ్యక్షుడి భవనం వైట్‌హౌస్ స్పందించింది. పాకిస్థాన్‌లో ట్రంప్ పర్యటిస్తున్నట్లు వస్తున్న వార్తలను వైట్‌హౌస్ ఖండించింది. పాకిస్థాన్‌లో ట్రంప్ పర్యటన షెడ్యూల్ లేదని.. ఆ మీడియాలో ప్రసారం అవుతున్న వార్తలు అవాస్తవం అని కొట్టిపారేసింది. ప్రస్తుతానికైతే అలాంటి పర్యటన షెడ్యూల్ ఏదీ లేదని వైట్‌హౌస్ పేర్కొంది. ఇదిలా ఉంటే ట్రంప్ పర్యటన గురించి తమకు ఎటువంటి సమాచారం లేదని విదేశాంగ కార్యాలయ ప్రతినిధి షఫ్కత్ అలీ ఖాన్ కూడా తెలిపారు.

యుఎస్ వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మాట్లాడుతూ.. ట్రంప్ జూలై 25 నుంచి జూలై 29 వరకు స్కాట్లాండ్‌లో పర్యటించనున్నట్లు మీడియాకు వివరించారు. ఈ పర్యటనలో యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌తో ట్రంప్ వాణిజ్య చర్చలు జరుపుతారని లీవట్ పేర్కొన్నారు. టర్న్‌బెర్రీ, అబెర్డీన్‌ను ట్రంప్ సందర్శిస్తారని తెలిపింది. అమెరికా, -యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య మెరుగైన వాణిజ్య ఒప్పందం కోసమే ట్రంప్ పర్యటన కొనసాగుతుందని స్పష్టం చేసింది.

# మహారాష్ట్రలో మారుతున్న రాజకీయాలు..

**ఠాక్రే.. మళ్లీ బీజేపీతో కలవనున్నట్లు ప్రచారం -**

**మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో భేటీ**



ముంబై: ప్రస్తుతం మహారాష్ట్రలో రాజకీయాలు మారిపోతున్నాయి. శివసేన (UBT) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే.. మళ్లీ బీజేపీతో కలవనున్నట్లు ప్రచారం నడుస్తోంది. గురువారం ఆయన మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో భేటీ అవ్వడమే ఇందుకు ఉదాహరణగా తెలుస్తోంది. విధాన మండలి ఛైర్మన్ రామ్ శిండే కార్యాలయంలో వీళ్లిద్దరూ సమావేశమయ్యారు. 20 నిమిషాల పాటు వీళ్ల భేటీ జరిగింది. అధికార పక్షం వైపు రావాలని ఉద్ధవ్ ఠాక్రేను సీఎం ఫడ్నవీస్ ఆహ్వానించిన సంగతి తెలిసిందే. అది జరిగిన మరుసటి రోజే వీళ్లద్దరూ సమావేశం అయ్యారు. బుధవారం మహారాష్ట్ర అసెంబ్లీలో సీఎం ఫడ్నవీస్ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 2029 వరకు మేము ప్రతిపక్షంలోకి వెళ్లే ఛాన్సే లేదన్నారు. అందుకే ఉద్ధవ్ ఠాక్రే అధికార పక్షం వైపు వచ్చే అవకాశాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు. ఆ తర్వాత ఉద్ధవ్.. ఫడ్నవీస్‌ను కలవడం ఇప్పుడు మహారాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయం అవుతోంది. ఉద్ధవ్ మళ్లీ బీజేపీతో కలవనున్నారని ప్రచారం కూడా సాగుతోంది.

# టీఆర్‌ఎఫ్‌ను ఉగ్ర సంస్థగా గుర్తించిన అమెరికా

**అమెరికా నిర్ణయాన్ని స్వాగతించిన భారత్**

పహల్గామ్‌లో నేరమేథం సృష్టించిన లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా ఉన్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (ను ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. అమెరికా తీసుకున్న చర్యను భారతదేశం శుక్రవారం స్వాగతించింది. ఈ ప్రయత్నం భారత్-అమెరికా ఉగ్రవాద నిరోధక ఆపరేషన్‌కు బలమైన సంకేతంగా ఉంటుందని అభివర్ణించింది. టీఆర్‌ఎఫ్‌ను ఉగ్రవాద సంస్థగా గుర్తించడంలో అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, ఆయన విభాగం చేసిన కృషిని ప్రశంసిస్తూ విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడి జరిగింది. 26 మందిని ముష్కరులు పొట్టనపెట్టుకున్నారు. అనంతరం పాకిస్థాన్‌పై భారత్ కఠినమైన నిర్ణయాలు తీసుకుంది. ఇక మే 7న పాకిస్థాన్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. 100 మంది ఉగ్రవాదులను హతం చేశారు. అంతేకాకుండా పాకిస్థాన్‌లోని వైమానిక స్థావరాలను కూడా ధ్వంసం చేశారు. ఇక పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సేత్.. భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో మాట్లాడారు. పహల్గామ్ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. భారతదేశానికి అమెరికా బలమైన మద్దతును ప్రకటించారు. ఇక కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం కూడా వాషింగ్టన్‌లో పర్యటించింది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో సమావేశం నిర్వహించింది. దాడికి ప్రతిస్పందనగా భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి ఆయనకు వివరించింది. ఇదిలాఉండగా మహారాష్ట్రలో బీజేపీ, శివసేవ 2014 వరకు స్నేహంగా ఉండేవి. 25 ఏళ్ల పాటు కలిసి ఉన్న ఈ పార్టీల్లో 2014 అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీట్ల సర్దుబాటు వల్ల విభేదాలు వచ్చాయి. చివరికి 2019 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన శివసేన బీజేపీకి హ్యాండ్ ఇచ్చింది. ఆ తర్వాత కాంగ్రెస్‌తో చేతులు కలిపింది. చివరికి రెండున్నరేళ్ల తర్వాత దేవేంద్ర ఫడ్నవీస్ ఉద్ధవ్ ఠాక్రేపై ప్రతీకారం తీర్చుకున్నారు. 2022లో ఏక్‌నాథ్ శిండేతో తిరుగుబాటు చేయించి శివసేన రెండు ముక్కలయ్యేలా చేశారు. ఆ తర్వాత మహారాష్ట్రలో శిండే నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. రెండేళ్లకు పైగా ఆయనే సీఎంగా ఉన్నారు. ఆ తర్వాత 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి(బీజేపీంశివసేన(షిండే)ంఎన్‌సీపీ(అజిత్



పవార్)) అధికారంలోకి వచ్చింది. దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. జాతీయ విద్యా విధానంలో భాగంగా కేంద్రం త్రిభాషా విధానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవల ఈ అంశం తమిళనాడులో తీవ్ర వివదాం కాగా.. ఇప్పుడు మహారాష్ట్రలో కూడా వివాదం చెలరేగింది. విపక్షాలు, ప్రజల నుంచి తీవ్రంగా వ్యతిరేకత రావడంతో చివరికి మహారాష్ట్ర ప్రభుత్వం త్రిభాషా విధానంలో వెనక్కి తగ్గింది. అయితే తాజాగా ఫడ్నవీస్.. ఉద్ధవ్ ఠాక్రేను అధికార పక్షం వైపు రావాలని ఆహ్వానించడం, ఆ తర్వాత వీళ్లిద్దరూ సమావేశం కావడం చర్చనీయాంశమవుతోంది.

# ఇండియా కూటమిలో విభేదాలు..

**కీలక సమావేశానికి ఆప్, టీఎంసీ డుమ్మా..**

**తాము కూటమిలో లేమని ప్రకటించిన కేజ్రీవాల్ పార్టీ..**




న్యూఢిల్లీ బీహార్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ముందు, ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు కనిపిస్తున్నాయి. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జూలై 21,2025 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో జూలై 19న ఇండియా కూటమి నేతలు సమావేశం కావాలని భావిస్తున్నాయి. అయితే, ఈ సమావేశానికి ముందే, ఇండియా కూటమి నుంచి బయటకు వస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ప్రకటించింది. మరోవైపు, గతేడాది అధికార బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిని ఓడించేందుకు ఆప్, ఎస్పీ, తృణమూల్ కాంగ్రెస్‌తో సహా అన్ని యూపీఏ పార్టీ ఇండియా కూటమి పేరుతో జట్టు కట్టిన సంగతి తెలిసిందే. అయితే, అన్ని పార్టీలు కలిసి వచ్చినా, మరోసారి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడింది. ఇదిలా ఉంటే, తాము గతేడాది లోక్‌సభ ఎన్నికల విషయంలో పనిచేసిన మాట వాస్తమే కానీ, ఇప్పుడు కూటమిలో లేము అని ఆప్ కుండ బద్ధలు కొట్టింది.

ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నిర్వహించబోతున్న సమావేశానికి హాజరుకాబోవడం లేదని ఆప్ చెప్పింది. దీనిని బట్టి చూస్తే కూటమి బీటలు వారుతున్నట్లు తెలుస్తోంది. ఇకపై ఇండియా కూటమిలో తాము భాగం కాదని ఆప్ వెల్లడించింది.

# గాంధీల కోసం చాలా జైళ్లు వెయిటింగా

**రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై స్పందించిన అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ**



**న్యూఢిల్లీ :** అవినీతి కేసుల్లో తను జైలుకు వెళ్తారని ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై అసోం సీఎం హిమంత బిశ్వశర్మ ఘాటుగా స్పందించారు. భారత్లో గాంధీల కోసం చాలా జైళ్లు ఎదురు చూస్తున్నాయి అని కౌంటర్ ఇచ్చారు. రాహుల్ గాంధీ కేవలం ఒక ఎంపీ, ఆయన ఒక ముఖ్యమంత్రిని ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. 'ఈడీ రాబర్ట్ వాద్రాకు సంబంధించిన అనేక ఆస్తులను స్వాధీనం చేసుకుంది. దేశంలో గాంధీల కోసం చాలా జైళ్లు ఎదురుచూస్తున్నాయి. రాహుల్ గాంధీ నన్ను జైలులో నుంచే నన్ను అరెస్ట్ చేయగలడంట. ఆయన కేవలం ఒక ఎంపీ మాత్రమే. ఒక ముఖ్యమంత్రిని ఆయన ఎలా అరెస్ట్ చేస్తారు? కాంగ్రెస్ ఉద్యోగాల గురించి మాట్లాడదు, మన భూమి, మన సంస్కృతి గురించి మాట్లాడదు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో ఒకే ఎజెండాతో పోటీ చేస్తోంది. హిమంత బిశ్వ శర్మను జైలుకు పంపాలి. ఒకే లైన్లో మేనిఫెస్టో ఉండే ఇలాంటి పార్టీకి ఎవరు ఓటేస్తారు?' అని హిమంత వ్యాఖ్యానించారు.

**'రాహుల్ వ్యాఖ్యల వల్లే పోలీసులపై దాడి'**

ఇక రాహుల్ వ్యాఖ్యల కారణంగా తమ రాష్ట్రంలోని ఆక్రమణ దారులు రెచ్చిపోయి పోలీసులపైనే దాడి చేశారని సీఎం హిమంత శర్మ ఆరోపించారు. చయ్గావ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవాలని ఆక్రమణదారులను, ల్యాండ్ జిహాదీలను బహిరంగంగా రాహుల్ గాంధీ, ఖర్గే ప్రోత్సహించారు. అటవీ భూమిలో పునరావసం కల్పిస్తామని చెబుతున్నారు. అక్కడ ప్రజలకు పునరావసం కల్పించలేమని ఆయనకు అర్ధం కావడం లేదు. ప్రజలు రాళ్లు రువ్వడం, కర్రలు, ఇతర ఆయుధాలతో పోలీసులను కొట్టడం మొదలు పెట్టారు. 21 మంది పోలీసులు గాయపడ్డారు. దీంతో వాళ్లుకు వేరే మార్గం లేక కాల్పులు జరపడంతో ఒకరు మృతి చెందారు. మరొకరు చికిత్స పొందుతున్నారు. దీనిపై కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బాధ్యులు ఎవరో తెలుసుకుంటాం' అని హిమంత బిశ్వ శర్మ అన్నారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే చేసిన ప్రసంగాలను పోలీసులు పరిశీలించనున్నారని అసోం సీఎం తెలిపారు. విచారణలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పాత్ర ఉన్నట్లు తేలితే పోలీసులు చర్యలు తీసుకుంటారు. రాహుల్ గాంధీ ఒక విదేశీయుడు. ఆయన ప్రతిసారీ విదేశాలకు వెళ్తాడు. వాస్తవానికి ఎక్కడికి వెళ్తాడో ఎవరికీ తెలియదు. ఆయన జార్జ్ సోరోస్ వ్యక్తిగా పనిచేస్తున్నారు. అసోం పీసీసీ అధ్యక్షుడు కూడా విదేశీ అంశమే. వీరిద్దరూ అత్యంత ప్రమాదకరమైన స్థాయిలో విదేశీ ప్రభావం కలిగిన వ్యక్తులు' అని హిమంత ఆరోపించారు.

# డబ్ల్యూసీఎల్ 2025 ఆరంభం

**మొదటి మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఛాంపియన్స్, పాకిస్తాన్ ఛాంపియన్స్- 20న ఇండియా ఛాంపియన్స్, పాకిస్తాన్ ఛాంపియన్స్ మ్యాచ్**

వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసీఎల్) 2025 నేటి నుంచి ఆరంభం కానుంది. మొదటి మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఛాంపియన్స్, పాకిస్తాన్ ఛాంపియన్స్ తలపడనున్నాయి. బర్మింగ్‌హామ్ మైదానంలో రాత్రి 9 గంటలకు మ్యాచ్ ఆరంభం కానుంది. జులై 20న ఇండియా ఛాంపియన్స్, పాకిస్తాన్ ఛాంపియన్స్ మ్యాచ్ జరగనుంది. ఇదే మ్యాచ్‌తో భారత్ తన ప్రయాణం ఆరంభించనుంది. బర్మింగ్‌హామ్ మైదానంలో రాత్రి 9 గంటలకు ఇండో-పాక్ మ్యాచ్ ప్రారంభం అవుతుంది. ఇండియా ఛాంపియన్స్ కెప్టెన్‌గా యువరాజ్ సింగ్ వ్యవహరిస్తున్నాడు. డబ్ల్యూసీఎల్.. మాజీ క్రికెటర్లకు సంబంధించిన టీ20 టోర్నమెంట్ అన్న విషయం తెలిసిందే.

17 మంది సభ్యులతో కూడిన ఇండియా ఛాంపియన్స్ టీమ్ ఇప్పటికే ఇంగ్లండ్ చేరింది. ఇంగ్లీష్ గడ్డపై మన లెజెండ్స్ ప్రాక్టీస్ ఆరంభించారు. సురేష్ రైనా, ఇర్ఫాన్ పఠాన్, యూసుఫ్ పఠాన్, శిఖర్ ధావన్, రాబిన్ ఉతప్ప, వినయ్ కుమార్, అంబటి రాయుడు, నమన్ ఓజా, ఆర్పీ సింగ్ వంటి మాజీ ప్లేయర్స్ జట్టులో ఉన్నారు. 2024లో జరిగిన తొలి ఎడిషన్‌లో పాకిస్తాన్‌ను ఓడించిన భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. 2025లో మరోసారి ఛాంపియన్‌గా నిలుస్తుందో లేదో చూడాలి.

ఈ టోర్నమెంట్‌లో ఆరు జట్లు పాల్గొంటున్నాయి. భారత్, ఇంగ్లాండ్, పాకిస్తాన్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాలు డబ్ల్యూసీఎల్ 2025లో ఆడుతున్నాయి. జులై 18 నుంచి ఆగస్టు 2 మధ్య యునైటెడ్ కింగ్‌డమ్‌లోని నాలుగు వేదికలలో మ్యాచ్‌లు జరుగుతాయి. లీగ్ దశలో 15 మ్యాచ్‌లు ఉంటాయి. ప్రతి జట్టు మరొక జట్టుతో ఒకసారి ఆడుతుంది. లీగ్ దశ పూర్తయిన నాలుగు జట్లు సెమీఫైనల్‌కు చేరుకుంటాయి. ఫైనల్ ఆగస్టు 2న జరగనుంది.

**వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025 షెడ్యూల్:**

జూలై 18: ఇంగ్లాండ్ ఛాంపియన్స్ - పాకిస్తాన్ ఛాంపియన్స్ - ఎడ్జ్‌బాస్టన్ - రాత్రి 9 గంటలకు
జూలై 19: వెస్టిండీస్ ఛాంపియన్స్ -- దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ -ఎడ్జ్‌బాస్టన్ -సాయంత్రం 5 గంటలకు
జూలై 19: ఇంగ్లాండ్ ఛాంపియన్స్ - ఆస్ట్రేలియా ఛాంపియన్స్ -ఎడ్జ్‌బాస్టన్ - రాత్రి 9 గంటలకు
జూలై 20: ఇండియా ఛాంపియన్స్ - పాకిస్తాన్ ఛాంపియన్స్ - ఎడ్జ్‌బాస్టన్ - రాత్రి 9 గంటలకు
జూలై 22: ఇండియా ఛాంపియన్స్ - దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ - నార్తాంప్టన్ - సాయంత్రం 5 గంటలకు
జూలై 22: ఇంగ్లాండ్ ఛాంపియన్స్ - వెస్టిండీస్ ఛాంపియన్స్ - నార్తాంప్టన్- రాత్రి 9 గంటలు
జూలై 23: ఆస్ట్రేలియా ఛాంపియన్స్ - వెస్టిండీస్ ఛాంపియన్స్ - నార్తాంప్టన్ - రాత్రి 9 గంటలు
జూలై 24: ఇంగ్లాండ్ ఛాంపియన్స్ - దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ - లీసెస్టర్‌షైర్ - రాత్రి 9 గంటలకు
జూలై 25: పాకిస్తాన్ ఛాంపియన్స్ - దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ - లీసెస్టర్‌షైర్ - రాత్రి 9 గంటలకు
జూలై 26: ఇండియా ఛాంపియన్స్ - ఆస్ట్రేలియా ఛాంపియన్స్ - హెడింగ్లీ - సాయంత్రం 5 గంటలకు
జూలై 26: పాకిస్తాన్ ఛాంపియన్స్ -వెస్టిండీస్ ఛాంపియన్స్ -హెడింగ్లీ - రాత్రి 9 గంటలకు
జూలై 27: దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ - ఆస్ట్రేలియా ఛాంపియన్స్ - హెడింగ్లీ -సాయంత్రం 5 గంటలకు
జూలై 27: ఇండియా ఛాంపియన్స్ - ఇంగ్లాండ్ ఛాంపియన్స్ -హెడింగ్లీ - రాత్రి 9 గంటలకు
జూలై 29: ఆస్ట్రేలియా ఛాంపియన్స్ - పాకిస్థాన్ ఛాంపియన్స్ లీసెస్టర్‌షైర్ - సాయంత్రం 5 గంటలకు
జూలై 29: ఇండియా ఛాంపియన్స్ - వెస్టిండీస్ ఛాంపియన్స్ - లీసెస్టర్‌షైర్ - రాత్రి 9 గంటలకు
జూలై 31: సెమీఫైనలిస్ట్ 1 - సెమీఫైనలిస్ట్ 4 - ఎడ్జ్‌బాస్టన్ -సాయంత్రం 5 గంటలకు
జూలై 31: సెమీఫైనలిస్ట్ 2 - సెమీఫైనలిస్ట్ 3 - ఎడ్జ్‌బాస్టన్ -రాత్రి 9 గంటలకు
ఆగస్ట్ 2: ఫైనల్ - ఎడ్జ్‌బాస్టన్ - రాత్రి 9 గంటలకు




# త్వరలో భారత్-కెనడా హైకమిషనర్ల నియమకం

**భారత్- కెనడా దేశాల సంబంధాలపై రణ్‌ధీర్ జైస్వాల్ కీలక వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ : రెండేళ్లుగా స్తబ్దుగా ఉన్న భారత్-కెనడా సంబంధాల పునరుద్ధరణకు ప్రయత్నాలు మళ్లీ ప్రారంభమయ్యామని విదేశాంగ మంత్రిత్వ శాఖ పునరుద్ఘాటించింది. ఇరు దేశాలు హైకమినర్లను నియమించే పనిలో ఉన్నాయని వెల్లడించింది. భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. 'జీ7 సదస్సు సందర్భంగా కెనానాస్కిస్లో ప్రధాని స్థాయిలో సమావేశం జరిగింది. అక్కడు ఇరు దేశాల నేతలు భారత- కెనడా సంబంధాల ప్రాముఖ్యతను, మళ్లీ పునరుద్ధరించే విషయంపై చర్చించారు.



# టీడబ్ల్యూజేఎఫ్‌ను బలోపేతం చేయండి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ను బలోపేతం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సంఘంలోని బాధ్యులంతా సమిష్టిగా ఎప్పటికప్పుడు జర్నలిస్టులకు అండగా ఉండాలని, సమస్యలపై స్పందించాలని అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆయన స్థానిక ఫెడరేషన్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. స్థానిక జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు జిల్లా కమిటీ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్వాయి జానయ్య, గుండగాని జమున, జిల్లా సంయుక్త కార్యదర్శి, నియోజకవర్గం అడ్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సంఘంలోని బాధ్యులంతా సమిష్టిగా స్థానిక జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు జిల్లా కమిటీ దృష్టికి హక్ కమిటీ కన్వీనర్ వంగాల వెంకన్న, సభ్యులు బండి కిరణ్, షేక్ జాని, సీనియర్ జర్నలిస్టు నాంపల్లి శ్రీనివాస్, వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ సమస్యకు పరిష్కారం..



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:హైదరాబాద్‌తో పాటు వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. పాలకులు మాత్రం హైదరాబాద్ చుట్టే ఆలోచన చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు.
ఆ నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాం నుంచి వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక పోరాటాలు జరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కోచ్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ (ఆర్యంయూ)కి ప్రధాని మోదీ భూమి పూజ చేశారని.. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ 60 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ రేపు (శనివారం) రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పురోగతిని పరిశీలిస్తారని చెప్పారు. రైలు ఇంజన్, కోచ్, వ్యాగన్స్ ఉత్పత్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నామని.. ముందుగా రైలు ఇంజన్ తయారీ చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి అన్నారు. రాదు అనుకున్న పరిశ్రమను మోదీ తెలంగాణకు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వరంగల్‌కు మెగా టెక్స్ టైల్ పార్క్ తీసుకురావడం జరిగిందన్నారు. హైదరాబాద్‌తో పాటు వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాలకులు మాత్రం హైదరాబాద్ చుట్టే ఆలోచన చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. వరంగల్ విమానాశ్రయానికి భూమి సేకరించి ఇవ్వాలని కేసీఆర్‌కు అనేక లేఖలు రాసినట్లు తెలిపారు. కేసీఆర్ రాళ్లు వేయడం, విమర్శించడం తప్ప.. భూమి సేకరించి ఇవ్వలేదని విమర్శించారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. రెండు వందల కోట్లతో ప్రారంభమైందని.. మరో రెండు వందల కోట్ల వరకు బడ్జెట్ పెరిగే అవకాశం ఉందన్నారు. వరంగల్‌లో ఆధునికమైన కోచ్‌లు తయారు చేసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. సుమారు మూడు వేల మందికి ఉపాధి అవకాశం దొరుకుతుందన్నారు. ఇక్కడ నివసించే రాజస్థాన్ ప్రజలు రైలు కావాలని కోరుతున్నారని.. రేపు రాజస్థాన్‌కు ట్రైన్ ప్రారంభిస్తున్నామన్నారు. ఎంఎంటీఎస్ రెండో పేజ్ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందానికి కట్టుబడి లేదని అన్నారు. యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్‌ను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ జనవరిలో భక్తులకు అంకితం చేస్తామని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా వచ్చే సంవత్సరం ప్రజలకు అంకితం చేస్తామని ప్రకటించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. తెలంగాణకు మోదీ ఏమి చేశారన్న వాళ్లు వినాలి.. కళ్ళతో చూడాలన్నారు. ప్రధాని శంకుస్థాపనకు వస్తే రాకుండా ఆ నాటి ముఖ్యమంత్రి ఫాం హౌస్‌లో పడుకున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణలోని అన్ని రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సదుపాయం కల్పిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటే జోక్యం చేసుకుంది అంటున్నారని.. జోక్యం చేసుకోకపోతే.. ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారని కేంద్రమంత్రి అన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులను కూర్చోపెట్టాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. జడ్జిమెంట్ ఇవ్వడానికి ఇద్దరు ముఖ్యమంత్రులను పిలవలేదని స్పష్టం చేశారు. బనకచర్ల సమస్య పరిష్కారం కోసం పిలిచామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక పాలసీ.. అధికారంలో లేనప్పుడు మరొక్క పాలసీ అవలంభిస్తోందని మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక పాత్రలు పోషించారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రానికి జోక్యం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిందని.. ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశాన్ని బీఆర్ఎస్ తప్పు పట్టడం ఏంటి అంటూ ప్రశ్నించారు. ఒక రాష్ట్రానికి అనుకూలంగా.. మరొక రాష్ట్రానికి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వరన్నారు. కృష్ణా, గోదావరి జలాలపైన ఇద్దరు ముఖ్యమంత్రులు వేరు వేరు ఎజెండాలతో వచ్చారని

## పెండింగు బిల్లులు చెల్లించేంతవరకు పోరాటం చేస్తాం



తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని జోన్ ఇందిరాపార్క్ వద్ద పెండింగ్ లో ఉన్న సర్పంచ్ ల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సర్పంచులు కూడా ఎవరు కూడా ఆత్మహత్యలు చేసుకోవద్దు ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు మీ పోరాటానికి మేము అండగా ఉంటామని ప్రభుత్వం బిల్లులు చెల్లించే వరకు పోరాటం చేసి సాధించుకోవాలి ఎవరు కూడా అధైర్య పడవద్దు అన్నారు నిర్వహించిన సర్పంచ్ ల మహాధర్నా కార్యక్రమానికి మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ హాజరై మద్దతు తెలపడం జరిగింది, గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు గాను పెండింగ్ లో ఉన్న సర్పంచ్ ల బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య కేశ బోయిన మల్లయ్య మెడబోయిన గణేష్ పూడూరి నవీన్ గౌడ్ రాజేందర్ అంజయ్య గౌడ్ బొడ్డు నరసింహ నరేష్ బీరప్ప వెంకట్ రామ్ రెడ్డి వికారాబాద్ శారద నవ్య ధర్నాకు మద్దతుగా సంఘీభావం తెలిపిన క్రాంతి దళ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్ సర్పంచుల స్థాపక అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవ్ తదితరులు మద్దతు తెలిపారు.

# మానవ నిర్మిత మహా సాగరం- అంతా అగమ్య గోచరం



**●స్పిల్‌వేకి పొంచి ఉన్న ముప్పు ● ప్రతి ఏటా పెరుగుతున్న వరద నీటి తాకిడి ● ఆగస్టులో శ్రీశైలం డ్యాం నుంచి వరద నీరు వచ్చే అవకాశం ● సాగర్ గేట్ల సామర్థ్యం 23 లక్షల క్యూసెక్కులే**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో
మానవ నిర్మిత మహాసాగరంగా బాసిల్లుతున్న నాగార్జునసాగర్ స్పిల్ వే తరచూ వస్తున్న వరద నీటి తాకిడికి దెబ్బ తింటోందని సాగర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు అంచనా వేస్తున్నారు. సాగర్ గేట్ల సామర్థ్యం సుమారు 23 లక్షల క్యూసెక్కుల నీరు కాగా ఈ సామర్థ్యాన్ని మించి నీటి తాకిడి ప్రతి ఏటా సాగర్ గేట్లు ఎత్తినప్పుడు పెరుగుతున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఏడాది జూలై నెల 20వ తేదీ వచ్చినా ఇంతవరకు నాగార్జునసాగర్ పూర్తిస్థాయిలో నింద అయితే ఎగువన కురిసిన వర్షాల దాటికి వరద నీరు చేరి సుమారు 180 టీఎంసీల వరకు నీరు చేరినట్లు అధికారుల అంచనా. ఎగువ నుంచి శ్రీశైలం డ్యాం ద్వారా వస్తున్న వరద నీటి వల్ల సాగర్ కు. కొంత నీరు విడుదల చేశారు. మరి కొన్ని రోజులు ఇప్పుడున్న ఫ్లో పెరిగితే సాగర్ లో కూడా నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు.
. సాగర్. ను రైతులు ఆధునిక దేవాలయంగా. భావిస్తారు. ఉమ్మడి గుంటూరు, నల్గొండ, కృష్ణ, ప్రకాశం జిల్లాలో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తూ సిరులు చిందే పంటలను రైతులకు అందిస్తోంది. ఇప్పటికే పాలకుల నిర్లక్ష్యం వల్ల నాగార్జునసాగర్ లో పూడిక పెరిగిపోయి నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోతున్నట్లు అటు తెలంగాణ, ఇటు ఆంధ్ర ఇంజనీరింగ్ విభాగం నిపుణులు అంచనా వేస్తున్నారు. ముందు ముందు ఈ ఏడాది కూడా ఆగస్టు నెలలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. సాగర్ నిండితే
క్రస్ట్ గేట్ల ద్వారా సాగర్ నుంచి నీటిని దిగువకు విడుదల చేసే అవకాశం ఉంటుంది. ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి వస్తున్న వరదతో తెలుగు రాష్ట్రాల వరప్రదాయిని అయిన నాగార్జునసాగర్ జలాశయం నిండుతుంది. . దీంతో క్రస్ట్ గేట్ల ద్వారా అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో స్పిల్‌వే దెబ్బతింటోంది. రెండు తెలుగు రాష్ట్రాల వరప్రదాయిని, లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే ఆధునిక దేవాలయం అయిన నాగార్జునసాగర్ జలాశయం పూర్తిగా నిండితే వీటిని దిగకు విడుదల చేస్తారు.
ఇప్పటికిప్పుడు సాగర్ పూర్తిగా నిండే అవకాశం లేదు.న నాగార్జునసాగర్ పూర్తిగా నిండితే. దీంతో క్రస్ట్ గేట్ల ద్వారా అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తారు. గత మూడేళ్ల నుండి నాగార్జునసాగర్ స్పిల్ వే దెబ్బతింటోంది నాగార్జునసాగర్ ప్రాజెక్టును 1967లో జాతికి అంకితం చేయగా, 58ఏళ్లుగా స్పిల్‌వే నుంచి నీటి విడుదల చేస్తున్నారు. 2009లో ఉప్పెనలా వచ్చిన తాకిడికి సాగర్ గేట్లు దెబ్బ తినడం ప్రారంభించాయి. ఎన్నో వేలమంది ప్రాణ త్యాగం ఫలితంగా రూపుదిద్దుకున్న సాగర్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజానీకంపై ఉంది........
ఉమ్మడి గుంటూరు జిల్లా, కృష్ణా, ప్రకాశం జిల్లాలో లక్షలాది ఎకరాల కు సాగునీరు అందిస్తూ ఆధునిక దేవాలయం గా బాసిల్లుతున్న నాగార్జున సాగర్ డ్యాం నిర్లక్ష్యానికి గురవుతోంది. ఈ మానవ నిర్మిత మహా సాగరం క్రస్ట్ గేట్లు దెబ్బతిని ముప్పు వాటిల్ల బోతోందని ఇంజనీరింగ్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంతో పోల్చుకుంటే ఈ నాలుగేళ్ల నుండి శ్రీశైలం డ్యామ్ నుంచి సాగర్ లోకి వస్తున్న వరద నీటి వల్ల స్పిల్ వే గేట్లు. క్రమంగా దెబ్బతింటున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ఆగస్టు నాటికి శ్రీశైలం నుండి భారీ వరద నీరు నాగార్జునసాగర్ లోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. నాగార్జునసాగర్ డ్యాం స్పిల్ వే మరమ్మతులు 1975 నుంచే నిర్వహిస్తున్నారు. ఈ జలశయానికి గత కొన్ని సంవత్సరాల నుండి పెద్ద ఎత్తున వరదనీరు వచ్చి చేరుతోంది. భారీగా వరద నీరు వచ్చినప్పుడల్లా స్పిల్‌వే నీటి అలల తాపిడికి దెబ్బతింటూనే ఉంది. వాస్తవానికి సాగర్ గేట్ల సామర్థ్యం 23లక్షల క్యూసెక్కులు కాగా, దీనిని మించి ప్రతి ఏటా మీరు సాగర్ లోకి వస్తోంది. అయితే భారీ వరదలతో దెబ్బతిన్న చోట్ల గతంలో కొన్నిచోట్ల గేట్లకు అక్కడక్కడ మరమ్మతులు చేసి అధికారులు మమ అనిపించుకున్నారు.. గత 16 ఏళ్ల క్రితం అంటే 2009లో వర్షాల వల్ల వచ్చిన భారీ వరద నీటితో సాగర్ అతలాకుతలమైంది. నీరుపోటెత్తినప్పుడు స్పిల్‌వే దెబ్బతిన్నది. దీంతో 2010-12 లో రూ.46 కోట్లతో మరమ్మతులు చేశారు. అప్పుడు జాతీయ నిర్మాణ సంస్థ(ఎన్ఏపీ) సూచించిన మేరకు కాంక్రీట్ మిక్స్‌డ్ డిజైన్ ప్రకారం ఎం60 గ్రేడ్ సిలికా ఫ్యూమ్, స్టీల్‌వైర్ ఫైబర్‌తో గుంతలను పూడ్చారు. ఒక క్యూబిక్ మీటరు పరిధిలోని గుంతలను పూడ్చేందుకు స్టీల్‌వైర్ ఫైబర్ 40 కిలోలు వినియోగించారు. ఆ ప్రాంతాల్లో ఎక్కడో ఒక చోట మినహాయిస్తే స్పిల్‌వే ఇంతవరకూ దెబ్బతినలేదు. తిరిగి కొత్త ప్రాంతాల్లో గోతులు పడిన చోట అదే పద్ధతిలో మరమ్మతులు చేస్తే డ్యామ్ భద్రంగా , పటిష్టవంతంగా ఉంటుందని ఇంజనీరింగ్ అధికారులు సూచిస్తున్నారు..
2012లో స్పిల్‌వే భారీగా దెబ్బతిన్నది. డ్యాం స్పిల్‌వేకు ఎం60 కాంక్రీట్ వాడినప్పటికీ ఫలితం ఏటా మరమ్మతులు చేస్తున్న పరిస్థితులు మెరుగుపడటం లేదు ఆ తర్వాత 2013, 2020, 2021 సంవత్సరాల్లో వచ్చిన వరదలకు స్పిల్‌వేపై సుమారు 30మీటర్ల లోపు భారీగుంతలు ఏర్పడ్డాయి. స్పిల్‌వే మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని ఇంజనీర్లు పలుమార్లు అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు పంపించారు. 2020, 2021లో వచ్చిన వరదలకు గుంతల పరిమాణం పెరగడం తో రాష్ట్ర ప్రభుత్వం 2022 లో రూ.22 కోట్లు మంజూరు చేసింది. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో గతం లో కురిసిన భారీ వర్షాలకు కృష్ణానది మూడు నెలల పాటు పరవళ్లు తొక్కింది. గత రెండేళ్ల క్రితం నాగార్జునసాగర్ జలాశయానికి రోజుకు 7.4 నుంచి 8 లక్షల క్యూసెక్కుల మేర నీరు రావడంతో అధికారులు అంతే మొత్తంలో గత ఏడాది కూడా. నీటిని దిగువకు విడుదల చేశారు. 2024 జూన్ నుంచి. మూడు నెలల పాటు నిరంతరాయంగా నీటి విడుదల కొనసాగడంతో 26 గేట్లలో 18 గేట్ల కింద స్పిల్‌వే దెబ్బతిన్నట్లు గుర్తించారు.. ముఖ్యంగా 13 చోట్ల 6.2 మీటర్ల వెడల్పు 12.5 మీటర్ల లోతులో గుంతలు ఏర్పడ్డాయి. డ్యాం స్పిల్‌వేను తక్షణమే మరమ్మతులు నిర్వహించాలని ఎన్ఎస్‌పీ అధికారులతో పాటు డ్యాం నిపుణుల కమిటీ అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రికి సూచించింది. నాటి ముఖ్యమంత్రి రూ.24 కోట్ల నిధులను విడుదల చేశారు. కోట్ల వెచ్చించి ఏటా మరమ్మతులు చేస్తున్నా పరిస్థితులు మెరుగుపడటం లేదు సాగర్ నుంచి ఏటా లక్షల క్యూసెక్కుల వరద దిగువకు వెళ్తోంది. ప్రాజెక్టు నుంచి దిగువకు వదిలే ప్రవాహ సామర్థ్యం గరిష్ఠంగా 23 లక్షల క్యూసెక్కులకు తగినట్లు స్పిల్‌వేను డిజైన్ చేశారు.
కానీ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్పిల్ వే మరమ్మత్తు పనులకు సంబంధించి రూపకల్పనలో భాగంగా 22.5 కోట్ల వ్యయంతో గత 2023 మార్చి నెలలో మొదటి దశ పనులు ప్రారంభించి చివరి దశ పనులు 2023 అక్టోబర్ నెలలో పూర్తి చేశారు. . అయితే ఈ పనులను చేపట్టిన స్వప్న కంస్ట్రక్షన్ గ్రూప్ కంపెనీ గతంలో ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల నుంచి నీటి విడుదల ద్వారా వరద ఉధృతికి ఏర్పడిన సుమారు 10 అడుగుల లోతు గుంతలను ఆధునిక పద్ధతుల ద్వారా పూడ్చామని , రాబోయే వరద ఉధృతికి ఈ భారీ గుంతలకు వేసిన కాంక్రీట్ చెదిరిపోకుండా ఉండడానికి విదేశాల నుంచి ప్రత్యేకంగా తెప్పించిన "ఎం 60 గ్రేడ్ సిలికాన్ ఫైబర్ రీ ఇన్ఫోర్స్ డ్ కాంక్రీట్" పెద్ద ఎత్తున ఉపయోగించారు. . వరద రావడంతో స్పిల్ వోగేపై గోతులు పడి దెబ్బతింది. గుత్తేదార్లు చేపట్టిన మరమ్మతుల్లో నాణ్యత లేకపోవడంతో వరదల్లో మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది.
గుత్తేదార్లు నిర్మాణంలో నాణ్యత లోపాలు సాగునీటి ప్రాజెక్టుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి ఏటా ప్రవాహ ఉధృతికి అవి పెద్దవై పోతున్నాయి. వీటిని ఉపేక్షిస్తే సాగర్ భద్రతకు ముప్పు అని ఇంజినీర్లు చెబుతున్నారు. స్పిల్ వే, క్రస్ట్ గేట్ల మరమ్మతుల విషయంలో ఇది రాష్ట్రాలు శ్రద్ధ చూపాల్సిన అవసరం. ఉందని ఇంజనీరింగ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. డ్యామేజ్ అయినప్పుడు తొలి విడతలోనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రైతులు, రైతు సంఘాలు ఇప్పటికే పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నాయి. ఈ ఏడాది ఆగస్టులో వర్షాలు ఎక్కువగా ఉంటాయి వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని. మరమ్మతులు చేయాలని అధికారులను యు రాష్ట్రాల. రైతాంగం కోరుతోంది.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం

**● ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి**



తాండూరు :తాండూర్ లోని తులసి గార్డెన్ లో నియోజకవర్గంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన 3593 స్వయం సహాయక సంఘాల మహిళలకు 14 కోట్ల 79 లక్షల 36 వేల ఆర్థిక సహాయం, లోన్ బీమా కింద ఇటీవల మృతి చెందిన యాలాల మండలం మహిళా కుటుంబ సభ్యుల కు ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి రూ. 10 లక్షల బీమా చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, డీఆర్ డీఏ పీడీ శ్రీనివాస్ పాల్గొన్నారు. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. మహిళలను చైతన్యవంతులు చేస్తూ, శిక్షణ నిస్తూ, ఉపాధి కల్పిస్తూ, ఆర్థికంగా వారు ఎదిగేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇలా తాండూర్ గ్రామీణ ప్రాంతాలకు చెందిన రెండు 2646 ఎస్ ఎస్ జి గ్రూపులకు ఏడు కోట్ల 78 లక్షల వడ్డీ లేని రుణాలను వారి ఖాతాల్లో జమ చేస్తున్నాం. అలాగే పట్టణ ప్రాంతాలకు చెందిన 887 గ్రూపులకు 81 లక్ష 36వేల వడ్డీ లేని రుణాలను అందిస్తున్నాం. తాండూర్ అర్బన్ ప్రాంతాలకు చెందిన 60 గ్రూపులకు 6 కోట్ల 10 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలను అందించాము. ఇలా వికారాబాద్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన 12,615 గ్రూపులకు 553 కోట్లు, అర్బన్ ప్రాంతాలకు చెందిన జిల్లాలోని నాలుగు (తాండూర్, వికారాబాద్ ,కొడంగల్, పరిగి) మున్సిపాలిటీలలోని 763 ఎస్ హెచ్ జి గ్రూపులకు 80 కోట్ల బ్యాంకులు ఇంకేజిని అందిస్తున్నాం. వడ్డీ లేని రుణాలుగా వికారాబాద్ జిల్లాలో 11, 00 2 సంఘాలకు రూ. 32 కోట్లు వారి ఖాతాలలో జమ చేస్తున్నామని చెప్పారు.

# పార్టీ అన్ని గమనిస్తోంది.



**●కవిత వ్యాఖ్యలకు మధుసూధనాచారి కౌంటర్ ●బీసీ రిజర్వేషనపై ఆర్డినెన్స్ నిర్ణయం స్వాగతించిన కవిత ●మీరు మాట్లాడే మాటలు పార్టీ స్టాండా? లేదా చెప్పాలని సూచన**

.తెలంగాణ బ్యూరో: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల బీఆర్ఎస్‌పై చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి స్పందించారు. బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకురావాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం సరైనదేనని, దీన్ని వ్యతిరేకించడం సరికాదంటూ బీఆర్ఎస్ తీరును ఎమ్మెల్సీ కవిత తప్పు పట్టిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ప్రెస్‌మీట్‌లో ఓ జర్నలిస్ట్ శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారిని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధానంగా మధుసూదనాచారి మీడియాతో మాట్లాడుతూ.. మేము బీఆర్ఎస్ స్టాండ్ ప్రకారమే బీసీ రిజర్వేషన్లపై మాట్లాడుతున్నామని అన్నారు. వారి మాటలను వారి విజ్ఞతకే వదిలిపెడుతున్నాం.. వారు మాట్లాడే మాటలు పార్టీ స్టాండా? లేదా అనేది చెప్పాలి? అని అన్నారు. పార్టీ అన్ని గమనిస్తుంది.. పార్టీకి ఎవరూ అతీతులు కారని సమాధానం చెప్పారు.
శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్వేతపత్రాల స్మార్ట్ అని శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి విమర్శించారు. సీఎం అయ్యాక శ్వేతపత్రాల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. ఆయన పరిపాలన చేస్తున్నారా? ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారా అర్థం కావడం లేదన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను బలి ఇవ్వడానికి సీఎం ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు.
రేవంత్ రెడ్డి దాదాపు 200 రోజులు ఢిల్లీ, విదేశీ పర్యటనలకు వెళ్లారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్తే బొంకులు, హైదరాబాద్‌లో ఉంటే రంకులు అని తీవ్ర విమర్శలు చేశారు. అలాగే రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ నుంచి పాలన చేయడంలేదని, ఆయన పరిపాలన తన ఇంటి నుంచి లేదా కమాండ్ కంట్రోల్ నుంచి చేస్తున్నారని అన్నారు. లోపాయికారీ వ్యవహారాలు చక్కబెట్టుకునేందుకు ఇంటి నుంచి ఆయన పరిపాలన చేస్తున్నారని తెలిపారు. హిడెన్ అజెండాతో కమాండ్ కంట్రోల్ నుంచి పాలన చేస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీకి వెళ్తే రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ దొరకడం లేదన్నారు. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో పెట్టి చట్టబద్ధత కల్పించాలని, 42 శాతం రిజర్వేషన్లు చట్ట బద్ధంగా కావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆర్డినెన్స్‌పై కన్ఫ్యూజన్‌లో ఉందన్నారు. సీఎం ఎప్పుడు ఏం మాట్లాడతారో తెలియదన్నారు.

## నేను అంత మంచోడిని కాదు..

**●ఏసీపీలు, డీసీపీలు, సీఐలు, ఎస్సైలు అందరి పేర్లు రాసిపెట్టుకోండి ● అధికారంలోకి వచ్చాక కేసీఆర్ చెప్పినా వినబోను●బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:తానైతే మంచోడిని కాదని, నెక్స్ట్ టైమ్ అధికారంలోకి వచ్చాక కేసీఆర్ చెప్పినా వినబోనని, అందరిపేర్లు రాసి పెట్టుకుని మరీ వడ్డీతో చెల్లిస్తామన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఇటీవల మల్కాజిగిరిలో కాంగ్రెస్ - బీఆర్ఎస్ ల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడిన పార్టీ నాయకుల్ని కేటీఆర్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకుల్ని వేధిస్తోన్న ప్రతిఒక్కరి పేరు రాసుకోవాలని సూచించారు. ఏసీపీలు, డీసీపీలు, సీఐలు, ఎస్సైలు.. ఇలా ఎవరెవరైతే బీఆర్ఎస్ నేతలను వేధిస్తున్నారో వాళ్ల పేర్లు రాసి ఉంచాలని, నెక్స్ట్ టైమ్ కేసీఆర్ చెప్పినా వినబోనని, తానైతే మంచోడిని కాదని తెలిపారు. పార్టీ నేతలు, కార్యకర్తలెవరూ ధైర్యం కోల్పోవద్దన్నారు. 15వ తేదీన మల్కాజ్ గిరి ఆషాఢమాస బోనాల చెక్కుల పంపిణీ సందర్భంగా అల్వాల్ లో కాంగ్రెస్ - బీఆర్ఎస్ ల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, మర్రి రాజశేఖర్ రెడ్డి రాగా బీఆర్ఎస్ వాళ్లకు సీట్లు లేకుండా కాంగ్రెస్ పార్టీ వాళ్లే కూర్చోవడంతో గొడవ రాజుకుంది. ప్రస్తుత కార్పొరేటర్లకు స్టేజీపై కుర్చీలు లేకుండా .

# లోకల్‌బాడీ ఎన్నికల నినాదం తిట్లు, బూతులేనా?



**●ప్రజా సమస్యల ను గాలికొదిలేసి తిట్లతోనే ఎన్నికలకు వెళతారా?●ఏ ప్రభుత్వంవల్ల పంచాయతీలకు నిధులొచ్చి అభివృద్ధి జరిగిందో చర్చకు సిద్ధమా?●డేట్, టైం, గ్రామ పంచాయతీ మీరే డిసైడ్ చేయండి●బహిరంగ చర్చ కు బీజేపీ సిద్ధం●11 ఏళ్ల మోడీ పాలన లో గ్రామాలవారీగా కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చిద్దాం రండి●స్థానిక ఎన్నికల్లో దగాపడ్డ మాజీ సర్పంచులే బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లు●దశాబ్దాల కల రైల్వే మ్యానుఫాక్చర్ యూనిట్ అతి త్వరలో ప్రారంభం కాబోతోంది●కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి●అవినీతి కేసీఆర్ కాంగ్రెస్ కాపాడుతుంది●బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించాల్సిందే●42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీలకు అందించాల్సిందే●జనగాంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సమస్యలను, అభివృద్ధిని పక్కనపెట్టి పరస్పరం బూతులు తిట్టుకుంటూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. "ఒకాయనేమో 'అరే హౌలే, రా, బే, చెప్పుతో కొడతా, నీ బొంద' అంటూ బూతులు తిడితే ఇంకొకాయనేమో 'డ్రగ్స్, హీరోయిన్, బే' అని తిట్టుకుంటూ, సవాళ్లు విసురుకుంటూ టీవీల్లో, పేపర్లలో వార్తలకెక్కుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీజేపీ వార్తలకు స్పేస్ లేకుండా చేస్తున్నారు. బహుశా ఈ రెండు పార్టీలు ఈ తిట్లతోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాయోమో"అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ గ్రామ పంచాయతీల అభివృద్ధిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు సవాల్ విసిరారు. "నేను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలకు నేను సవాల్ చేస్తున్నా. గ్రామ పంచాయతీల్లో ఎవరివల్ల నిధులు వస్తున్నాయి? ఎవరి వల్ల పంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయో చర్చకు సిద్ధమా? మీరే ఏ గ్రామమైనా ఫిక్స్ చేయండి. డేట్, టైం కూడా మీరే డిసైడ్ చేయండి. మేం అక్కడికి వస్తాం. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో, కాంగ్రెస్ 19 నెలల పాలనలో ఆ గ్రామంలో ఏ అభివృద్ధి జరిగింది? ఎన్ని నిధులు వచ్చాయి? అట్లాగే నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలనలో కేంద్రం ఆ గ్రామానికి ఎన్ని నిధులు ఇచ్చిందో బహిరంగంగా చర్చిద్దాం. దమ్ముంటే రెండు పార్టీలు నా సవాల్ ను స్వీకరించి చర్చకు రావాలి"అని సవాల్ విసిరారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జనగాంలో బీజేపీ జిల్లా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'వర్క్ షాప్' లో పాల్గొనేందుకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే...ఎన్నికలు ఎప్పుడొచ్చినా పోటీ చేసి గెలిచేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు. ఎందుకంటే గ్రామాల్లో అభివృద్ధి, నిధులు ఇస్తోంది కేంద్రంలోని నరేంద్ర ప్రభుత్వమే. మేం అభివృద్ధే మంత్రంగా మేం స్థానిక సంస్థల్లో పోటీ చేయబోతున్నాం. ప్రజలకు వాస్తవాలు వివరిస్తున్నాం. కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మాత్రం ప్రజా సమస్యలను, అభివృద్ధిని పక్కనపెట్టి పరస్పర తిట్టు తిట్టుకుంటూ ఎన్నికల్లోకి వెళ్లాలని చూస్తున్నారు. ఇయాళ టీవీలో చూసిన కేసీఆర్ కొడుకు సీఎంను ఉద్దేశించి హౌలే, రా, బే, చెప్పుతో కొడతా, నీ బొంద అంటూ అడ్డగోలుగా తిడుతుంటే, కాంగ్రెస్ నేతలు బే, డ్రగ్స్, హీరోయిన్ అంటూ అదే స్థాయిలో తిడుతూ టీవీల్లో, పేపర్లలో వార్తలకెక్కుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీజేపీ వార్తలకు స్పేస్ లేకుండా చేస్తున్నారు. బహుశా ఈ రెండు పార్టీలు ఈ తిట్లతోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాయోమో. కానీ బీజేపీ మాత్రం అభివృద్ధే మంత్రంగా గ్రామ పంచాయతీలకు కేంద్రం ఇస్తున్న నిధుల వివరాలను వివరిస్తూ పోటీ చేయబోతున్నాం. అందుకే నేను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు నేను సవాల్ చేస్తున్నా. గ్రామ పంచాయతీల్లో ఎవరివల్ల నిధులు వస్తున్నాయి? ఎవరి వల్ల పంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయో చర్చకు సిద్ధం. మీరే ఏ గ్రామమైనా ఫిక్స్ చేయండి. డేట్, టైం కూడా మీరే డిసైడ్ చేయండి. మేం వస్తాం. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో, కాంగ్రెస్ 19 నెలల పాలనలో ఆ గ్రామంలో ఏ అభివృద్ధి జరిగింది.. అందుకే బీసీ రిజర్వేషన్ల జాబితా నుండి ముస్లింలను తొలగించాల్సిందే. బీసీలకే పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరాల్సిందే. లేకుంటే బీజేపీ పక్షాన ఉద్యమిస్తాం.

# మీరు కూడా శ్రీవారి సేవలో...



## టీటీడీలో విస్తరిస్తున్న శ్రీవారి సేవకుల సేవలు!

**శ్రీవారి సేవా స్వచ్ఛంద సేవ - "కర్తవ్యం - క్రమశిక్షణ - భక్తి" అనే మూడు 'డి'ల భావనతో అభివృద్ధి చేయబడింది శ్రీవారి వెంకటేశ్వరుని నివాసమైన తిరుమలను ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు సందర్శిస్తారు. దేశంలోని సుదూర ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులకు మెరుగైన సేవలను అందించే ఉద్దేశ్యంతో, తిరుమల తిరుపతి దేవస్థానం నవంబర్ 1, 2000న "శ్రీవారి సేవ" స్వచ్ఛంద సేవను ప్రారంభించింది. ప్రారంభ రోజుల్లో కేవలం 200 మంది స్వచ్ఛంద సేవకులతో ప్రారంభమైన ఈ సేవను ఇప్పటివరకు దాదాపు నాలుగు లక్షల 30 వేల మంది సేవకులు గత 12 విజయవంతమైన సంవత్సరాల్లో శ్రీవారి సేవలో సేవలందించారు. మూడు 'డి'ల భావనతో అభివృద్ధి చేయబడిన శ్రీవారి సేవ, తోటి యాత్రికులకు నిస్వార్థ సేవను అందించే గొప్ప బోధనతో ముందుకు సాగనుంది.**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు, శ్రీవారి సేవలను మరింత మెరుగుపరచడానికి టీటీడీ అధికారులు కొత్త మార్పులు తీసు కువచ్చారు. భక్తులకు మంచి సేవలు అందించాలనే లక్ష్యంతో, శ్రీ సత్య సాయి సేవా సంస్థ, ఇషాఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థలను సంద ర్శించి అధ్యయనం చేశారు. ఈ మార్పులు ఏప్రిల్ 30 నుండి కొత్త అప్లికేషన్ ద్వారా అమలులోకి రానున్నాయి. శ్రీవారి సేవలో నాణ్యతను పెంచడానికి టీటీడీ కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. సీనియర్ సేవకులు గ్రూప్ లీడర్లుగా ఉంటారు. గత రెండు సంవత్సరాలలో పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు కూడా సేవలో పాల్గొనవచ్చు.ఇప్పటికే చాలా విభాగాలలో వారం రోజుల ప్రాతిపదికన వస్తున్న శ్రీవారి సేవకుల సేవలను వినియోగించుకుంటున్న టీటీడీ మరో నూతన సేవను సీనియర్ సేవక్ పేరుతో ప్రారంభించింది. ఇందులో 45 నుండి 70 సంవత్సరాల వయసు కలిగిన స్త్రీ, పురుషులకు అవకాశం కల్పిస్తున్నారు. వ్యక్తిగతంగా బుక్ చేసుకునే ఈ సీనియర్ సేవక్ ను మూడు డివిజన్లు గా విభజించారు.

15..30..90 రోజులు నిరవధికంగా శ్రీవారి భక్తులకు సేవ చేసుకునే అవకాశం కల్పించారు.15 రోజుల వారికి రెండు పర్యాయములు, 30 రోజుల వారి కి మూడు , 90 రోజుల వారికి తొమ్మిది సార్లు శ్రీవారి దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. సీనియర్ సేవక్ లలో కొందరిని సాధారణ సేవకుల గ్రూపు లకు సూపర్వైజర్లుగా నియమించి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగిస్తారు. గ్రూప్ లీడర్స్ అని పిలుస్తారు. వీరు 15 రోజులు, ఒక నెల లేదా మూడు నెలల వ్యవధిలో సేవ చేయడానికి ఆన్లైన్లో ఎంపిక చేసుకోవచ్చు. ఈ గ్రూప్ లీడర్లు శ్రీవారి సేవకుల పనిని చూసుకుంటారు. సేవకులకు హాజరు తీసుకోవడం, ప్రతి ఒక్కరి పనితీరును మూల్యాంకనం చేయడం వంటి బాధ్యతలు నిర్వహిస్తారు. అంటే, ఎవరు ఎలా పనిచేస్తున్నారో గమనించి రేటింగ్ ఇస్తారు. కనీసం పదో తరగతి చదివిన పురుషులు పరకామణి సేవలో పాల్గొనవచ్చు. దీని కోసం ఆన్లైన్లో బుక్ చేసుకోవచ్చు. ఈ మేరకు ఆన్ లైన్ ద్వారా పరకామణి సేవను బుక్ చేసుకోవచ్చు." అని అధికారులు తెలిపారు. ఈ మార్పుల ద్వారా శ్రీవారి సేవ మరింత మెరుగుపడుతుందని భావిస్తున్నారు. సేవకులు భక్తులకు అందించే సేవల ఆధారంగా ఎక్సలెంట్, గుడ్, యావరేజ్ అని మూడు గ్రేడ్లు గా సూపర్వైజర్లు గుర్తిస్తారు. ఇందులో ఎక్సలెంట్, గుడ్ గుర్తింపు పొందిన సేవకులకు వైకుంఠ ఏకాదశి, బ్రహ్మోత్సవాలు లాంటి పర్వదినాలలో సేవలకు అవకాశం కల్పిస్తూ టీటీడీ స్వయంగా ఆహ్వానిస్తుంది. మరోవంక, వారి సేవ స్వచ్ఛంద వ్యవస్థలో తీసుకురానున్న సంస్కరణలపై టీటీడీ కసరత్తు ప్రారంభించింది. త్వరలో ప్రారంభించనున్న ప్రొఫెషనల్ శ్రీవారి సేవ, ఎన్ఆర్ఐ సేవ, గ్రూప్ సూపర్వైజర్ల సేవల కార్యాచరణ పురోగతి గురించి సుదీర్ఘ%శ%గా అధ్యయనం చేస్తున్నారు. ఐఐఎం-అహ్మదాబాద్ బృందంచే గ్రూప్ సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించాలని ఈఓ ఈ సందర్భంగా సంబంధిత అధికారులను ఆదేశించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి సేవను మరింత ఉన్నతంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఐటీ డిపార్ట్మెంట్ పవర్ పాయింట్ ద్వారా గ్రూప్ సూపెర్వైసర్ కొరకు రూపొందించిన అప్లికేషన్ ను చూపించారు. దశాబ్దాల క్రితం వందల మందితో ప్రారంభమైన శ్రీవారి సేవ ప్రస్తుతం నిత్యం 3 వేల మందికి పైగా చేరింది. ఈ సంఖ్యను అయిదారు వేల మందికి పెంచేందుకు టీటీడీ రకరకాల నూతన సేవల పేరుతో ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా వరాహ స్వామి రెస్ట్ హౌస్ సమీపంలో రూ. 200 కోట్లతో రెండు భారీ నూతన భవనాలను నిర్మించారు. స్త్రీ, పురుషులకు వేరువేరుగా నిర్మించిన ఈ భవంతులలో టీటీడీ అత్యాధునిక సౌకర్యాలను ఏర్పాటు చేసింది. టీటీడీలో దశాబ్దాలుగా పోస్టుల భర్తీ చేయకపోగా వేల సంఖ్యలో పదవీ విరమణలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో రాబోవు రోజులలో టీటీడీలోని అన్ని విభాగాల్లో శ్రీవారి సేవకుల సేవలే కీలకం కానున్నాయి.

**భక్తి సేవలో పాల్గొనడం:**

ఈ సేవ భక్తులకు తోటి యాత్రికులకు సేవ చేయడానికి మరియు భక్తి సేవలో పాల్గొనడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది. గ్రంథాల ప్రకారం, గర్భగుడిలో స్వామిని పూజించడం ద్వారా మాత్రమే కాకుండా ఆయన భక్తులకు సేవ చేయడం ద్వారా కూడా దైవిక కృపను పొందవచ్చు. అందువల్ల, శ్రీవారి సేవ తన భక్తులకు నిస్వార్థ సేవ చేయడం ద్వారా స్వామిని పూజించడం వల్ల కలిగే అదనపు ప్రయోజనాన్ని నిర్ధారిస్తుంది.



**శ్రీవారి సేవకులు కోసం డ్రెస్ కోడ్**

పురుషులు - తెల్ల చొక్కా మరియు తెల్ల ప్యాంటు / ధోతి లేదా కుర్తా-పైజామా.
మహిళలు - సేవలో ఉన్నప్పుడు మెరూన్ బార్డర్తో నారింజ రంగు చీర.
గమనిక: మహిళా సేవకులు నైట్ గౌన్లు ధరించకూడదు మరియు పురుష వాలంటీర్లు వారి వసతి కేంద్రాలలో రాత్రి సమయంలో షార్ట్స్ ధరిస్తారు.
శ్రీవారి సేవకులు కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్
భక్తులు వారి మొబైల్ నంబర్తో నమోదు చేసుకోవాలి.
టీమ్ లీడర్గా మిమ్మల్ని మీరు చేసుకున్న తర్వాత మీరు కొత్త సేవకులను జోడించవచ్చు.
10 మరియు అంతకంటే ఎక్కువ మంది బృందాన్ని జోడించిన తర్వాత, మీరు సేవా తేదీని ఎంచుకోవచ్చు.
శ్రీవారి సేవ కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లింక్: శ్రీవారి సేవకులు.

**నమోదు చేసుకోవడం లేదా నమోదు చేసుకోవడం ఎలా:**

శ్రీవారి సేవకులుగా తోటి యాత్రికులకు నిస్వార్థ సేవలను అందించడానికి సిద్ధంగా ఉన్న భక్తులు కనీసం ఒక నెల ముందుగానే ఈ క్రింది చిరునామాకు లేఖ రాయాలి - ప్రజా సంబంధాల అధికారి, తిరుమల తిరుపతి దేవస్థానాలు %ుఐ% పరిపాలనా భవనం K.T . రోడ్, తిరుపతి, AP, 517501ఫోన్ నెం.0877 - 2264392

వారు ప్రొసీడింగ్స్ కాపీని PRO కార్యాలయం నుండి ఒక దరఖాస్తు ఫారమ్ లేదా వారి మొబైల్ ఫోన్లో SMSతో పాటు పొందుతారు.

టీమ్ లీడర్ దరఖాస్తు ఫారమ్ యొక్క జిరాక్స్ కాపీలను తీసుకొని దానిని తన సభ్యులకు పంపిణీ చేయాలి, దానిని నింపి శ్రీవారి సేవా సదన్ కార్యాలయానికి సేవ కోసం రిపోర్ట్ చేస్తున్నప్పుడు పాస్పోర్ట్ సైజు ఫోటో మరియు ID ప్రూఫ్తో పాటు తీసుకురావాలి.

లేదా టీమ్ లీడర్ SMS అందుకుంటే, అతను లేదా ఆమె తన బృందంలోని ప్రతి సభ్యుని ఫోటో మరియు ID-ప్రూఫ్ను శ్రీవారి సేవా సదన్కు సేవ కోసం రిపోర్ట్ చేస్తున్నప్పుడు తీసుకురావాలి మరియు తిరుమలలోని దరఖాస్తు ఫారమ్లను నింపాలి.

సేవ కోసం రిపోర్ట్ చేస్తున్న శ్రీవారి సేవకుల ఫోటోలు బయో-మెట్రిక్ కెమె రాలలో బంధించబడుతున్నాయి మరియు ప్రతి వ్యక్తి యొక్క డేటాను కార్యాలయంలో నిర్వహిస్తున్నారు.

వాలంటీర్లకు తరువాత వారి గుర్తింపు అయిన నారింజ రంగు స్కార్ఫ్లు జారీ చేయబడతాయి మరియు వారి సేవ పూర్తయ్యే వరకు వారు వాటిని జాగ్రత్తగా నిర్వహించాల్సి ఉంటుం. వారి సేవ పూర్తయిన తర్వాత వారు స్కార్ఫ్లను తిరిగి అందజేస్తారు

**శ్రీవారి సేవకులకు మార్గదర్శకాలు:**

ప్రతి సమూహంలో కనీసం 10 మంది సభ్యులు ఉండాలి
జట్టు నాయకులు పిల్లలు, వృద్ధులు మరియు అనారోగ్యంతో ఉన్న వ్యక్తులను సేవ కోసం తీసుకురావద్దు
శ్రీవారి సేవకులు సేవకు రిపోర్టింగ్ చేసేటప్పుడు సూచించిన యూనిఫాం అంటే పురుషులు తెల్ల ప్యాంటు మరియు తెల్ల చొక్కా, మహిళలు అదే రంగు బ్లౌజ్తో ఆకుపచ్చ చీర ధరించాలి మరి యు వారి పేర్కొన్న మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలి
శ్రీవారి సేవకులు వారికి కేటాయించిన చోట సేవ చేయాలి మరియు ఆలయ విధులను నిర్వర్తించాలని పట్టుబట్టకూడదు
శ్రీవారి సేవ పూర్తిగా స్వచ్ఛంద సేవ. సభ్యుల నుండి డబ్బు వసూలు చేయడం లేదా ఆలయ విధులకు డబ్బు అందిం చడం చట్టవిరుద్ధం. ఎవరైనా దోషులుగా తేలితే, మొత్తం బృందాన్ని రెండేళ్ల పాటు బ్లాక్ లిస్ట్ చేస్తారు
పురుష మరియు మహిళా సేవకులకు లాకర్, బెడ్ షీట్ మరియు మ్యాట్స్ సౌకర్యంతో ప్రత్యేక వసతి కల్పించబడింది మరియు వారు వారి వారి వసతి గృహాలలో మాత్రమే బస చేయాలి
తిరుమలలోని శ్రీవారి సేవా సదన్లో మహిళా శ్రీవారి సేవకులకు వసతి కల్పించబడింది, పురుష సేవకులకు %ూాజ ×××%లోని హాల్ నంబర్ 7 మరియు 8లలో వసతి కల్పించబడింది
తిరుమలలోని ఆస్థాన మండపంలో ప్రతి శుక్రవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల మధ్య జరిగే కౌన్సెలింగ్ తరగతుల్లో శ్రీవారి సేవకులు పాల్గొనాలి



**శ్రీవారి సేవకులకు సౌకర్యాలు:**

వసతి: 2500 కంటే ఎక్కువ మంది శ్రీవారి సేవకులకు లింగ పరంగా వసతి కల్పించబడింది. దాదాపు 750 మంది స్వచ్ఛంద సేవకులు ఉన్న శ్రీవారి సేవా సదన్లో మహిళా సేవకులకు వసతి కల్పిస్తుండగా, దాదాపు 400 మంది స్వచ్ఛంద సేవకులు ఉన్న PAC IIIలోని హాల్ నంబర్ 7 మరియు 8లలో పురుష స్వచ్ఛంద సేవకులకు వసతి కల్పించబడింది.

ప్రతి సంవత్సరం జరిగే బ్రహ్మోత్సవాలు, వేసవి సెలవులు, వైకుంఠ ఏకాదశి వంటి ఉత్సవాల సమయంలో 2500 మందికి పైగా శ్రీవారి సేవా వాలంటీర్లను సేవలందించడానికి ఆహ్వానిస్తున్నారుబీ %ూాజ ××%లోని హాల్స్ నెం.5, 6, 7 మరియు 8లలో అదనపు వసతి కల్పించబడింది, ఇక్కడ దాదాపు 500 మంది వాలంటీర్లు బస చేయవచ్చు. ప్రతి వాలంటీర్కు ఉచితంగా లాకర్లు అందించబడతాయి మరియు వారు తాళం మరియు కీలను స్వయంగా తీసుకువస్తారు కాబట్టి వారు లాకర్లకు రూ.200/- జాగ్రత్త డిపాజిట్ చెల్లించాల్సిన అవసరం లేదు.

దర్శన్: శ్రీవారి సేవా వాలంటీర్లు ఒక వారం పాటు సందర్శించే యాత్రికులకు స్వచ్ఛంద సేవ చేయాలి. ఎనిమిదవ రోజు సుపథం ప్రవేశం ద్వారా వారికి ఉచిత దర్శనం కల్పించబడుతుంది.

లడ్డు ప్రసాదం: శ్రీవారి సేవకులకు ఒక్కొక్కరికి రూ.10 సబ్సిడీ ధరకు మూడు లడ్డూలు అందిస్తున్నారు.

**శ్రీవారి సేవ - టిటిడికి సహాయక విభాగం:**

శ్రీవారి సేవా స్వచ్ఛంద సేవ టిటిడికి యాత్రికుల రద్దీ నిర్వహణలో మరియు మానవశక్తి సంక్షోభాన్ని పూడ్చడంలో పరిపాలనా యంత్రాంగంలో ముఖ్యమైన సహాయక సంస్థలలో ఒకటిగా మారింది. శ్రీవారి సేవకుల సేవలను తిరుమల లోని డజనుకు పైగా ప్రాంతాలలో ఉపయోగించారు, వీటిలో నిఘా, ఆరోగ్యం, అన్నప్రసాదం, ఉద్యానవనం, వైద్యం, లడ్డూ ప్రసాదం, ఆలయం, రవాణా, కళ్యాణకట్ట, పుస్తక దుకాణాలు మొదలైనవి ఉన్నాయి.



పరాకామణి సేవ: శ్రీవారి సేవకు యాత్రికుల నుండి అఖండ స్పందన వచ్చిన తరువాత, టిటిడి పరకామణి సేవ అనే కొత్త సేవను ప్రారంభించింది, ఇక్కడ శ్రీవారి హుండిలో అనేక మంది యాత్రికులు సమర్పించిన కరెన్సీ కానుకల లెక్కింపు మరియు లెక్కింపు జరుగుతుంది. ప్రభుత్వ రంగ, జాతీయ బ్యాంకులు మరియు భీమా సంస్థల నుండి 35-65 సంవత్సరాల మధ్య వయస్సు గల పదవీ విరమణ చేసిన లేదా సేవలో ఉన్న ఉద్యోగుల కోసం ఉద్దేశించిన ఈ ప్రత్యేక సేవను టిటిడి ఆగస్టు 17, 2012న ప్రారంభించింది. ఇప్పటివరకు నాలుగు దక్షిణ భారత రాష్ట్రాల నుండి 117 బ్యాచ్లలో 5700 మంది సేవకులు పరకామణి సేవలో పాల్గొన్నారు.

లడ్డు ప్రసాద సేవ: ధర్మ దర్శనం (ఉచిత) మరియు దివ్య దర్శనం (పాదచారుల మార్గం) యాత్రికుల కోసం లడ్డు టోకెన్లను జారీ చేస్తున్న మరో వినూత్న సేవ లడ్డు ప్రసాద సేవను టిటిడి జనవరి 13, 2013న ప్రారంభించింది. సాధా రణంగా టిటిడి పైన పేర్కొన్న దర్శన వర్గాలను ఇష్టపడే ప్రతి యాత్రికుడికి లడ్డుకు రూ.10 సబ్సిడీ రేటుతో లడ్డు టోకెన్పై రెండు లడ్డులను అందిస్తుంది. లడ్డు ప్రసాద సేవకులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ %×% కౌంటర్లలో ఈ యాత్రికులకు ఈ టోకెన్లను జారీ చేస్తారు. మార్గదర్శకాలు పరకామణి సేవ మాదిరిగానే ఉంటాయి. ఇప్పటివరకు 74 బ్యాచ్లలో 1282 మంది సేవకులు సందర్శించే యాత్రికులకు అద్భుతమైన సేవలను అందించారు.

నేడు శ్రీవారి సేవ దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 50 వేలకు పైగా సేవకులతో టిటిడి యొక్క ప్రధాన సహాయక సంస్థలలో ఒకటిగా మారింది. రాబోయే సంవత్సరాల్లో, తిరుమలలో రూ.70 కోట్ల అంచనా వ్యయంతో ఒకేసారి దాదాపు 4000 మంది శ్రీవారి సేవకులను ఉంచడానికి ఒక భారీ భవన సముదాయాన్ని నిర్మించాలని టిటిడి ఆలోచిస్తున్నందున శ్రీవారి సేవ మరింత స్థాయికి చేరుకుంటుంది. యోగా, ధ్యానం మరియు యాత్రికుల సేవపై ఓరియంటేషన్ తరగతిపై ప్రతిరోజూ వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడానికి టిటిడి ఈ భవనంలో ప్రత్యేక సమావేశ మరియు ప్రార్థన మందిరాన్ని కూడా ప్లాన్ చేస్తోంది. తిరుపతిలోని దాని ఉప దేవాలయాలు, రైల్వే మరియు బస్ స్టేషన్లలో కూడా ఈ సేవా భావనను వ్యాప్తి చేయడానికి టిటిడి సిద్ధంగా ఉంది.

బి.వి.రమణ 94407 40015



### భక్తులు యాత్రికులకు సేవ చేయగలిగే ప్రాంతాలు




1. అన్నదానం. 2. క్యూ లైన్లు. 3. కల్యాణ కట్ట. 4. తోటలు. 5. లడ్డూ కౌంటర్లు. 6. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 7. ఉచిత బస్సు. 8. యాత్రికుల సౌకర్యాల సముదాయాలు (యాస్త్రిసదన్స్). 9 . సమాచార కేంద్రాలు. 10.విజిలెన్స్. 11.ఆరోగ్యం. 12. సెంట్రల్ రిసెప్షన్ ఆఫీస్ 3. శ్రీవారి తులాబారం. 14. బస్ స్టాప్లు. 15. పుష్కరిణి మొదలైనవి.

### ఎన్నారైల ఉత్సాహం



శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తులకు సేవ చేసే అవకాశం కల్పించడం చాలా గొప్ప విషయమని ఈవో జె శ్యామల రావు అన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అనేక రాష్ట్రాల నుండి శ్రీవారి సేవకులు తిరుమలకు వచ్చి సేవలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. త్వరలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాల నిపుణులైన ఎన్.ఆర్.ఐలు కూడా స్వచ్ఛందంగా సేవలు అందించడానికి ముందుకు వస్తున్నారని ఆయన చెప్పారు. టీటీడీలో శ్రీవారి సేవలను ప్రపంచవ్యాప్తం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈవో జె శ్యామల రావు అధికారులను ఆదేశించామన్నారు. వైద్య రంగంలోని వివిధ విభాగాల వైద్యులతో పాటు ఇతర రంగాల నిపుణులు కూడా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని ఈవో తెలిపారు.

# బుమ్రా ను రెండు టెస్టుల్లోనూ ఆడించండి: కుంబ్లే



అండర్సన్-సచిన్ డెండూల్కర్ ట్రోఫీలో భాగంగా భారత్-ఇంగ్లండ్ మధ్య నాలుగో టెస్టు జూలై 23 నుంచి మాంచెస్టర్ వేదికగా ప్రారంభం కానుంది. ప్రస్తుతం ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ జట్టు 2-1 ఆధిక్యంలో ఉంది. లార్డ్స్ టెస్టులో గెలవాల్సిన మ్యాచ్‌లో మెన్ ఇన్ బ్లూ ఓడిపోవడంతో సిరీస్‌లో వెనకబడింది. ఈ క్రమంలో మాంచెస్టర్‌లో ఎలాగైనా గెలిచి మూడో టెస్టు ఓటమికి బదులు తీర్చుకోవాలని భారత జట్టు భావిస్తోంది. ఈ క్రమంలో టీమిండియా మాజీ కెప్టెన్ అనిల్ కుంబ్లే కీలక వ్యాఖ్యలు చేశాడు. ఈ సిరీస్‌లో మిగిలిన రెండు మ్యాచ్‌లలోనూ భారత పేసర్ గుర్రం జస్ప్రీత్ బుమ్రాను ఆడించాలని టీమ్‌మెనెజ్‌మెంట్‌ను కుంబ్లే సూచించాడు.?కాగా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా ఇంగ్లండ్ పర్యటనలో కేవలం మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడతాడని జట్టు సెలక్షన్ సమయంలోనే బీసీసీఐ సెలక్షన్ కమిటీ స్పష్టం చేశాడు. ఇందులో భాగంగానే తొలి టెస్టులో ఆడిన బుమ్రా.. రెండు మ్యాచ్‌కు విశ్రాంతి తీసుకున్నాడు. ఈ స్పీడ్ స్టార్ తిరిగి లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్టులో ఆడాడు. ఇప్పుడు కీలకమైన నాలుగో టెస్టులో కూడా బుమ్రా ఆడాలని పలువురు మాజీలు డిమాండ్ చేస్తున్నారు."ఇండియన్ టీమ్ మెనెజ్‌మెంట్‌లో నేను భాగమై ఉంటే బుమ్రాను కచ్చితంగా మాంచెస్టర్ టెస్టులో ఆడిస్తాను. ఎందుకంటే భారత జట్టుకు ఆ మ్యాచ్ చాలా కీలకం. ఒకవేళ ఈ మ్యాచ్‌లో భారత్ ఓడిపోతే సిరీస్ కథ ముగిసినట్లే. బుమ్రా నాలుగో టెస్టులోనూ కాదు ఆఖరి మ్యాచ్‌లో కూడా ఆడాలి.ముందే మూడు మ్యాచ్‌లు ఆడుతానని బుమ్రా చెప్పొండచ్చు. కానీ ఈ సిరీస్ తర్వాత అతడికి చాలా విశ్రాంతి లభిస్తోంది. కాబట్టి

# క్రికెటర్ వైభవ్ సంపాదన ఎంత?



భారత క్రికెట్ జట్లు ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఉన్నాయి. శుబ్‌మన్ గిల్ సారథ్యంలోని పురుషుల జట్టు టెస్టు సిరీస్ ఆడుతుంటే.. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలోని మహిళల టీమ్ పరిమిత ఓవర్ల సిరీస్‌లో ఆతిథ్య జట్టుతో తలపడుతోంది.మరోవైపు.. ఆయుశ్ మాత్రే, వైభవ్ సూర్యవంశీ వంటి నయా ఐపీఎల్ సంచనాలతో కూడిన భారత అండర్-19 జట్టు కూడా ప్రస్తుతం ఇంగ్లండ్‌లోనే ఉంది. ఇంగ్లండ్ యువ జట్టుతో ఐదు యూత్ వన్డేలు పూర్తి చేసుకున్న ఈ టీమ్ 3-2తో సిరీస్‌ను కైవసం చేసుకుంది.ధనాధన్.. ఫటాఫట్‌ఈ సిరీస్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడిన వైభవ్ సూర్యవంశీ మరోసారి హాట్‌టాపిక్ అయిపోయాడు. అతడి ఆటను చూసేందుకు వందల కిలోమీటర్లు ప్రయాణించి అభిమానులు స్టేడియాలకు వస్తున్నారంటే అతడి క్రేజ్ ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు. అందుకు తగ్గట్లుగానే ధనాధన్ దంచికొడుతూ క్రికెట్ ప్రేమికులకు కనువిందు చేస్తున్నాడు వైభవ్.ముఖ్యంగా ఇంగ్లండ్ అండర్-19 జట్టుతో నాలుగో వన్డేలో వైభవ్ సూర్యవంశీ 52 బంతుల్లోనే శతక్కొట్టడం ఇంగ్లండ్ టూర్ మొత్తంలో హైలైట్‌గా నిలిచింది. ఇక భారత్- ఇంగ్లండ్ మధ్య తొలి యూత్ టెస్టులోనూ పద్నాలుగేళ్ల ఈ చిచ్చరపిడుగు రాణించాడు. తొలి ఇ?న్నింగ్స్ (14)లో విఫలమైనా.. రెండో ఇన్నింగ్స్‌లో అర్ధ శతకం (56) సాధించాడు. అంతేకాదు.. ఈ పార్ట్‌టైమ్ స్పిన్నర్ రెండు వికెట్లు కూడా పడగొట్టాడు.ఇప్పటికే కోటీశ్వరుడిగాఇదిలా ఉంటే.. వైభవ్ సూర్యవంశీ ఇప్పటికే కోటీశ్వరుడైన సంగతి తెలిసిందే. ఐపీఎల్-2025 మెగా వేలం సందర్భంగా ఈ బిహార్ కుర్రాడిని రాజస్తాన్ రాయల్స్ ఏకంగా 1.1 కోట్లకు కొనుగోలు చేసింది. అందుకు తగ్గట్లుగానే ఫాస్టెస్ట్ సెంచరీతో పైసా వసూల్ ప్రదర్శన ఇచ్చాడు వైభవ్.ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా వైభవ్ ఎంత సంపాదిస్తున్నాడన్న అంశంపై నెటిజన్లు ఆరా తీస్తున్నారు. భారత క్రికెట్ నియంత్రణ మండలి నిబంధనల ప్రకారం.. స్లాబుల ప్రకారం అండర్-19 ప్లేయర్లకు రోజుకు రూ. 20 వేల చొప్పున ఫీజు అందుతుంది. అయితే, తుదిజట్టులో ఉన్న ఆటగాళ్లకే ఈ మొత్తం దక్కుతుంది. రిజర్వు ప్లేయర్లకు ఇందులో సగం అంటే రూ. 10 వేలు మాత్రమే ఇస్తారు.ఇప్పటికి రూ. 1.80 లక్షలుఈ లెక్కన వైభవ్ ఐదు యూత్ వన్డేల్లోనూ ఆడాడు కాబట్టి.. ఒక్కో మ్యాచ్‌కు రూ. 20 వేల చొప్పున ఐదింటికి రూ. లక్ష లభిస్తుంది. అదే విధంగా.. నాలుగు రోజుల యూత్ టెస్టుగానూ రోజుకు రూ. 20 వేల చొప్పున ఎనభై వేలు అతడికి  మూడు వన్డేల సిరీస్‌లోనూ తొలి మ్యాచ్ గెలిచి.. శుభారంభం అందుకుంది.

# ప్రపంచ హాకీ జట్లు మేలుకోవాలి: పీఆర్ శ్రీజేశ్



అంతర్జాతీయ హాకీ సమాఖ్య  ప్రొ లీగ్ టోర్నీ భారత జట్టుకు పాఠంలాంటిదని భారత మాజీ కెప్టెన్, హాకీ దిగ్గజం పీఆర్ శ్రీజేశ్  అన్నాడు. వచ్చే ఏడాది జరిగే ఆసియా క్రీడలు, ప్రపంచకప్‌కు ముందు మనకిది మేలుకొలుపు సంకేతమని చెప్పాడు. నెదర్లాండ్స్, బెల్జియం సంయుక్తంగా నిర్వహించే ప్రపంచకప్ వచ్చే ఏడాది ఆగస్టు 15 నుంచి 30 వరకు జరుగుతుంది. అనంతరం జపాన్ ఆతిథ్యమిచ్చే ఆసియా క్రీడలు సెప్టెంబర్ 19 నుంచి 4 వరకు జరుగుతాయి. కాగా యూరోపియన్ అంచె ప్రొ లీగ్ పోటీల్లో భారత జట్లు తీవ్రంగా నిరాశపరిచాయి. తొమ్మిది జట్లు పోటీపడిన యూరోపియన్ అంచెలో భారత పురుషుల జట్టు ఎనిమిదో స్థానంలో నిలిచింది. ఆఖరిదాకా పోరాడారు అయితే ఫలితాలు నిరాశపరిచినప్పటికీ భారత ఆటగాళ్ల ప్రదర్శన మరీ అంత తీసికట్టుగా ఏమీ లేదని ప్రస్తుతం భారత అండర్%-%21 జట్టుకు హెడ్ కోచ్‌గా ఉన్న శ్రీజేశ్ చెప్పుకొచ్చాడు.అక్టోబర్‌లో జరిగే వేదాంత ఢిల్లీ హాఫ్ మారథాన్‌కు సంబంధించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన శ్రీజేశ్ మీడియాతో మాట్లాడుతూ 'నిజానికి మన ఆటగాళ్లు బాగానే ఆడారు. ప్రతీ మ్యాచ్‌లోనూ గోల్స్ కోసం ఎన్నో అవకాశాల్ని సృష్టించారు. గెలిచేందుకు ఆఖరిదాకా పోరాడారు. కొన్నిసార్లు ఇంతబాగా ఆడినప్పటికీ దురదృష్టవశాత్తూ నిరుత్సాహకర ఫలితాలు వస్తాయి. యూరోప్‌లో సరిగ్గా అదే జరిగింది' అని వివరించాడు.ఆ అంచె పోటీల కోసం చక్కగా సన్నద్ధమైనప్పటికీ మైదానంలో ఫలితాలే ప్రతికూలమయ్యాయన్నాడు. అయితే ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని ఆసియా కప్, ప్రపంచకప్ మెగా ఈవెంట్లకు మరింత మెరుగ్గా సిద్ధమవ్వాల్సిన ఆవశ్యకతను యూరోపియన్ అంచె పోటీలు తెలియజేస్తున్నాయని చెప్పాడు.కోచ్‌గా ప్రయాణం ఎలా ఉందంటే?కాగా టోక్యో, పారిస్ వరుస ఒలింపిక్స్‌లో భారత జట్టు కాంస్య పతకాలు గెలుపొందడంలో కీలకపాత్ర పోషించిన శ్రీజేశ్.. సుదీర్ఘమైన కెరీర్‌కు వీడ్కోలు పలికిన అనంతరం కోచింగ్ బాధ్యతలు చేపట్టాడు. అండర్%-%21 జూనియర్ పురుషుల జట్టుకు హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు.ఈ కోచింగ్ ప్రయాణంపై మాట్లాడుతూ ఆటగాడిలాగే రొటీన్‌గా ఉందన్నాడు. ఉదయమే నిద్రలేవడం, ప్లేయర్లకు వార్మప్ తదుపరి శిక్షణ ఇవ్వడం, తదుపరి ట్రెయినింగ్ సెషన్ వ్యవహారాలు చక్కదిద్దడం, విశ్లేషించడం జరుగుతోందన్నాడు. అప్పుడు అటగాడిగా ఎక్కువగా శారీరకంగా శ్రమిస్తే ఇప్పుడు కోచ్‌గా మానసికంగా ఎక్కువ శ్రమించాల్సి వస్తోందని చెప్పుకొచ్చాడు. ఈ ఏడాది చెన్నై, మదురై నగరాల్లో నవంబర్ 28 నుంచి డిసెంబర్ 10 వరకు జరిగే జూనియర్ ప్రపంచకప్ కోసం జట్టును తీర్చిదిద్దే పనిలో ఉన్నానని చెప్పాడు.ముందుగా ఒక్కో మ్యాచ్ గెలవడం, క్వార్టర్స్ చేరడం తమ లక్ష్యాలుగా ఉన్నాయన్నాడు. చిరకాల ప్రత్యర్థులు (భారత్, పాక్) ఒకే పూల్ (బి)లో ఉన్నప్పటికీ దీనిపై అనవసరంగా చర్చించి కుర్రాళ్లపై ఒత్తిడి పెంచదల్చుకోలేదని పేర్కొన్నాడు.

# టెన్నిస్‌కి గుడ్ బాయ్ చెప్పిన జెనీ బుచార్డ్



మాంట్రియల్: కెనడా టెన్నిస్ స్టార్ జెనీ బుచార్డ్ తన కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించింది. మాంట్రియల్ ఓపెన్ టోర్నీ అనంతరం ఆటకు వీడ్కోలు పలుకుతానని గురువారం ప్రకటించింది. ఈ ఏడాది ఆఖరి గ్రాండ్‌స్లామ్ టోర్నీ అయిన యూఎస్ ఓపెన్‌కు ముందు సన్నాహక టోర్నీగా నిర్వహించే 'నేషనల్ బ్యాంక్ ఓపెన్' త్వరలో మాంట్రియల్‌లో జరుగుతుంది.'ప్రతీ దానికి టైమ్ ఉంటుంది. అలాగే నేను నిష్క్రమించే టైమ్ వచ్చి?ంది. ఎక్కడ కెరీర్‌ను మొదలు పెట్టానో అక్కడే టెన్నిస్‌ను ముగించబోతున్నాను' అని సోషల్ మీడియాలో బుచార్డ్ పోస్ట్ చేసింది. కెరీర్‌లో 299 విజయాలు, 230 పరాజయాల రికార్డును కలిగిన బుచార్డ్ 2023లో కెనడా గెలిచిన బిల్లీ జీన్ కింగ్ కప్‌లో కీలకపాత్ర పోషించింది. 2014లో బుచార్డ్ సూపర్ ఫామ్ చాటుకుంది.ఆ ఏడాది వింబుల్డన్‌లో రన్నరప్‌గా నిలిచిన ఈ కెనడా స్టార్ ఆస్ట్రేలియన్, ఫ్రెంచ్ ఓపెన్‌లలో సెమీఫైనల్ దాకా పోరాడింది. తద్వారా కెరీర్ బెస్ట్ ఐదో ర్యాంక్‌కు ఎగబాకింది. అయితే మరుసటి ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్‌లోనూ క్వార్టర్స్ చేరిన ఆమెకు యూఎస్ ఓపెన్ చేసిన గాయం కెరీర్‌ను దెబ్బతీసింది.2015లో యూఎస్ ఓపెన్‌లో ప్రిక్వార్టర్స్ చేరిన ఆమె లాకర్ రూమ్ వద్ద జారిపడింది. దీంతో కన్‌కషన్‌కు గురైన ఆమె టోర్నీ నుంచి అర్ధంతరంగా వైదొలగింది. దీనిపై యూఎస్ ఓపెన్ నిర్వాహకులపై విమర్శలు వచ్చాయి. సరైన ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఆమె గాయపడిందని జ్యూరీ విచారణలో తేలింది.

# చెస్‌లో కార్ల్సన్‌కు షాక్




లాస్ వేగస్: మరోసారి భారత చెస్ ప్లేయర్ చేతిలో నార్వే దిగ్గజం, ప్రపంచ మాజీ చాంపియన్, వరల్డ్ నంబర్‌వన్ మాగ్నస్ కార్ల్సన్‌కు ఓటమి ఎదురైంది. ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ టూర్ చెస్ టోర్నీలో భాగంగా భారత యువ గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానందతో జరిగిన గేమ్‌లో కార్ల్సన్ ఓడిపోయాడు. 'వైట్ గ్రూప్'లో భాగంగా జరిగిన నాలుగో రౌండ్ గేమ్‌లో తెల్ల పావులతో ఆడిన ప్రజ్ఞానంద 39 ఎత్తుల్లో కార్ల్సన్‌ను ఓడించాడు. ఓవరాల్‌గా అన్ని ఫార్మాట్‌లలో (క్లాసికల్, ర్యాపిడ్, బ్లిట్జ్, ఫ్రీస్టయిల్, ఆన్‌లైన్) కార్ల్సన్‌పై ప్రజ్ఞానందకిది ఎనిమిదో విజయం కావడం విశేషం.2022లో ఎయిర్‌థింగ్స్ మాస్టర్స్, చెస్‌ఏబల్ మాస్టర్స్ టోర్నీలలో ఒక్కోసారి, క్రిప్టో కప్ (ఆన్‌లైన్) టోర్నీలో మూడుసార్లు కార్ల్సన్‌ను ఓడించిన ప్రజ్ఞానంద... 2024లో పోలాండ్‌లో జరిగిన సూపర్‌బెట్ టోర్నీలో, నార్వే ఓపెన్ టోర్నీలో ఒక్కోసారి విజయం సాధించాడు.  ఇటీవల క్రొయేషియాలో జరిగిన సూపర్ యునైటెడ్ ర్యాపిడ్, బ్లిట్జ్ చెస్ టోర్నీలో క్లాసికల్ వరల్డ్ చాంపియన్, భారత స్టార్ దొమ్మరాజు గుకేశ్ చేతిలోనూ కార్ల్సన్ ఓడిపోయాడు. ఫ్రీస్టయిల్ చెస్ టోర్నీలో ఎనిమిది మంది మేటి ప్లేయర్లు ఉన్న 'వైట్ గ్రూప్'లో ప్రజ్ఞానంద 4.5 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి క్వార్టర్ ఫైనల్ దశకు అర్హత సాధించాడు. 'వైట్ గ్రూప్' నుంచి నొదిర్‌బెక్ అబ్దుసత్తారోవ్ (ఉజ్బెకిస్తాన్), సిందరోవ్ (ఉజ్బెకిస్తాన్), అరోనియన్ (అమెరికా) కూడా క్వార్టర్ ఫైనల్ చేరుకున్నారు. మరోవైపు ఇదే టోర్నీలో ఆడుతున్న తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ ఇరిగేశి అర్జున్ కూడా క్వార్టర్ ఫైనల్ చేరుకున్నాడు. 'బ్లాక్ గ్రూప్'లో పోటీపడ్డ అర్జున్ 4 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు. 'బ్లాక్ గ్రూప్' నుంచి నకమురా, హాన్స్ నీమన్, కరువానా (అమెరికా) కూడా క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు.

# మళ్లీ ఓడిన సాత్విక్-చిరాగ్ జోడీ



టోక్యో: అందివచ్చిన అవకాశాలను వృథా చేసుకున్న భారత బ్యాడ్మింటన్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్%-%చిరాగ్ శెట్టి జపాన్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-750 టోర్నీ నుంచి నిష్క్రమించింది. గురువారం జరిగిన పురుషుల డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 15వ ర్యాంక్ ద్వయం సాత్విక్-చిరాగ్ 22-24, 14-21తో ప్రపంచ ఆరో ర్యాంక్ జోడీ లియాంగ్ కె వెంగ్%-%వాంగ్ చాంగ్ (చైనా) చేతిలో ఓడిపోయింది. కావడం గమనార్హం. 44 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో భారత జోడీ రెండు గేముల్లోనూ ఆధిక్యంలో నిలిచి ఆ తర్వాత దానిని చేజార్చుకుంది. తొలి గేమ్‌లో 9-6తో, రెండో గేమ్‌లో 10-6తో ఆధిక్యంలోకి వెళ్లినఓవరాల్‌గా లియాంగ్-వాంగ్ జంట చేతిలో సాత్విక్%-%చిరాగ్ జోడీకిది ఆరో పరాజయం కావడం గమనార్హం. 44 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో భారత జోడీ రెండు గేముల్లోనూ ఆధిక్యంలో నిలిచి ఆ తర్వాత దానిని చేజార్చుకుంది. తొలి గేమ్‌లో 9-6తో, రెండో గేమ్‌లో 10-6తో ఆధిక్యంలోకి వెళ్లిన సాత్విక్%-%చిరాగ్ ఈ ఆధిక్యాన్ని కాపాడుకోలేకపోయారు. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్... మహిళల సింగిల్స్‌లో అనుపమ కూడా ప్రిక్వార్టర్ ఫైనల్లో ఓడిపోయారు. దాంతో ఈ టోర్నీలో భారత క్రీడాకారుల కథ ముగిసింది.

ప్రపంచ ఏడో ర్యాంకర్ కొడాయ్ నరోకా (జపాన్)తో జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ 18వ ర్యాంకర్ లక్ష్య సేన్ 19-21, 11-21తో ఓటమి పాలయ్యాడు. నరోకా చేతిలో లక్ష్య సేన్‌కిది ఐదో పరాజయం. ప్రపంచ రెండో ర్యాంకర్ వాంగ్ జి యి (చైనా)తో జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ 42వ ర్యాంకర్ అనుపమ 21%-13, 11-21, 12-%21తో పోరాడి ఓడిపోయింది. 55 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో అనుపమ తొలి గేమ్‌ను సొంతం చేసుకున్నా... అదే జోరును కొనసాగించలేకపోయింది.

# స్వర్ణం సాధించిన సుజిత్



బుడాపెస్ట్ (హంగేరి): పొలియాక్ ఇమ్రె-వర్గా యానోస్ స్మారక అంతర్జాతీయ ర్యాంకింగ్ రెజ్లింగ్ టోర్నమెంట్‌లో భారత్‌కు తొలి రోజు రెండు పతకాలు లభించాయి. పురుషుల ఫ్రీస్టయిల్ విభాగంలో సుజీత్ (65 కేజీలు) స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకోగా... రాహుల్ (57 కేజీలు) కాంస్య పతకాన్ని దక్కించుకున్నాడు. ఫైనల్లో సుజీత్ 5-1 పాయింట్ల తేడాతో అలీ రహీమ్‌జాదే (అజర్‌బైజాన్)పై గెలుపొందాడు. అంతకుముందు సెమీఫైనల్లో సుజీత్ 6-1తో వాజ్‌జెన్ తెవాన్‌యాన్ (అర్మేనియా)పై, క్వార్టర్ ఫైనల్లో 11-0తో అర్సమెర్‌జుయెవ్ (ఫ్రాన్స్)పై, తొలి రౌండ్‌లో 11-0తో ఇస్లాం దుదయెవ్ (అల్బేనియా)పై విజయం సాధించాడు. కాంస్య పతక బౌట్‌లో రాహుల్ 4-0తో నిక్లాస్ స్టెచెలె (జర్మనీ)పై నెగ్గాడు. అంతకుముందు సెమీఫైనల్లో రాహుల్ 6-7 పాయింట్ల తేడాతో ల్యాక్ జోసెఫ్ (అమెరికా) చేతిలో ఓడిపోయాడు.

సూర్య
హైదరాబాద్
శనివారం
19 జూలై 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# 'ఆంధ్రా కింగ్ తాలూకా' ఫస్ట్ సింగిల్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని యూనిక్ ఎంటర్టైనర్ ఆంధ్రా కింగ్. మహేష్ బాబు పి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రానికి వివేక్ మెర్విన్ సంగీతం అందించారు. ఫస్ట్ ట్రాక్ నువ్వుంటే చాలే ప్రోమోస్ పాట పై చాలా బజ్ క్రియేట్ చేశాయి. మేకర్స్ లిరికల్ వీడియోను రిలీజ్ చేయడంతో మ్యూజిక్ ప్రమోషన్లను ప్రారంభించారు. ప్రేమకు హార్ట్ బీట్ ఉంటే అది 'నువ్వుంటే చాలే' లాగానే వుంటుంది. ఈ మెస్మరైజ్ సాంగ్ ఫస్ట్ నోట్ నుంచే మనల్ని అలరిస్తోంది. మ్యూజికల్ మ్యాజిక్, ఆర్కెస్ట్రేషన్, అకౌస్టిక్స్ అద్భుతంగా వున్నాయి. ఇది వెంటనే ఆల్-టైమ్ ఫేవరెట్ లవ్ సాంగ్స్ ప్లేలిస్టు లో చేరుతుంది. రామ్ పోతినేని తొలిసారిగా లిరిక్ రైటర్ గా మారారు. నువ్వుంటే చాలే పాటలోని సాహిత్యం పోయెటిక్ గా వుంది. ప్రతిలైన్ మనసుని తాకుతుంది. ప్రేమ నిజమైన నిర్వచ నాన్ని కనుగొనడానికి హీరో చేసే ప్రయాణంలా అనిపిస్తుంది. ప్రేమని నిర్వచించలేమని, కేవలం అనుభవించగలమని తెలియ జేస్తోంది. ఈ పాట ఒక చిన్న కథలా అనిపిస్తుంది. ఇది భావోద్వేగాలతో ప్రయా ణించే అను భూతిని ఇస్తుంది. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ వోకల్స్ కట్టిపడే శాయి. కోరస్‌లోని వోకల్ లేయర్స్ అద్భుతంగా వున్నాయి. హుక్ ఫ్రేజ్ మెమరబుల్‌గా వుంది. అద్భుతమైన రియల్ లోకేషన్స్ షూట్ చేసిన ప్రతి ఫ్రేమ్ ఒక పెయింటింగ్ లాగా కనిపిస్తుంది. రామ్ చర్మిషా, భాగ్యశ్రీ ఎలిగెన్స్ కలిసి, వారి కెమిస్ట్రీ ప్రేమని అనుభూతి చెందేలా చేసింది.



# 'సార్ మేడమ్'

## హైలీ ఎంటర్‌టైనింగ్ ట్రైలర్



వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతి, వెరీ ట్యాలెంటెడ్ నిత్యా మేనన్ జంటగా నటిస్తున్న రోమ్ కామ్ ఫ్యామిలీ డ్రామా 'సార్ మేడమ్'. "A Rugged Love Story" అనేది ట్యాగ్ లైన్. పాండిరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్ పై సెందిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విదిదలైన 'సార్ మేడమ్' టీజర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ 'సార్ మేడమ్' ట్రైలర్ రిలీజ్ చేశారు. ''నాతో వస్తే లైఫ్ ఎలా ఉంటుందో ఆలోచించకుండా నేనే కావాలని వచ్చేశావు. మా అమ్మానాన్నే నన్ను ఇలా చూసుకోలేదని వాళ్ళే తిట్టుకునే విధంగా నిన్ను చూసుకుంటా' అని విజయ్ సేతుపతి డైలాగ్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. విజయ్ సేతుపతి, నిత్యామీనన్ మధ్య వచ్చే గొడవలు చాలా ఎంటర్టైనింగ్ గా ఉన్నాయి. పెళ్లి చూపులు, పెళ్లి లాంటి బ్యూటిఫుల్ ఎమోషన్స్ తో మొదలైన ట్రైలర్ 'మమ్మల్నిద్దర్నీ విడదీసేయండి' అని నిత్యామీనన్ చెప్పిన డైలాగ్ తో ఊహించని మలుపు తీసుకోవడం ఇంట్రెస్టింగ్గా ఉంది. పరోటా మాస్టర్ గా విజయ్ సేతుపతి కనిపించిన సీన్స్ నవ్వులు పూయించాయి. ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌లో మాస్ యాక్షన్ కూడా ఉండడం మరింత క్యూరియాసిటీ పెంచింది. విజయ్ సేతుపతి మరోసారి తన సహజమైన నటనతో ఆకట్టుకున్నారు. విజయ్ సేతుపతి, నిత్యామీనన్ కెమిస్ట్రీ స్పెషల్ హైలట్ గా నిలిచింది. డైరెక్టర్ పాండిరాజ్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అందించారని ట్రైలర్ చూస్తే అర్థమౌతోంది. సంతోష్ నారాయణన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ ఫన్, ఎమోషన్ ని మరింతగా ఎలివేట్ చేసింది. డిఓపి ఎం సుకుమార్ అందించిన విజువల్స్ బ్యూటీఫుల్ గా వున్నాయి. ఫ్యామిలీ ఎమోషన్, ఫన్, రగ్గడ్ లవ్ స్టోరీ, మాస్ యాక్షన్ తో 'సార్ మేడమ్' ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచింది.

# "ట్రాన్: ఆరీస్" ట్రైలర్ విడుదల



డిస్నీ నుంచి వస్తున్న మెగా సైన్స్ ఫిక్షన్ యాక్షన్ ఎంటర్‌టైనర్ "ట్రాన్: ఆరీస్" తాజాగా ట్రైలర్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ట్రోన్ సిరీస్‌లో ఇది మూడవ భాగం కాగా, టెక్నికల్‌గా హై స్టాండర్డ్‌తో రూపొందిన ఈ ట్రైలర్‌కు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమా కథలో ఓ ఏఐ ప్రోగ్రామ్ ఆరీస్ మానవుల ప్రపంచంలోకి అడుగుపెట్టి అక్కడ ఏం చేయబోతున్నాడన్నదే ప్రధాన ప్లాట్. ఆకాడమీ అవార్డ్ విన్నర్ జారెడ్ లేటో ఆరీస్ పాత్రలో మెరిసిపోనున్నాడు. అలాగే, జెఫ్ బ్రిడ్జస్ మరోసారి ట్రాన్ యూనివర్స్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వడం అభిమానులకు స్పెషల్ ట్రీట్. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, విజువల్స్, విఎఫ్ఎక్స్ అన్నీ అద్భుతంగా ఉండటంతో, సినిమా స్థాయిపై హైప్ పెరుగుతోంది. ముఖ్యంగా నైన్ ఇంచ్ నెల్స్ రూపొందించిన "As Alive As You Need Me To Be" అనే పాట ఇప్పటికే మ్యూజిక్ లవర్స్‌లో వైరల్ అవుతోంది. ట్రాన్: ఆరీస్ సినిమా అక్టోబర్ 10, 2025న తెలుగు, హిందీ, తమిళం, ఇంగ్లీష్ భాషల్లో ఇండియన్ థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. దాదాపు పదేళ్ల తర్వాత ట్రాన్ సిరీస్‌కు వచ్చిన ఈ సరికొత్త వర్షన్‌పై గ్లోబల్ లెవెల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# 'కింగ్‌డమ్' నుంచి హృదయాన్ని తాకే భావోద్వేగ గీతం



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'కింగ్‌డమ్'. సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానున్న 'కింగ్‌డమ్'పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, 'హృదయం లోపల' గీతం విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి రెండవ గీతం 'అన్న అంటేనే' విడుదలైంది. 'కింగ్‌డమ్' నుంచి 'అన్న అంటేనే' గీతాన్ని బుధవారం(జూలై 16) సాయంత్రం విడుదల చేశారు నిర్మాతలు. ఉత్సాహవంతమైన గీతాలతో అందరినీ ఉర్రుతలూగిస్తున్న అనిరుధ్ రవిచందర్.. 'కింగ్‌డమ్' కోసం ఈ భావోద్వేగ గీతాన్ని స్వరపరిచారు. ఈ అద్భుతమైన గీతం హృదయాలను హత్తుకునేలా ఉంది. సోదరభావానికి ఒక వేడుకలా 'అన్న అంటేనే' గీతముంది. వినోదాన్ని అందించే పాటలు ఎన్నో ఉంటాయి. కానీ, బంధాలను గుర్తుచేసే పాటలు, మనసుని తాకే పాటలు అరుదుగా వస్తాయి. అలాంటి అరుదైన గీతమే 'అన్న అంటేనే'. సోదరులుగా విజయ్ దేవరకొండ, సత్యదేవ్ కొత్తగా కనిపిస్తున్నారు. నిజ జీవితంలో అన్నదమ్ముల్లాగా తెరపై కనిపిస్తున్నారు. ఇద్దరూ తమదైన నటన, స్క్రీన్ ప్రెజెన్స్ తో పాటలోని భావోద్వేగ లోతుని చక్కగా పండించారు. ఈ గీతం తోబుట్టువుల ప్రేమకు పరిపూర్ణమైన నివాళిలా ఉంది. 'అన్న అంటేనే' గీతాన్ని అనిరుధ్ స్వరపరచడంతో పాటు ఆలపించడం విశేషం. తనదైన సంగీతంతో, గాత్రంతో అనిరుధ్ మరోసారి కట్టిపడేశారు. వరుస బ్లాక్‌బస్టర్ గీతాలను అందిస్తూ, పాట పాటకు తన స్థాయిని పెంచుకుంటూ వెళ్తున్న అనిరుధ్.. ఇప్పుడు ఈ భావోద్వేగ గీతంతో కొత్త కోణాన్ని ఆవిష్కరించారు. కృష్ణకాంత్ అందించిన సాహిత్యం అందరినీ కదిలించేలా ఉంది.

# 'సుమతీ శతకం'

## ఫస్ట్ లుక్ పోస్టర్



బిగ్ బాస్ అమర్ దీప్ హీరోగా 'సుమతీ శతకం' అనే చిత్రం త్వరలోనే విడుదలకు సిద్ధం అవుతోంది. ఈ మేరకు'సుమతీ శతకం' ఫస్ట్ లుక్ అందరినీ మెప్పించిన సంగతి తెలిసిందే. వింటేజ్ విలేజ్ డ్రామా, లవ్ స్టోరీలా ఈ చిత్రాన్ని కొమ్మాలపాటి శ్రీధర్ సమర్ప ణలో కొమ్మాల పాటి సాయి సుధాకర్ నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ఎం.ఎం. నాయుడు దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సినిమా నుంచి హీరోయిన్ సయాలీ పాత్రకు సంబంధించిన లుక్ రివీల్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్టర్ను చూస్తుంటే ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. ఇక త్వరలో టీజర్‌ను విడుదల చేసి సినిమాపై మరింత అంచనాల్ని పెంచా లని మేకర్లు భావిస్తున్నారు. అభిమానుల అంచనాలకు తగ్గట్టే ఉంటాయని నిర్మాత కొమ్మాలపాటి సాయి సుధాకర్ తెలిపారు. దసరాకి విడుదల చేయాలనే లక్ష్యంతో సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోందని అన్నారు. ఈ చిత్రంలో బిగ్ బాస్ ఫేమ్ అమర్‌దీప్ చౌదరి హీరోగా నటిస్తుండగా, టేస్టీ తేజ ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. మ్యూజిక్ డైరెక్టర్‌గా సుభాష్ ఆనంద్, డైలాగ్ రైటర్‌గా బండారు నాయుడు, ఎడిటర్‌గా నాహిద్ మొహమ్మద్, డీఓపీగా హాలేష్ పని చేస్తున్నారు.

# 'గరివిడి లక్ష్మి'గా

## ఆనంది ఫస్ట్ లుక్



ఇంటెన్స్ స్క్రీన్ ప్రెజెన్స్ ఆకట్టుకునే ఆనంది తన అప్ కమింగ్ మూవీ 'గరివిడి లక్ష్మి'లో అద్భుతమైన పాత్రలో కనిపించనుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఒక డీప్ కల్చర్ ని ప్రజెంట్ చేయబోతోంది. అర్థవంతమైన సినిమాలని రూపొందించడంలో పేరుపొందిన ఈ నిర్మాణ సంస్థ ఇటీవలే ఉత్తరాంధ్ర సంప్రదాయాలను అందంగా చూపిస్తూ జానపదం 'నల జిలకర మొగ్గ'తో అందరి మనసులు గెలుచుకుంది. ఇప్పుడు మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఆనందిని లెజెండరీ 'గరివిడి లక్ష్మి' పాత్రలో పరిచయం చేశారు. హాఫ్ శారీ ధరించి, రిక్షాలో కూర్చున్న ఆనంది, ఒడిలో సంగీత వాయిద్యం హార్మోనియంతో చిరునవ్వుతో కనిపించడం ఆకట్టుకుంది. గరివిడి లక్ష్మి ఒక గొప్ప బుర్రకథ కళాకారిణి. 1990లలో ఉత్తరాంధ్ర ఫోక్ సాంప్రదాయాల్ని బతికించి, ప్రజల్లోకి తీసుకెళ్లినందుకు ఆమెకి ప్రత్యేకమైన గుర్తింపు వచ్చింది. ఆమె పేరే ఇప్పుడు ఆ ప్రాంత చరిత్రలో నిలిచిపోయింది. 'గరివిడి లక్ష్మి' గ్రామీణ జీవనానికి, సంగీత వారసత్వానికి అద్భుతమైన ట్రిబ్యూట్ లా ఉంటుంది. ఇది ఓ ఎమోషనల్ జర్నీ, మన సంస్కృతి మీద ప్రేమతో చేయబడ్డ ఎంటర్‌టైనర్.

# NATSలో హాట్ టాపిక్‌గా 'శంబాల'

యంగ్ హీరో, వెర్సటైల్ యాక్టర్ ఆది సాయి కుమార్ ప్రస్తుతం 'శంబాల : ఎ మిస్టికల్ వరల్డ్' చిత్రంతో అందరినీ ఆకట్టుకునేందుకు రెడీ అవుతున్నారు. ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్ మూవీ టీజర్ అందరిలోనూ ఉత్కంఠను రేకెత్తించిన సంగతి తెలిసిందే.



శంబాల టీం వదిలిన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్, మేకింగ్ వీడియో ఇలా అన్నీ కూడా సోషల్ మీడియా సెన్సేషన్‌గా మారాయి. ఇక తాజాగా నిర్వహించిన నార్త్ అమెరికా తెలుగు సొసైటీ కార్యక్రమంలో 'శంబాల' టీజర్ హాట్ టాపిక్‌గా మారింది. విదేశాలలో తెలుగు సంస్కృతి, సినిమా సెలెబ్రేట్ చేసే ప్రతిష్టాత్మక సమావేశాలలో ఒకటైన నార్త్ అమెరికా తెలుగు సొసైటీ 2025 కార్యక్రమంలో టాలీవుడ్ ప్రముఖులంతా సందడి చేశారు. ఈ క్రమంలో అక్కడ 'శంబాల' టీజర్‌ను ప్రదర్శించారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సుకుమార్, సమంత, శ్రీలీల వంటి టాప్ స్టార్లు హాజరైన ఈ కార్యక్రమం ఘన విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో 'శంబాల' హాట్ టాపిక్‌గా నిలవడం విశేషం. శంభాల టీజర్‌ను సంగీత దర్శకుడు ఎస్ థమన్ లైవ్ కచేరీలో ప్లే చేశారు. ఆయన అద్భుతమైన ప్రదర్శన వేదికను అలరించింది. కార్యక్రమానికి హాజరైన అతిరథ మహారథుల నుంచి ఈ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రస్తుతం 'శంభాల: ఎ మిస్టికల్ వరల్డ్' పోస్ట్-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. భారీ స్థాయిలో ఈ మూవీని ఓ విజువల్ వండర్‌గా, టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో ఉండేలా నిర్మిస్తున్నారు. యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ మూవీని షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మించారు.

# ఆనంద్ దేవరకొండ చేతుల మీదుగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

కొంపల్లిలో సెవెన్ ఓక్స్ మల్టీ స్పెషాలిటీ పెట్ హాస్పిటల్ ప్రారంభోత్సవం హీరో ఆనంద్ దేవరకొండ, హీరోయన్ వైష్ణవి చైతన్య చేతుల మీదుగా జరిగింది. పెంపుడు జంతువులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యమైన వైద్య చికిత్సను సెవెన్ ఓక్స్ మల్టీ స్పెషాలిటీ పెట్ హాస్పిటల్ అందిస్తోంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డైరెక్టర్ మధుర శ్రీధర్ రెడ్డి, సెవెన్ ఓక్స్ పెట్ హాస్పిటల్ ఫౌండర్ అండ్ చైర్మన్ డా.శ్రీ రెడ్డి, సెవెన్ ఓక్స్ పెట్ హాస్పిటల్ ఎండీ సంధ్య బి.రెడ్డి, వారి కూతురు అక్షత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.



శ్రీ రెడ్డి మాట్లాడుతూ - సెవెన్ ఓక్స్ మల్టీ స్పెషాలిటీ పెట్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి అతిథులుగా వచ్చిన ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్యకు థ్యాంక్స్. మేము విజయ్ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ చేతుల మీదుగా జుబ్లీహిల్స్ బ్రాంచ్ ప్రారంభించాం. అప్పటినుంచి వారితో మంచి రిలేషన్ ఏర్పడింది.

# అందాల అనుపమ



నటులన్న తర్వాత ఎవరికైనా అన్ని రకాల పాత్రలు చేయా లని ఉంటుంది. నిజమైన నటులెవరైనా ఎప్పుడూ కొత్తగా చేయాలనే పరితపిస్తుంటారు. అయితే అది కేవలం హీరోలకు మాత్రమే కాదు, హీరోయిన్లకు కూడా ఈ తరహా ఆశలుం టాయి. సినిమా కథ మొత్తం తమ పాత్ర చుట్టూనే తిరగాలని, తమపైనే సినిమా కథ ఆధారపడాలని అనుకుంటూ ఉంటారు. అందులో భాగంగానే లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేయాలని, వాటితో నటిగా తమని ఇంకా బెటర్ గా నిరూపిం చుకుని తమ మార్కెట్ ను పెంచుకోవాలని అనుకుంటారు కానీ అందరికీ లేడీ ఓరియెంటెడ్ సినిమాలు వర్కవుట్ అవ్వవు. అప్పట్లో సావిత్రి, విజయశాంతి, ఆ తర్వాత అనుష్క, నయనతార లాంటి వాళ్లకు కుదిరింది తప్పించి అందరికీ ఈ జానర్ వర్కవుట్ అవదు. వర్కవుట్ అయినా అవకపోయినా కొందరు కథ నచ్చడం వల్లనో లేదా తమకున్న కోరిక వల్లనో లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేసి తమను తాము పరీక్షించు కుంటూ ఉంటారు. కానీ సరైన మార్కెట్ లేకపోవడంతో ఆ సినిమాలకు రావాల్సిన ఆదరణ రాదు. ఈ విషయం అంద రికీ తెలిసినప్పటికీ హీరోయిన్లు ఎవరూ దాన్ని చెప్పడానికి ఇష్టపడరు. కానీ అనుపమ పరమేశ్వరన్ మాత్రం ఈ విష యంలో ఓపెన్‌గా మాట్లాడి వార్తల్లో నిలిచారు. అనుపమ లీడ్ రోల్‌లో పరదా అనే సినిమా చేస్తున్నారు. ఎప్పుడో మూడేళ్ల ముందు మొదలైన ఈ సినిమా పూర్తై కూడా సంవత్సరమ వుతుంది. కానీ వివిధ కారణాలతో పరదా వాయిదా పడుతూ ఆఖరికి ఆగస్ట్ 22న రిలీజ్ డేట్ ను ఫిక్స్ చేసుకుంది. రీసెంట్ గా ఈ సినిమా నుంచి థీమ్ సాంగ్ ను రిలీజ్ చేస్తూ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో అనుపమ లేడీ ఓరియెంటెడ్ సినిమాలపై మాట్లాడారు. ఒక సినిమా పోస్టర్ మీద కేవలం హీరోయిన్ మాత్రమే ఉంటే ఎవరికీ దానిపై ఇంట్రెస్ట్ రాదని, ఆ సినిమాలను చూడ్డానికి ఎవరూ ముందుకు రారని, ఈ సినిమా కోసం థియేటర్ వరకు వెళ్లాలా అనుకుంటారని అని మొహమాటం లేకుండా ఉన్న నిజాన్ని ఓపెన్ గా చెప్పేశారు అనుపమ. అనుపమ మాటలు విన్న తర్వాత ఇలాంటి నిజాలు ఒప్పుకోవాలన్నా, ఓపెన్ గా మాట్లాడాలన్నా గట్స్ కావాలని, అనుపమను మెచ్చుకుంటున్నారు. కమర్షియల్ సినిమాలు, హీరో ఓరియెంటెడ్ సినిమాలకు ఉన్న ఇంట్రెస్ట్ ఆడియన్స్ కు ఉమెన్ సెంట్రిక్ సినిమాలకు ఉండదనేది ఓపెన్ సీక్రెట్ అయినప్పటికీ ఎవరూ ఈ విషయం గురించి మాట్లాడరు. కానీ అనుపమ దీన్ని మీడియా ముందుకొచ్చి స్టేజ్ పై చెప్పడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**